Regd.No. H.NB. 18

విడిప్రతి 60 పైసలు

24-7-1981 శుక్రవారం

20 వ వార్డు అభ్యర్థి
డాక్టరు
పి. మధుసూదనశాస్త్రి
గారికి
కుంద గుర్తుపై
మీ ఓటుముద్ర వేసి
గెలిపించ ప్రార్థన.

పుదూరిక్రాంతి

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 52 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 30

రంజాన్ పండుగకు
●
సరికొత్త
✷ సూటింగులు
✷ షర్టింగులు
వచ్చియున్నవి.
మాడరన్ స్టోర్స్
ట్రంకురోడ్డు నెల్లూరు

అంజయ్య నిష్క్రమణకు మతకల్లోలాలు నాంది!

పంచాయితీ ఎన్నికల కీర్తి అంతా హైదరాబాద్ సంఘటనలతో తుడిచి పెట్టుక పోయింది! ఇక అంజయ్య నాయకత్వాన అసెంబ్లీ ఎన్నికలు జరపడానికి ఇందిరాగాంధి సాహసించదు!

* హైదరాబాదు లేఖ *

రాజధానిలో ఒకవారం రోజులపాటు జరిగిన మతకల్లోలాలు అవ్రతిష్టాకర మైనవిగా అందరూ భావిస్తారు. ఇవి అవ్వడు జరిగిన కొట్లాటలకు, హత్యలకు కారణాలు ఏమిటి?

ఓ వ్రధమంగా అధికారంలో వున్న పార్టీ, నాయకుడి అనుసరిస్తున్న దోరణి మూలకారణం అని చెప్పక తప్పదు అధికారంలో అంజయ్య వున్నాడా, చెన్నా రెడ్డి వున్నాడా అనేది సమస్యకాదు. ఎవరు వచ్చినా, పోయినా, అల్లర్లవల్ల వారనుసరించే దోరణి ఒకటే. అందుకే యేటా కిట్లాలు జరగడం, నాయకులు పిజ్ఞప్తులు, శాంతి మంత్రాలు, కృత్రిమంగా అందరం అన్నదమ్ములం అనడం, అంతా సద్దుమణగా మారిపోవడం జరుగుతున్నది.

రాజధానిలో ముస్లింలు ఎక్కువగా పాతనగరంలో కేంద్రీకరించారు వారికి ఎంతసేపూ తమ పూర్వీకుడు వరిపాలించారనే జ్ఞాపకాలు పోవడంలేదు. కాంగ్రెస్ వారు ముస్లింలను ఎంతబుజ్జగించినా, పాత బస్తీలోమాత్రం మూడు శాతం కన్నా ఎక్కువ స్థానాలు మజ్లీస్‌కే దక్కుతున్నవి. ఇవ్వడు కార్పొరేషన్ ఎన్నికలు వ్రకటించడంతో మళ్ళీ కట్టాదిట్టం చేసుకోడానికి సన్నద్ధమయ్యారు.

అటువంటి సమయంలో ముస్లింలలో రంజాన్ వచ్చింది. మసీదుల్లో మైకులు పెట్టి ప్రార్థనలు చేస్తున్నారు. అది పాత బస్తీలో ఎంత అభ్యంతరకరమైనా, ఎవరూ ఏమీ అనలేదు. కాని మసీదు వ్రక్కన హిందువులు బోనాలు వండుగ సందర్భంగా పూజలు చేయడం, దవ్వుల వాయించడం, ముస్లిం అభ్యంతర పెట్టడం జరిగింది. వైగా పూజలు పాత బస్తీలో ముస్లింలు ఎక్కువగావున్న వండుల్లోనుంచి పోవలసివచ్చింది అవ్వుడు మసీదులో ప్రార్థనలు చేసే సమయంకాదు. అయినా ముస్లింలు అభ్యంతర పెట్టడంతో హిందువులు రెచ్చిపోయారు. అల్లా అరంభమైన కొట్లాట, కర్ఫ్యూ వరకూ సాగింది. పాతకక్షలు తీర్చుకున్నారు.

—కొనసాగింపు 13 వ పేజీలో

యువతరానికి స్వాగతం-నవశకానికి నాందీ ప్రస్తావం!



నిజాయితీపరుడు
నిరాడంబరుడు
నిస్వార్థ సేవాభిలాషి
అరమరికలులేని
ఆదర్శ యువకుడు,
త్యాగజీవి కె. వి. ఆర్.
కుమారుడు



కలవకూరు చంద్ర శేఖర రెడ్డి

నెల్లూరు 19 వార్డు కౌన్సిలర్‌గా పోటీచేస్తున్నాడు.



సైకిలు గుర్తుపై

తమ ఓటు ముద్రవేసి గెలిపించండి

-కె. వి. సుబ్బారెడ్డి యు. యల్. ఎ.



ఈనాడు కమ్యూనిజానికి శత్రువులు కమ్యూనిస్టులే!

చుండి జగన్నాథం

పోలాండ్‌లో మతం అత్యంత ప్రాబల్యంగా వుంటున్నది. ఇంగ్లాండులో విస్తృతమైనది. పోలాండ్ ప్రజలు ఇంగ్లాండుకు పోదాం గుండెలపైన పద్ధతిలో కార్మికులు, కర్షకులు తమ స్వేచ్ఛకై, హక్కులకై పోరాడినవారు. కార్మిక ఐక్య సంఘటన దార్శికుల సత్యాగ్రహాన్ని ఆశ్రయిస్తూనే సామ్యమార్గాన్ని కోరి వి. పార్టీని ప్రభుత్వాన్ని ప్రజలను కల్పించారు. ఉభయులకు ఇది నిజమే అని అనిపించుకున్న సమాధాన మార్గం ఏర్పడింది.

పార్టీలోని ఉన్నతులకు ఇది అర్థం కాలేదు. రష్యన్లతో మొరపెట్టుకున్నారు. మాస్కోనుంచి ఒక అల్టిమేటం ఉత్తరం వచ్చింది. దానికి జవాబుగా పార్టీవారు కూడ, ప్రధానమంత్రి, ప్రజాప్రతినిధులు ఏకమై, తమ పార్టీని సంస్కరించుకుని, అందరు సమన్వయమార్గాన సంచరించే ఉపాయాన్ని కనిపెట్టారు. లోగడ పార్టీని ప్రభుత్వాన్ని, పరిశ్రమల సంస్థలను పాడు చేసి, అవినీతికిపాల్పడిన నాయకులవారినందరినీ ఆయా విభాగాలలోనుంచి తొలగించి ఆర్థిక సంస్కారాలకు తృప్తిని కలిగించే వారికి 'పట్టాభిషేకం' చేస్తున్నారు.

ఇది రష్యన్లకు గిట్టకపోతే లోగడ యుగోస్లావియా, రుమేనియా సీమలు స్వతంత్రించినపుడు మౌనంగా వున్నట్లే వుంటారు. కమ్యూనిజం మాత్రం ఆ సీమలలో వున్నట్లే పోలాండ్‌లో కూడా భద్రంగా వుంటుంది.

రష్యన్లు తొందరపడ్డారా, పరువు దక్కదు. చెక్ ఉద్యమం పోలాండ్‌లో పునశ్చరణ కావడం సాధ్యంకాదు. మళ్ళీ మాట్లాడితే చెక్ సీమలో కూడా సహోదయంతో కూడిన కమ్యూనిజం రావచ్చును. దూబ్‌చెక్ జిందాబాద్! అని మనం వింటే ఆశ్చర్యపడనవసరంలేదు.

మన కమ్యూనిస్టు మిత్రులు ఈ సమయంలో పెద్ద పరీక్షలను ఎదుర్కొంటున్నారు. చైనా-రష్యా గొడవ, పోలాండ్ గొడవ, అఫ్గానిస్తాన్ పేచీ, యూరో 'కమ్యూనిజం' యుగోస్లావియా భవిష్యత్తు రుమేనియా తిరుగుబాటులు - ఇవన్నీ పరీక్షలే.


ఇంత స్వతంత్రంగా వ్యవహరించే కమ్యూనిస్టు రుమేనియా, సోవియట్ యూనియన్ (రష్యా)ల వ్యోమగాములు కలిసి ఒక గ్రహాన్ని పరుగుకపోతూ అంతరిక్షాన అటువంటప్పుడు, సహనం మంచిదిగాని, రూశివాదులవలె పేచీలు పెంచుకుని ఏంలాభం?

గాంధీసమాజంవచ్చినా, మార్క్స్ ఊహించిన సమాజం వచ్చినా ప్రజలందరు సుఖిస్తారు. కాని, ఆ సమాజంలోని ప్రథమ దశ కొన్నిసీమలలో అద్భుతమైన ఫలితాలను సాధించిన వైనం అందరం ఎరుగుదుము. అంతలోనే మార్క్సిస్టులమనే వారు పార్టీలలోన్యా, రాజ్యాలలోన్యా చిలవలు పలవలై, అసహ్యంగా, అతిహీనంగా, మానవత్వాన్ని మంటగలిపి తమలోతాము కలహించడానికి పూనుకున్నారు. ఎవరికి లాభం? ఎవరిని ఉద్ధరించడానికి?

అంతటి కృష్ణభగవానుని యాదవ కులంలో ముసలం పుట్టినట్లుగా, కమ్యూనిస్టు ఉద్యమంలో సంభవించిన ఈ దుష్ట పరిణామాన్ని సరిదిద్దగల ప్రయోజకులు, ప్రాజ్ఞులు మనదేశంలోగాని ఇతరదేశాలలోగాని వుండే కమ్యూనిస్టు పార్టీలలో కావరా?

బౌద్ధానికి జరిగిందే కమ్యూనిజానికి జరగవలెనా? 20వ శతాబ్దిలో, సైన్సు, టెక్నాలజీ, అంతరిక్షయానం ప్రశస్తంగా వికసించినసమయంలో, మార్క్సిస్టు మానసాలలోకి విచిత్రమైన, అమానుష

—కొరవ 14 వ పేజీలో



హైదరాబాదులో జూన్ 8 తేదీన విశ్వసాహిత్యాందం అధ్యక్షుడైన డాక్టర్ వైద్యం చంద్రశేఖరంను సన్మానిస్తున్న అసెంబ్లీ స్పీకర్ కోన ప్రభాకరరావు: ప్రక్కన ప్రముఖ న్యాయవాది, రాష్ట్ర జనతాపార్టీ అధ్యక్షుడు పి. బాబుల్‌రెడ్డి.

స్థాపితం: 1978 ప్యాస్ గ్యారంటీ ఫోన్స్: 2669.

శ్రీ సర్వోదయ ఐ. టి. ఐ.

(భారత ప్రభుత్వపు గుర్తింపు పొందిన సంస్థ)

బారకాసు : - : నెల్లూరు-524001

డ్రాఫ్ట్స్‌మన్ సివిల్, ఫిట్టర్ కోర్సులకు అడ్మిషన్లు ప్రారంభమైనవి సీట్లు కొద్దిగా వున్నవి. 1980 జూలైలో మా సంస్థ తరపున భారత ప్రభుత్వంవారు నిర్వహించిన పరీక్షలలో 100% ప్యాస్ అయినారు. మా బ్రాంచీలు : చద్వేలు, ప్రొద్దుటూరు, అనంతపూర్, కర్నూలులలో కలవు.

బెంగుళూరులో

రుచి - శుచికరమైన

ఆంధ్ర - మాంసాహార భోజనమునకు

హోటల్
నవయుగ

అపర్ణ థియేటర్ కాంప్లెక్స్,

సుబేదారుసత్రంరోడ్,

కెంపెగౌడా సర్కిల్,

బెంగుళూరు-560 009.

శ్రీ చన్నకేశవస్వామివారి దేవస్థానం - వింజమూరు

ఉదయగిరి తాలూకా - నెల్లూరు జిల్లా.

వేలం ప్రకటన

వింజమూరు శ్రీ చన్నకేశవస్వామివారి దేవస్థానం తాలూకు ఈ క్రింద షెడ్యూలు దాఖలా నిషేకవస్తుములు, భూములు, ఏగయిరా హైదరాబాదు శ్రీ ఎండోమెంటు కమీషనరువారి D. Dis No. 7885/76 28-7-78 తేది గల ఆర్డరు D. Dis No. M 3/M A 5/1980 27-4-81 తేది గల ఆర్డర్సు ప్రకారము శ్రీ నెల్లూరు ఎండోమెంట్సు అసిస్టెంటు కమీషనరుగారి ఆధ్వర్యమున తే 5-8-81 ది ఉదయం 10 గం లకు వింజమూరు గ్రామపంచాయితి ఆఫీసులో పబ్లిక్ వేలం వేయబడును. వేలం పాటదారులు మేనేజి గ్రస్తారితో సంప్రదించవచ్చును.

షెడ్యూలు :- వింజమూరు, వింజమూరు తాలూకా నెల్లూరు జిల్లా.

సర్వేనెం.		విస్తీర్ణము	వివరం
795/3 లో షుమారు		0.75	చెల్లాతోట ఇ ద్లప్లాట్లు 12
795/1		0.18	మోట బావి బిగించివున్నదు కరెంటు మోటారు 5 HP
765/3	—	0.61	మర్రిమానుతోట
757/1	—	0.85	మర్రిమానుతోట
603/2 లో	—	0.12	దొగ్గంతోట
603/3	—	0.88	దొగ్గంతోట
603/6	—	2.88	దొగ్గంతోట
765/1	—	0.34	మర్రిమానుతోట భావిలో 1/3వ భాగం
695/2	—	0.34	దొగ్గంతోట భావులు 1/3వ భాగం
616/4	—	0.34	దొగ్గంతోట భావులు 1/3వ భాగం

గణపం రామానుజులు రెడ్డి.

వంశపారంపర్యపు ధర్మకర్త.


Newly Appointed Dynamic Dealer:

REDDY & REDDY

TRUNK ROAD — NELLORE

Off. : 666 — Phones — Res. : 1100

FOR:



Better living starts with

HALLWYN

REFRIGERATORS WITH EXCELLENT SERVICE

మత కలహాలు– మౌలిక సమస్యలు

రాదాపు రెండేళ్ళతర్వాత, మరొక సారి హైదరాబాదునగరం అల్లకల్లోల మైంది. అరాచకంపాలయింది, అసాంఘికశక్తుల స్వైరవిహారస్థలంగా మారి పోయింది. పదిరోజులపాటు నిరాటంకంగాసాగిన ఆ అల్లకల్లోలంలో- ప్రభుత్వం యిచ్చిన అంకెలను బట్టి చూస్తే 33 మంది మరణించారు, 259 మంది గాయపడ్డారు. ఆ పాతనగరంలో జనజీవితం అంతా స్తంభించింది; పౌరులు భయభ్రాంతులైపోయారు.

ఈ దారుణ మారణకాండకు మూలకారణం యింతవరకూ స్పష్టంకాలేదు. ఎవరికి తోచినకారణాలు వారు చెప్తున్నారు. హిందు ముస్లిములమధ్య చెలరేగిన ద్వేషాగ్ని అంటున్నారు, అసాంఘికశక్తుల విశృంఖలత్వం అంటున్నారు, ఆ ప్రాంతీయుల దుర్భర పరిస్థితులని చెబుతున్నారు. ముఖ్యమంత్రి అంజయ్యగారైతే, ఇదంతా తమను గద్దెదింపడానికి పన్నిన పన్నాగంగా వాపోతున్నారు. మొత్తమ్మీద ఏవో కొన్ని దుష్టశక్తుల ప్రాబల్యం ఈ సంఘటనల వెనుక వుందన్నది మాత్రం ఎవరూ కాదనలేకున్నారు.

ఇటువంటి సంఘటనలు తలెత్తినప్పుడు, పైకి కనబడే కారణాలనే నిజమైన మౌలికమైన కారణాలుగా భావించడం, వాటిని నివారించడంతో అంతా సమసిపోగలదని అనుకోవడం; ఆ దృష్టితోనే సమస్యను పరిశీలించడం జరుగుతూంది. లోగడ ఒకటి రెండుసార్లు అట్లాగే జరిగిందికూడా. ఐతే అవి ఎప్పటికప్పుడు చల్లారినట్లు కనబడుతున్నా, సమయం వచ్చినపుడు విజృంభిస్తున్నాయి, వీరవిహారం చేస్తున్నాయి.

కొంతకాలం మతసంబంధమైన తగాదాగా ఆరంభమైనా, అది యింత తీవ్రంగా వ్యాపించి ఉద్భృతం కావడానికి ఆజ్యంపోసే గాఢమైన కారణాలుండి తీరాలి. దుండగులు, దౌర్జన్యకారులు ఇట్లాంటి సంఘటనలను చేజిక్కించుకొని విచ్చలవిడిగా వ్యవహరించడం మామూలే. ఈ సంఘటనల్లో ఇటువంటి అసాంఘికశక్తుల ప్రమేయం ఎక్కువగా వుందన్నదికూడా వాస్తవమే. పైగా, వారికి రాజకీయవాదుల అండదండలు వున్న మాటకూడా వప్పుకోవలసిందేమీకాదు. ఇటీవల రాజధానిలో జరిగిన కొన్ని సంఘటనలను, వాటిద్వారా వెల్లడయిన కొన్ని వాస్తవాలనుబట్టి రాజకీయవాదులకు, నగరంలోని దుష్టశక్తులకు మధ్య ఏమంత ఎక్కువదూరంలేదని స్పష్టమవుతూంది. ఇటువంటి ప్రోత్సాహమే ఈ సంఘటనలవెనుకకూడావున్నా ఆశ్చర్యమేమీలేదు. పైగా, ముఖ్యమంత్రే చెప్తున్నారు– తన విజయానికి కన్నుకుట్టినవారు ఈ అరాచకాన్ని సృష్టిస్తున్నారని. వారు ప్రతిపక్షాలే కానవసరంలేదు; స్వపక్షంలోకూడా అంతటి వారికి కొరవలేదు.

వీటికితోడు మతసంస్థలు, మతమౌఢ్యాన్ని యువకుల నరనరాలలోకి ఎక్కిస్తున్న సంస్థలు ఉండనే వున్నాయి. వాటి కార్యకలాపాలు ఏ దోరణిలో సాగుతున్నదీ మనకు కొత్త కాదు.

ఐతే ఇవన్నీ తపరితలంలో వికారణాలే. వీటన్నింటికి ప్రధానమైన, మౌలికమైన కారణం, ఆ ప్రాంత జనుల దుర్భర పరిస్థితులు. హైదరాబాదు పాత నగర ప్రాంతం ఒకనాటి వైభవానికి శిథిల చిహ్నంగా కన్పట్టుతుంది. ఆ ప్రాంతంలో నివసిస్తున్న పౌరులకు ప్రభుత్వం ఈనాటికి కనీస సౌకర్యాలను కూడా కలిగించలేదంటే, వారిలో ఎంత అసంతృప్తి అసహనం పేరుకొని వుంటాయో ఊహించుకోవచ్చు. ఒకవైపు సకల సౌకర్యాలతో దినదినాభివృద్ధి చెందుతున్న ఆధునాతన నగరం, మరొకవైపు మంచినీటి కొళాయిలుగాని, పారిశుధ్యంగానీ, గృహవసతిగానీ, తగినంతగాలేని అపరిశుభ్ర ప్రాంతం. ఒక నగరంలోనే ఇంత వైవిధ్యం వుంటే, ఇక ఆ ప్రాంతీయుల మానసాలలో అగ్నిపర్వతాలు దాగివుండడంలో ఆశ్చర్యమేమీలేదు. దాదాపు ఎనిమిదిలక్షలమంది వున్న ప్రాంతమది. ఐనా ప్రభుత్వం దానిని అంగా విస్మరించింది. ప్రతి ఎన్నికలోనూ ఆ ప్రాంతీయులు తమ అసంతృప్తిని వెల్లడిస్తున్నా, ప్రభుత్వం పట్టించుకుంటున్నట్లులేదు. అందువల్లనే చిన్న సంఘటనకూడా కార్చిచ్చు అవుతుంది. ప్రభుత్వం అప్పటికప్పుడు ఈ సంఘటనల నెదుర్కొని, అంతటితో తమ బాధ్యత తీరిపోయినట్లు భావిస్తున్నది. పైన కనబడే పుండుకు మాన్పడానికి మందు వేస్తున్నారే కానీ, లోపలి విషజ్వరానికి చికిత్స చేయలేకున్నారు.

మత కారణాలు కానివ్వండి, అసాంఘిక శక్తుల దౌర్జన్యకాండ కానివ్వండి, రాజకీయవాదుల అదృశ్యహస్తం కానివ్వండి. వీటన్నిటికంటే పునాదులలో

జమీన్ రైతు

వున్నది ఆ ప్రాంతీయుల దుర్భర స్థితిగతుల, ఆర్థిక పరిస్థితులు. వాటిని మెరుగుపర్చడానికి ప్రభుత్వం చర్య తీసుకోనంతకాలం మత కలహాల ముసుగులో ఈ అరాచకం జరుగుతూనే వుంటుంది. ★

ఇప్పుడా అప్పుల వసూలు?

చెప్పేదొకటి, చేసేదొకటి గావడం రాజకీయ నాయకుల లక్షణం. ఈ విద్యలో మన ముఖ్యమంత్రి అంజయ్య, అందరినీ మించిపోతున్నారు. ఆయన తన హక్కు గురించో, ప్రభుత్వం గురించో ఏమైనా చెప్పి, ఏదైనా చేయవచ్చు కాని ఉత్తుత్తి ప్రకటనలతో ప్రజలను మోసం చేయడమే క్షమించరాని విషయం.

ఏరోజు ఏదినపత్రికనైనా తిరగేయండి- రైతులకు మన రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సాహం గురించి ఎంతో ఆర్భాటంతో ప్రకటనలు కనిపిస్తున్నాయి. వాటిలో కిస్తు మాఫీ, కరువు ప్రాంతాలలో రుణాల వసూలు వాయిదా, కొత్త రుణాల పంపకం వంటి అంశాలు

జనవాణి

ప్రముఖంగా ప్రకటిస్తున్నారు. అయితే ఆచరణలోమాత్రం బ్యాంకులు, సహకార సంస్థలు ఇతర ప్రభుత్వ సంస్థలు రైతుల మెడమీద కత్తిపెట్టి అప్పులు వసూలు చేస్తున్నాయి. అంజయ్యగారు చెప్పారుకదా, మళ్ళీ ఈ దబాయింపేమిటంటే, అప్పులైనా చేసి అప్పులు గుంజండని వర్కాకరువారిచ్చిన కాపీలు చూపుతున్నారు, అధికారులు. ఏమిటీ అన్యాయం.

కరువుతో క్రితం పంట చేతికి రాలేదు, ఈకారుకు పిచ్చుకలేక లబలబలాడుతున్నాం రైతు చేతులో చిల్లిగవ్వకూడా లేదిప్పుడు. ఈ విషమస్థితిలో ఆదుకోవాల్సిందిపోయి, రైతుకు అన్యాయం చేయడం ప్రభుత్వం చేయకూడని నేరం.

రైతులు బకాయిలు వసూలుకానిదే, ప్రభుత్వం దివాలా తీసేపక్షంలో, వారికి ముందుగానే చెప్పివుండవచ్చు వద్దువద్దు అని ఊదరగొడుతూ, మళ్ళీ అదేనోటితో ఇమ్మని బలవంతం చేస్తే, అప్పుడు దిగితే, ఇక ఈ ప్రభుత్వాలకు విలువేముంది? వడ్డీ వ్యాపారస్తులకన్నా మెరుగేముంది? కట్టనవసరంలేదన్న ధైర్యంతో, వున్నదబ్బును ఇతరత్రా వెచ్చించిన రైతులు, ఇప్పుడు అప్పులు చెల్లించాలంటే ఎంత తాకట్టు పెట్టవలసిందే!

పత్రికలలో ప్రజలడబ్బుతో ప్రకటనలిస్తూ ప్రజలనే మోసం చేస్తున్న, తడిగుడ్డతో గొంతు కోస్తున్న ఈ ప్రభుత్వాలను చూస్తుంటే కడుపు మండుతున్నది. ఒళ్ళు దహించుకుపోతుంది. ఇంత అన్యాయం జరుగుతున్నా నోరు మెదపని అసమర్థ రైతాంగంపట్ల జాలి కల్గుతున్నది.

—ఒక రైతు

పిన్‌కోడ్ ఎందుకు?

పిన్‌కోడ్ వేస్తే జాబులు వెంటనే చేరతాయని పోస్టల్‌శాఖ ప్రచారం చేస్తున్నది. అయితే పిన్‌కోడ్‌తోసహా విపులంగా చిరునామా రాసినా జాబులు నెల్లూరు నుంచి నార్త్ రాజుపాలెం కూడా చేరడం లేదు. హైదరాబాదునుంచి టెలిగ్రాములు అందుతున్నప్పటికీ, అవి ఇప్పటిదాకా ఇక్కడికి రానేలేదు. జమీన్‌రైతు స్వర్ణోత్సవ ఆహ్వానం అందలేదు. కలెక్టర్ ఆఫీసునుంచి పంపిన జాబులూ చేరలేదు.

ఇదీ పరిస్థితి. ఈపరిస్థితిలో పిన్‌కోడ్ వేసినా ఒకటే, వేయకున్నా ఒకటే

—కె. వి. నాగేశ్వరరావు
నార్త్ రాజుపాలెం. ★

ESTD. 1970   PHONE: 1843

B. Ed.,

(ANNAMALAI UNIVERSITY)

INTER S. S. C. and VII Class

Classes from 5-8-81

Contact for Particulars

RAJU TUTORIALS

Head Office:
NEAR V R COLLEGE - NELLORE

Branch:
OPP. FISH MARKET
BIG BAZAR - NELLORE

మునిసిపల్ ఎన్నికలకు

అన్ని గుర్తుల బ్యాడ్జీలు, బ్యానర్లు, జండాలు, కట్‌ఔట్స్ గోడ స్టెన్సిల్ తయారై వున్నవి.

- సంప్రదించండి -

'ముని ఆర్ట్స్' REGD. UNIT.
PHONE: 1592.
సంత పేట-నెల్లూరు.

ఎన్నికల రంగంలో 36 సం॥ అనుభవంగల సంస్థ.

Dr. B. S. R. ఇండస్ట్రియల్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్

(రిజిష్టర్డ్)

(భారతప్రభుత్వము చేత గుర్తింపు పొందిన సంస్థ)

టెంకాయ తోపు

ఆత్మకూరు 524322 – నెల్లూరు జిల్లా

కోర్సులు : డ్రాఫ్ట్స్‌మెన్ (సివిల్) ఎలక్ట్రిషియన్ టైలరింగ్ స్టెనోగ్రఫి (బాలికలకు ప్రాధాన్యత ఇవ్వబడును) ఫిట్టరు వైర్‌మెన్ (ఎలక్ట్రికల్) వెల్డర్ (ఆర్క్ & గ్యాస్) కార్పెంటరు.

పై కోర్సులలో అడ్మిషన్సు జరుగుచున్నవి. కొద్దిసీట్లు మాత్రమే మీ సీటు వెంటనే రిజర్వు చేసుకొండి. ప్రాస్‌పెక్టస్ & దరఖాస్తుఫారముకు రు. 6/-యం. ఓ. గాని లేదా డైరెక్టుగా గాని చెల్లించి పొందవచ్చును

ప్రత్యేకతలు : L B E L M E L C B చదివిన అనుభవము గల ఉపాధ్యాయులచే ప్రాక్టికల్స్ & టీచింగు, నోట్సులతో ప్రతి విద్యార్థికి ప్రత్యేకమైన శ్రద్ధతో ప్రతిదినము పని నేర్పబడును. విశాలమైన క్లాసు రూమ్సు అన్ని వసతులుగల వర్క్‌షాప్సు డ్రాయింగ్ క్లాసులు, మెడికల్ & సైన్సు లాబరేటరి వసతి. టెక్నికల్ పుస్తకములతో లైబ్రరీ, హాస్టలు వసతి కలదు.

నోట్ : పై కోర్సులకు పారిశ్రామిక శిక్షణ కేంద్రము డైరెక్టర్ జనరల్ ఆఫ్ ఎంప్లాయిమెంటు అండ్ ట్రయినింగ్ (N C T V T) భారత ప్రభుత్వముచే గుర్తింపబడిన సిలబస్ ప్రకారము శిక్షణ ఇవ్వబడును.

ప్రిన్సిపాల్
బి. మాలకొండయ్య L M E

మంత్రి వర్గంలో ఖాళీలకు చాలమంది ఎగబడుతున్నారు!

పి. వి. అనుచరుల్ని అంజయ్య అణగదొక్కాడు!

నీలం సంజీవరెడ్డి రాజీనామా చేస్తారా?

రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడుగా కె. బి. నరసప్ప?

పంచాయతీరాజ్ శాఖ మంత్రి పరకాల శేషావతారం ఎన్నికల పూర్తి అవుతుండగా చనిపోయారు. ఆయన చితి ఆరకముందే కొత్తమంత్రి ఎవరు అనే ఆలోచన బయలు దేరింది. చనిపోయినవాడు ఎలాగూ తిరిగి రాడుగదా. బ్రతికున్నవాళ్ళ సంగతి చూసు కుందామనుకున్నారు. ఇప్పటికి ఇద్దరు మంత్రులు, రాజారాం, శేషావతారం చని పోయినందువలన, మరో ఇద్దరు మంత్రులు కె. ఇ. కృష్ణమూర్తినాయుడు, బి. శ్రీరాములునాయుడు పరిషత్ అధ్య క్షులుగా మారినందున నాలుగు ఖాళీలు ఏర్పడినవి. ఆంధ్ర నుంచి మూడు ఖాళీలు. తెలంగాణా నుంచి ఒకటి భర్తీ చేయవలసి వున్నది. కాని అంజయ్య ఆ విధంగా ఆలోచిస్తున్నారా అనేది సందేహాస్పదం. ప్రభాకరరెడ్డికి హోం శాఖను మార్చి ఆర్థికశాఖను ఇచ్చినప్పుడు, జగన్నాథ రావుకు హోం ఇచ్చారు. రెండుశాఖలూ ముఖ్యమైనవే. రెండూ తెలంగాణాకే ఇచ్చారు. సమైక్య రాష్ట్రంలో ఆంధ్ర-తెలంగాణా అని ఆలోచించరాదుగదా.

ప్రస్తుతం ఇంద్రసేనరెడ్డి, కేశవరావు కె. వి. కేశవులు, హనుమంతరావు తెలంగాణా నుంచి మంత్రిపదవులు ఆశిస్తు న్నారు. మాజీ తాత్కాలిక స్పీకర్, మాజీ మంత్రి, వయోవృద్ధ ప్రముఖుడు శేషావ తారం జిల్లాకు చెందిన మూర్తిరాజు తనకు న్యాయంగా పదవి రావాలనుకుంటు న్నారు. ప్రయత్నాలు జోరుగా సాగుతు న్నవి.

అంజయ్య శాఖలను మార్చేస్తానంటు న్నారు. భవనం వెంకట్రామిరెడ్డికి పంచా యతీశాఖ యిస్తానన్నాడట. ఇలా కొంద రికి చెప్పడం ఆయనకు అలవాటు. లోగడ హోంశాఖను రోశయ్యకు యిస్తానన్నాడు. కనుక ఎవరికి ఏమి యిస్తాడనేది వేచి చూడ వలసిందే. మునిసిపల్ ఎన్నికల పూర్తయ్యే వరకూ గడిపినా ఆశ్చర్యంలేదు.

o o o

పరిషత్తు ఎన్నికలలో మాజీ ముఖ్య మంత్రుల ప్రాబల్యం లేకుండా అంజయ్య



పంచాయితీ ఎన్నికలు నిర్వహిస్తూ, హఠాత్తుగా 11 తేది కన్నుమూసిన పంచాయతీరాజ్ మంత్రి పరకాల శేషావతారం

జాగ్రత్త వహించాడు. ముఖ్యంగా పి. వి. మనుషులను బాగా అణగదొక్కాడు కృష్ణాజిల్లాలో పాలడుగు వెంకటరావు, గుంటూరులో భవనం వెంకట్రామ్, పశ్చిమ గోదావరికి పరకాల శేషావతారం (చనిపోయాడు పాపం) చిత్తూరులో అమరనాథరెడ్డి, నెల్లూరులో శ్రీనివాసుల రెడ్డిని పైకి రానివ్వదలచలేదు. తనను అంటిపెట్టుకొనివుంటున్న చేత్రోలు హను మయ్య, పురుషోత్తమరెడ్డి మొదలైనవారి మాటే చెల్లింది. ఒక స్థితిలో తన అభ్యర్థికి స్థానం ఇవ్వకపోతే రాజీనామా యిస్తా నని చేత్రోలు హనుమయ్య అర్ధరాత్రి తైర్ఫిటారథనన్‌లో అంజయ్యను బెదిరించ వలసివచ్చింది. అలాగే పాచిక వేద్దామని కానవనత్యుడు బలరాం వెడితే, అంజయ్య పిల్లిమొగ్గలు వేయించాడట మంత్రుల పురి వెంకటరెడ్డి, ఓబులరెడ్డి కాళ్లపై రాళ్ళువేసినప్పుడే పీవన ఎక్కేవాడిని. కొం డయ్యచౌదరి అడ్డువచ్చాడు. జాగ్రత్త అని అరిచి బయటకుపొమ్మన్నాడట. అన్నట్లు కొండయ్యచౌదరికికూడా సున్నాచుట్టాడు ప్రకాశంజిల్లాలో. ఆయన పక్షంవున్న ఎల్లయ్యనుకూడా. జనార్దనరెడ్డి అదరగొట్టి తివ్వుకున్నాడంటారు. కడ పకు చెందిన ఓబులరెడ్డి (ఎం. పి.) తీవ్ర ఆగ్రహంతో "ఇక అంజయ్య ముఖం చూడను"ని భీష్మప్రతిజ్ఞ పూనాడట! రాజ

—కొరవ 17 పేజీలో

PHONE: 835

JULY OFFER

10% discount

1-7-81 to 31-7-81

terenesho

(Gwalior Show Room)

TRUNK ROAD - NELLORE.

మెట్రో షూ కంపెని

కోమల విలాస్ ప్రక్కన

ట్రంకురోడ్ :: నెల్లూరు.

అన్నివయస్సులవారికి. అన్నిసైజులలో కన్నులకింపైన రంగులలో. అందమైన మోడరన్ డిజైన్లలో-

మీకు కావలసిన జీప్ షూస్, వెల్వెట్ చెప్పల్స్. క్యూబన్ హీల్స్ ఆగ్రా, కాన్పూర్, ఢిల్లీ, కలకత్తా, బాటా, కరోనా షూస్, చెప్పల్స్. ట్రాట్, పారగన్ హవాయి స్లిప్పర్స్

ఇంకెన్నో రకాలు వచ్చివున్నాయి.

మా షోరూమ్‌కు రండి. మీకు నచ్చినవి తీసుకోండి.

మేనేజింగ్ పార్టనర్ : జి. వెంకటరావు

ప్రత్యేకతలు : కాన్వెంట్ షూస్

సరికొత్త డిజైన్లు.

ఇప్పటికి 52 మంది ఛేర్మన్లయ్యారు!

ఇప్పుడు ఎన్నిక కాబోయేది యాభైమూడవ ఛేర్మన్!

1866లో కలెక్టర్ల పెత్తనం క్రింద ప్రారంభమైన నెల్లూరు మునిసిపాలిటీ 1885లో పద్దెనిమిదిమంది సభ్యులతో కౌన్సిల్ కావడం, ఛేర్మన్‌ను ఎన్నుకునే హక్కు పొందడం, రెండేళ్ళతర్వాత 1887లో కామశెట్టి రామారావుగారు తొలి ఛేర్మన్‌గా ఎన్నికై మూడునెలలు పదవిలో ఉండటం, మరునటేడే ఛేర్మన్‌ను ఎన్నుకునే హక్కును రద్దు చేయడం, తిరిగి 1888లో ఆ హక్కును పునరుద్ధరించి 1890లో రద్దుచేసి, జీతం మీద ఛేర్మన్‌ను నియమించడం, తర్వాత 1895లో రెవెన్యూ అధికారులనే ఛేర్మన్‌గా వెయ్యడం, ఆ పద్ధతి దాదాపు పద్దెనిమిదేళ్ళు కొనసాగిన తర్వాత, 1913లో తిరిగి కౌన్సిల్ సభ్యులు ఛేర్మన్‌ను ఎన్నుకునేపద్ధతి ప్రవేశపెట్టడం ఈశీర్షికమాలికలో గతవారంవివులంగానే ముచ్చటించుకున్నాం.

1913 నుంచి ఛేర్మన్ల యువవార్ని గూర్చి వారి పదవీకాలం వగైరాలను గూర్చికూడా గతవారం. చెప్పుకున్నాం. 1926లో యాహ్యాలీసాహెబ్ ఛేర్మన్ పదవికి రాజీ నామా చేసి బిసాని రాజగోపాలరావుగారికి అప్పగించిన వైనంకూడా ముచ్చటిం చుకున్నాము. ఇక ఆటు తర్వాత కథ వినండి—

1926 మార్చి 31 తేదీన తిక్కవరపు రామరెడ్డిగార్ని ఛేర్మన్‌గా ఎన్నుకున్నారు: ఆయన దాదాపు నాలుగేళ్ళు పదవిలో వుండి 1930 జూలై 29 తేదీన రాజీనామాచేశారు. అప్పట్లో వైస్‌ఛేర్మన్‌గా వున్న అన్న

రేపుల గోవిందరెడ్డి ఇన్‌చార్జి ఛేర్మన్‌పై, తర్వాత 1930 ఆగష్టు 2 తేదీన ఛేర్మన్ అయ్యారు ఆయన 1931 నవంబరు 30 తేదీదాకా పదవిలో వున్నారు, తర్వాత మళ్ళీ యాహ్యాలీసాహెబ్ 1931 డిసెం బరు 14 తేదీన ఛేర్మన్‌గా ఎన్నికయ్యారు, అప్పట్లో ఆయన లెజిస్లేటివ్ కౌన్సిల్ సభ్యులుకూడా.

యాహ్యాలీసాహెబ్‌గారు 1936 జూన్

నెల్లూరు మునిసిపాలిటీ పుట్టు పూర్వోత్తరాలు

4 తేదిదాకా ఛేర్మన్‌గా వున్నారు. ఆయన తర్వాత వైస్‌ఛేర్మన్ రేబాల లక్ష్మీనరసా రెడ్డిగారు జూన్ 12 తేదీన ఛేర్మన్‌గా ఎన్నికయ్యారు. ఆయన 1937 జనవరి 27 తేదీన రాజీనామా చేశారు. అప్పటి వైస్‌ఛేర్మన్ ముంగమూరి విశ్వనాథరావు ఇన్‌చార్జి ఛేర్మన్‌గా పదకొండురోజులు వ్యవహరించినతర్వాత,1937 ఫిబ్రవరి 8 తేదీన ఎ. సి. సుబ్బారెడ్డిగారు ఛేర్మన్‌గా ఎన్నికయ్యారు

ఆరునెలలతర్వాత, 1937 జనవరి 28 తేదీన తిరిగి ఆర్. ఎల్. రెడ్డిగారు ఛేర్మనై, సరిగ్గా ఆరునెలలకు. జూలై 27 తేదీన విరమించుకున్నారు తర్వాత మళ్ళీ ఎ. సి. సుబ్బారెడ్డిగారు జూలై 28 నుంచి, 1942 సెప్టెంబరు 7 తేదీదాకా ఛేర్మన్‌గా వున్నారు. మధ్యలో ఒక నెల ఎక్స్ అఫిషియో ఛేర్మన్‌గా డి. సుబ్బారావు

—కొరవ 16 పేజీలో

బాధారహిత ప్రకృతిసిద్ధమైన ఆరోగ్యము మీదే!

స్త్రీల బాధలు ప్రత్యేకమైనవి

లోధ్ర

75 సంవత్సరములకు పైగా సుఖజీవనమునకు లోధ్ర టానిక్‌ను వాడిన స్త్రీలు ఎందరో

ఉచిత వైద్య సలహాకు క్రింద వేర్కొనబడిన విలాసమునకు ఈ కూపన్‌ను పూర్తిచేసి మీ జాబుతో పంపండి.

పేరు: _____

విలాసము: _____

_____ PIN _____



కేసరి కుటీరం (ప్రైవేట్) లిమిటెడ్ - రాయపేట, మద్రాసు-14

ఏజంట్లు: శీతారామ జనరల్ స్టోర్స్ ఏజన్సీస్ విజయవాడ — సికిందరాబాద్



ఇస్కా రామయ్యనాయుడు

దశమ వర్ధంతి

గూడూరు కాంగ్రెస్ వాది. వ్యష్టి సత్యాగ్రహంలో జైలు శిక్షననుభవిం చిన దేశభక్తుడు. మైకా వ్యాపారం నిమిత్తం విదేశాలు పర్యటించిన మొదటి వ్యక్తి. 21-7-71 తేది స్వర్గస్తులైరి. 21-7-81 దశమ వర్ధంతి సందర్భంతో శ్రద్ధాంజలి ఘటిస్తున్నాము.

ఇస్కా రాజాదేవి (భార్య). దాచేపల్లి జయలక్ష్మమ్మ (సోదరి). ఇస్కా రంగయ్య (దత్తపుత్రుడు)

ఆత్మకూరు, కావలి కమిటీ ఎన్నికలు వాయిదాపడ్డాయి!

ఈసందర్భంలో ఒకరాత్రి తే. ఉలిపకత్తె లోక దారప్పులు జిల్లాలోని అన్ని సమితు లలో స్థాయీ సంఘం కమిటీ ఎన్నికలు చడీ చప్పుడుచేయకుండా జరిగిపోతే, ఆత్మకూరు, కావలి సమితుల ఎన్నికలు మాత్రం వాయిదాపడ్డాయి. ఆత్మకూరు ఎన్నికలు రభస వల్ల, రచ్చకెక్కి, తగవుల్ల గోతాలింత వల్ల, వాయిదాపడ్డాయి; కావలి ఎన్నికలు కోరంలేక వాయిదా పడ్డాయి.

ఒక్కొక్క సమితిలో ఐదేసి కమిటీలుం టాయి సమితి సభ్యులను సరిసమానంగా ఐదు కమిటీలకు ఎన్నుకోవాలి సాధార ణంగా సమితి సభ్యులందరికీ ఏదో ఒక కమిటీలో సభ్యత్వం వస్తుంటుంది ఐతే ఆత్మకూరు సమితిలో ఒక చిక్కు ప్రశ్న తలెత్తిందట. ఇరు వర్గాలకు సమితి సభ్యు లలో బలాబలాలు సరి సమానంగా వున్నా యట. అందువల్ల ఎవరికీ మెజారిటీ లేదు. మెజారిటీ లేనిదే ఎన్నిక ఎలా నిర యించాలి? అధికారం వర్గం ఎన్నికలేవీ వారి ప్రతిపక్షం అంగీకరించదు. కొం కర్రన్నా ఆ అధికారులు తలలు పట్టుకు కూర్చొన్నారట

ఈలోగా గోళ్ళు గిల్లుకుంటూ వుండలేక కార్యాలయంలో సభ్యులంతా ప్రా ... రచ్చకెక్కారు. ఒకరొకరు తిట్టు కోవడం; ఆ బాహాబాహీ తల్లుకోవడమే ఆలస్యం ... అంతదాకా పరిస్థితి విష మించింది. మొదట ఇద్దరు సర్పంచ్‌లమధ్య వాగ్వాదం చెలరేగిందట అది చివరికి గాలివానై, కథకు అంతం సంజీవరెడ్డికూడా తెరదించేదాకా పోయిందట.

తొలుత ఎమ్మెల్యే, సమితిరాజా మధ్య రాజీబేరాలు జరిగి, పరస్పరంగా పోవ డానికి ఒప్పందం కుదిరిందట. ఐతే 18వతేది ఉదయం వి. పి. కృష్ణారెడ్డి పట్టుబట్టడంతో, రాజీ గాలికిపోయి, ఎలక్షన్‌కు అంతా సిద్ధమయ్యారట

కరకు వి. వి. ఓ ఏమిచెయ్యాలో అర్థంకాక నెల్లూరికి కలెక్టరుకు ఫోను చేసి సంగతి అడిగితే ఆయన ప్రస్తుతానికి ఎన్నిక వాయిదావెయ్యమన్నాడట దాంతో ఎన్నికలు వాయిదా పడిపోయాయి; ఎవరి పాటికివారు చల్లగా యిళ్ళకుపోవడంతో కథ కంచికిపోయింది

- కొరవ 16 వ పేజీలో

జిల్లావార్తలు

* * *

ఆరోగ్యశాఖకు తెలుసా?

పిడతాపోలూరు కలరా చావు!

ఇందుకూరుపేట తాలూకా పిడతా పోలూరులో కలరావ్యాధి సోకిందట. పేనేటి గీత అనే ఎనిమిదేళ్ళ బాలిక మొన్న 13 తేది ఈ వ్యాధికి బలైపోయింది. ఆ బాలిక తల్లికికూడా కలరా సోకింది; అయితే సకాలానికి వైద్యసహాయం లభిం చడవల్ల ఆమె బ్రతికి బయటపడింది.

ఆరోగ్యశాఖాధికారులనడిగితే, జిల్లాలో ఎక్కడా కలరా అన్నదే లేదని, అంతా సుభ్రంగావుందని అంటారు, కాని విచారిస్తే ఒక్క పిడతాపోలూరులోనేకాదు; జిల్లాలో మరికొన్ని ప్రాంతాల్లోకూడా కలరా సోకి నట్లు తెలుస్తుంది. చావులున్నట్టులేవుకాని వ్యాధిమాత్రం అక్కడక్కడావున్నట్లుంది. ఐతే ఆరోగ్యశాఖాధికారులు పట్టించు కుంటున్నట్టులేదు పిడతాపోలూరుకు నాల్గు మైళ్ల దూరంలో వున్న వరిగొండ ప్రాథమి కారోగ్య కేంద్రానికే ఈ వార్త అందలే దంటే, ఇక ఈ కేంద్రాలు పనిచేస్తున్నా యనుకోవాల్నా. నిద్రపోతున్నా యనుకో వాల్నా?

బుచ్చి ఘోరం

హాస్టల్‌లో విషాహారం!

బుచ్చిరెడ్డిపాళెం సాంఘిక సంక్షేమ హాస్టల్‌లో మొన్న 20 తేది ఒక ఘోర ప్రమాదం కొద్దిలోతప్పిపోయింది. ఆరోజు ఉదయం టిఫిన్ చేయగానే విద్యార్థులు తెలివి తప్పిపోయారట దాంతో అనుమానించి వారిని ఆస్పత్రికి తరలించారు. వారిలో పదిమందికి ఆస్పత్రిలోనే చికిత్సచేస్తు న్నారు. ఆహారంలో ఏదో విషపదార్థం కలవడం వల్ల ఈ ఘోరం జరిగిందం టున్నారు.

హాస్టల్ తిండి విషపూరితం కావడ మేమిటి? అదృష్టంబాగుండి ఆ చిన్నారులు చావుతప్పించుకొన్నారుగాని, లేకుంటే ఎంత ఘోరం జరిగివుండేది? ఈవిషయమై లోతుగా విచారించి, బాధ్యులను శిక్షిం చడం అవసరం.

పంచాయితీ పగలు

కాటేపల్లిలో 40 కుటుంబాలను తరిమే ప్రయత్నం!

ఇందుకూరుపేటసమితి కాటేపల్లికి చెందిన గొల్లపాళెంలో 40 కుటుంబాలను వూరినుంచి తరిమేప్రయత్నం చేస్తున్నా రట: సమితి అధికారులకు ఫిర్యాదు అందింది.

ఈ గ్రామంలో వెనుకబడిన తరగతు లకు చెందిన 40 కుటుంబాలవారు 20 ఏళ్ళనుంచి ఒకచోట ఇళ్ళువేసుకొని నివ సిస్తున్నారు. ఇన్నాళ్ళు ఏ ఇబ్బందీలేదు. ఇటీవల పంచాయితీఎన్నికల తర్వాత గ్రామరైతులు ఈ కుటుంబాలపై కినుక వహించి వారిని ఇళ్ళుఖాళీచేసివెళ్ళమం టున్నారట. ఇళ్ళు ఖాళీచేయకుంటే ఊరొదలి వెళ్ళడమే.

ఈ ఇళ్ళున్న స్థలం తమదని రైతుల వాదన; అయితే అది గ్రామపత్తాని అ కుటుంబీకులంగోడు పెద్దలెవరైనా జోక్యం చేసుకొని ఈ వివాదాన్ని ఇంతటితో ముగింపజేయడం మంచిది. లేకుంటే గొడవయ్యే ప్రమాదంవుంది.

ఉదయగిరి లబోదిబో

ఆర్. టి. సి. బస్సులు వేధిస్తున్నాయి!

ఉదయగిరి వాసులను ఆర్. టి. సి. బస్సులు వేధిస్తున్నాయట ఉదయ గిరికి ఒక్క నైట్ హాల్టుబస్సుకూడాలేదు. అన్నీ వస్తూపోతూ చుట్టపుచూపుగా పలక రించి పోయేవే. అందువల్లనే ఎప్పుడూ ఆ బస్సులు కిటకిటలాడుతుంటాయి.

ఇదొక్క బాధేగాదు. ఒక్కొక్కసారి ఆర్. టి. సి బస్సుల ధోరణిచూస్తుంటే కడుపు మండిపోతుంది; ఒళ్ళు దహించుక పోతుంది.

మొన్న 13 తేదీ సీతారాంపురం ఆర్. టి. సి బస్సు ఆత్మకూరులోచెడి మూల పడింది. దారిమధ్యలో చిక్కుకపోయిన ప్రయాణీకులనుతర్వాతవచ్చేబస్సెక్కిస్తా మని హామీ యిచ్చాడు కండక్టర్. మధ్యాహ్నం 2.30 గంటలకు జరిగింది ఇది. అయితే ఎన్నిగంటలు గడిచినా ఒక బస్సురాలేదు. డ్రైవరు నెల్లూరుకుపోయి ఇంకొకబస్సుతెస్తానని వెళ్ళాడు. అతనూ రాలేదు. ఇక అప్పటినుంచి మరుసటిరోజు ఉదయం 6.30 వరకు ప్రయాణీకులంతా బస్సులోనే జాగారంచేయవలసి వచ్చింది. ప్రయాణీకులకు అదెంతచిక్కో, చీకాకో అర్థంచేసుకొనేవారేరీ? బస్సు చెడిపోయి దారిలో ప్రయాణీకులు ఇరుక్కుంటే, వారిని గమ్యస్థానం చేర్చాల్సిన బాధ్యత ఆర్. టి. సి. అధికారులకులేదా? ప్రయా ణీకులేమైపోయినా తమకు సంబంధం లేనట్లు వ్యవహరించడం, అధికారులు చేయవలసినపనేనా? ఇంత నిర్లిప్తత, ఇంత నిర్లక్ష్యం ఏ ప్రభుత్వశాఖలోనూ వుండదేమో!

జువ్వలదిన్నె కోర్కె

బస్సు కావాలి!

బస్సులున్నవారిదొక గోడైతే లేని వారిదింకొకగోల. మాకు బస్సుకావాలని కావలితాలూకా జువ్వలదిన్నె సర్పంచ్ శ్రీ ఎం. వి. సుబ్రహ్మణ్యం కోరుతున్నారు. ఈ గ్రామంలో నాలుగువేల జనాభావుంది

—కొరవ 13 వ పేజీలో



* *

అతి త్వరలో

అ ప్స ర

పి. సి.

నాన్ వెజిటేరియన్

ఆరంభం!

నెల్లూరు వచ్చిపోయిన విశిష్ట వ్యక్తులు

జనార్దనరెడ్డి

రాష్ట్రమంత్రి శ్రీ జనార్దనరెడ్డి 26 వ తేదీ శ్రీశైలంలో జరిగిన హైదరాబాదు-శ్రీశైలం ఎక్స్‌ప్రెస్‌లో గూడూరులోదిగి వాహనంలో, వచ్చి ఉదయం 9 గం, గూడూరు; సా, 4 గంటలకు నెల్లూరు; రాత్రి మకాం చేశారు. 27 వ తేదీ ఉదయం 9.30 కు గూడూరు.

సుప్రీంకోర్టులో జి. ప.

ఆల్ఫాబెటిక్ సీనియారిటీ ఎన్నిక అవుతూ సుప్రీంకోర్టు ఇచ్చిన స్టేను తొలగించవలసిందిగా రాష్ట్రప్రభుత్వం ఏపిషేదాలు చేసిందని, విచారణకు ఈనెల 27 వ తేదీకి వాయిదా వేసిందని తెలుస్తున్నది. స్టే తెచ్చిన శ్రీ వేనాటి సుబ్బారెడ్డికి పోలీసార్డర్ స్టే తొలగించిన ఏపిషేకు సీనియర్ గార్లపాటి వ్యతిరేకించారట.

తమకు జి. ప. లో మెజారిటీవుందని, ఎన్నిక వాయిదావేయడం తమకు వ్యతిరేకమని, కాబట్టి స్టేను తొలగించవలసిందిగా ఏపిషేదాలు చేశారట. ఈ వ్యవహారం ఏ విధంగా పరిణమిస్తుందో వేచిచూడవలసిందే.

కొత్త కలెక్టరు

కలెక్టరుగా శ్రీ హెచ్. కె. దాసు; జిల్లా అభివృద్ధి అధికారిగా (డి. డి. ఓ) జాయింట్ కలెక్టరు శ్రీ పాండురంగం విముక్తులైనారు. పాండురంగంగారి స్థానంలో జాయింట్ కలెక్టరుగా ఇంకా ఎవ్వరినీ నియమించలేదు.

దాదాపు ఏడాదిగా రేపు మాపని కొట్టుకొస్తున్న పాండురంగంగారు డి. డి, ఓ గా వర్తిస్తూనే కొనసాగుతారో; లేక జాయింట్ కలెక్టరుగానే కొనసాగుటకు ప్రయత్నిస్తారో తెలియదు.

హెచ్. కె, దాసు నెల్లూరుకు పాతకాపు; డి. ఆర్. ఓ. గా అందరికీ తెలిసినవారే. పాలనాదక్షతగల అధికారిగా దూసుకుపోయే ఉద్యోగము, వుత్సాహము, ఉరుకులకు వెరుపులేకపోవడం ధైర్యము, పనిలో నేర్పు పరిపాలనలో సామర్థ్యంగల వాడు దాసు. కాని ఒక్కలోపంవుండేది - దురుసుతనం. అది పాతసంగతి. నెల్లూరునుండి పోయిన తర్వాత ఆయన కలెక్టరుగా చేశారు; ఇంకా అనేకమైన వున్నతోద్యోగాలు నిర్వహించారు. ఆ అనుభవంతో మార్పు వచ్చిందని, అయన దురుసుతనం పోయివుంటుందని ఆశిస్తున్నారు.

ఇంటర్ ఫలితాల అవకతవకకు బాలిక బలి!

ఘనతవహించిన ఇంటర్మీడియట్ బోర్డువారి అవకతవకకు, ఓ బాలిక బలైంది. అభ్రద్ధకు ఒక అమాయకురాలిక విలవగు లై, వాళ్ళ బతుకుసంధ్యకొట్టుమిట్టాడుతూంది.

కావలి జవహర్‌భారతిలో ఇంటర్ మొదటివర్షం చదువుకున్న కుమారి డి. ఇందిర (16) 22 వ తేదీ దినపత్రికల్లో పరీక్షాఫలితాలలో తనపేరు చూసుకోలేక పరీక్ష పాసవ్వలేదని, అవమానాన్ని భరించలేక వెంటనే రైలు క్రింద పడిందట; చావలేదు కాని దాపు, ప్రాణాపాయస్థితి అయింది, కాళ్ళు విరిగిపోయాయి, చేతులు పనిచేయకపోయాయి. వెంటనే నెల్లూరు పెద్దాస్పత్రికి తీసుకొచ్చారు. ఈరోజూవరకు ప్రాణాపాయంతోవుంది; ఈరోజూ ఆపరేషన్ చేసి, రెండుచేతులు తీసేస్తారట ఒక కాలు అక్కడే తెగిపోయిందట; ఒకవేళ్ర పూడిపోయిందట ఇక ప్రతికేకే. మొదలు మిగుల్తుందేమో పాపం!

దానిమేమిటంటే, వాస్తవంలో ఆ అమ్మాయి పరీక్షతప్పలేదట. ఇంటర్ బోర్డువారి అవకతవకవల్ల 200 మంది పరీక్షఫలితాలు ఆలస్యంలో రాలేదట అసంగతి ఆమెకేలా తెలిసిందో; మంచి తెలివైన విద్యార్థినట; పట్టుదలతో పాస్ కాగలదని అందరూ అనుకుంటూండినారట. అటువంటి మంచివిద్యార్థిని నెలరోజులో కవందకపోతే, ఇక ఏమైపోవాలి అమె!

ఆమెది శింగరాయకొండట; గండవరపు కృష్ణారెడ్డి కుమార్తెట. ఇంటర్ బోర్డువారి అలక్ష్యానికి ఇట్లా ఎంతమంది ఆమాయకులు బలైపోతున్నారో!

డి. కె. కాలేజి ప్రిన్సిపాల్

డి కె గర్ల్స్ కాలేజి ప్రిన్సిపాల్ కుమారి రంగమ్మ కర్నూలుకు బదిలీ అయింది. ఆమెవెంటనే కర్నూలుమంత్రి శ్రీమతి కాటా హేమలతను వీక్షించారు. ఆమె పోవడం, ఈమె రావడం రెండూ జరిగిపోయాయి.

రంగమ్మగారి హయాంలో డి కె. కాలేజి అభివృద్ధిలో దిగజారిపోయింది. కాలేజికి, హాస్టల్‌కు చెడ్డపేరు వచ్చింది. పరిస్థితి బాగులేదమ్మా అని మాటాంట్లు చెప్పినా ఆమె చక్కదిద్దలేకపోయింది. చదువు సంగతి సరేసరి, పరీక్షాఫలితాలు 80 శాతంనుంచి 20 శాతానికి వచ్చాయి.

కాలేజి పరిస్థితి బాగులేదు. వివరంగా మరొకసారి ముచ్చటించుకుందాం.

ఆర్. ఎల్. రెడ్డిగారి జన్మదినోత్సవం

ఆర్. ఎల్. రెడ్డిగారి 68 వజ్రజయంతి దినోత్సవం 18 వ తేదినుంచి నాలుగురోజులు సంగీత సాహిత్య నాటక తిరునాళ్లగా టౌన్‌హాల్లో జరిగింది. తొలిరోజున మొల్లజయంతి-కర్త పాకలపాటి రామిరెడ్డి గారు నాచనసోమనాథుని కవితా ప్రాశస్త్యాన్ని గూర్చి అనర్గళంగా ప్రసంగించి, ఆర్. ఎల్. రెడ్డిగారి సన్మానం అందుకున్నది. అవధానానికి గుర్రం వేంకటసుబ్రహ్మణ్యంగారు తెవికు మూర్తి వంధన కావ్యాన్ని ఆర్ ఎల్. రెడ్డిగారికి అంకితమిచ్చారు; కొంకణం నారాయణరావుగారు ప్రకటించారు. మర్నాడు ఉస్మానియా యూనివర్సిటీ పి. వి. నరసింహారావు ప్రారంభోపన్యాసం చేశారు. మూడవరోజు ప్రముఖ సినీ దర్శకులు శ్రీ వేదాంతం రాఘవయ్యగారు ప్రారంభోపన్యాసం చేశ

సింహపురి సినీ ప్రేక్షకులకు కనువిందుచేసే విశిష్ట చిత్ర కానుకలు!

రోజా మూవీస్ **కొండవీటి సింహం** ఎన్. టి. రామారావు. శ్రీదేవి దర్శకత్వం : కె రాఘవేంద్రరావు	తారకప్రభు ఫిలింస్ **మేఘసందేశం** అక్కినేని నాగేశ్వరరావు. జయసుధ. జయప్రద. దర్శకత్వం : దాసరి నారాయణరావు.	శ్రీ ప్రొడక్షన్స్ **గిరిజాకళ్యాణం** శోభన్‌బాబు. జయప్రద దర్శకత్వం : కె. యస్. ఆర్. దాస్
కవిరత్న మూవీస్ **విశ్వరూపం** ఎన్. టి. రామారావు. జయసుధ. అంబిక దర్శకత్వం : దాసరి నారాయణరావు	రవీంద్ర ఫిలింస్ **బంగారు కానుక** అక్కినేని నాగేశ్వరరావు. శ్రీదేవి. సుజాత. దర్శకత్వం : వి. మధుసూధనరావు.	అద్దాలమేడ మోహన్‌బాబు. అంబిక దర్శకత్వం : దాసరి నారాయణరావు
రామకృష్ణ సినీ స్టూడియోస్ **అగ్నిరవ్వ** ఎన్. టి. రామారావు. శ్రీదేవి దర్శకత్వం : కె. బాపయ్య	వీరరాజ ఎంటర్‌ప్రైజెస్ **యువరాజు** అక్కినేని నాగేశ్వరరావు. లక్ష్మి. జయసుధ. దర్శకత్వం : దాసరి నారాయణరావు.	కె. సి. ఫిలింస్ ఇంటర్‌నేషనల్ **చందమామ** మురళీమోహన్. మోహన్‌బాబు. సరిత దర్శకత్వం : రేలంగి నరసింహారావు
విజయమాధవి కంబైన్స్ **బొబ్బిలి పులి** ఎన్. టి. రామారావు. శ్రీదేవి దర్శకత్వం : దాసరి నారాయణరావు	చందమామ ఫిలింస్ **జతగాడు** కృష్ణ. జయప్రద. దర్శకత్వం : బోయిన సుబ్బారావు.	**ప్రేమ నక్షత్రం** కృష్ణ. శ్రీదేవి. దర్శకత్వం : సాంబశివరావు.
రాధాకృష్ణ మూవీస్ **గువ్వల జంట** కృష్ణంరాజు. జయసుధ దర్శకత్వం : కె. వాసు		తారకప్రభు ఫిలింస్ **జయసుధ** మురళీమోహన్. జయసుధ. దర్శకత్వం : దాసరి నారాయణరావు
సురేష్ ప్రొడక్షన్స్ **ప్రేమమందిరం** అక్కినేని నాగేశ్వరరావు. జయప్రద. దర్శకత్వం : దాసరి నారాయణరావు.	లక్ష్మీగణేష్ చిత్ర **స్వయంవరం** శోభన్‌బాబు. జయప్రద దర్శకత్వం : దాసరి నారాయణరావు	**శ్రీరస్తు శుభమస్తు** చిరంజీవి. సరిత. దర్శకత్వం : కట్టా సుబ్బారావు.
		విజయ మాధవి **ప్రొడక్షన్ నెం. 5** కృష్ణంరాజు. శ్రీదేవి. దర్శకత్వం : కె. వాసు.

ప్రేక్షకాదరణతో పురోగమిస్తున్న వినూత్న చిత్ర మకుటాలు.

కిరణ్
అన్నపూర్ణ స్టూడియోస్
ప్రేమాభిషేకం
అక్కినేని నాగేశ్వరరావు. జయసుధ. శ్రీదేవి
దర్శకత్వం : దాసరి నారాయణరావు

విజయలక్ష్మి
విశ్వచిత్ర సినీ ఎంటర్ ప్రైజస్
టాక్సీ డ్రైవర్
కృష్ణంరాజు జయప్రద
దర్శకత్వం : ఎస్. పి. చిట్టిబాబు

కావేరి
అన్నపూర్ణ స్టూడియోస్
ప్రేమ కానుక
అక్కినేని నాగేశ్వరరావు. శ్రీదేవి
దర్శకత్వం : కె. రాఘవేంద్రరావు

వినాయకమహల్
రాధాకృష్ణ క్రియేషన్స్
గడసరి అత్త సొగసరి కోడలు
కృష్ణ. విజయనిర్మల. శ్రీదేవి.
దర్శకత్వం : కట్టా సుబ్బారావు.

కళ్యాణి
నీలిమ ప్రొడక్షన్స్
సంసారం-సంతానం
శోభన్‌బాబు జయసుధ
దర్శకత్వం : వి. మధుసూదనరావు

లీలామహల్
జ్యోతి ఆర్ట్ క్రియేషన్స్
సప్తపది
గొరీశంకర్ సరిత. సోమయాజులు.
దర్శకత్వం : కె. విశ్వనాథ్.

కళ్యాణి ఫిలింస్ - నెల్లూరు.

ప్రథమ వార్షికోత్సవ శుభవేళ హార్దిక వందన నందనాలు!



సింహపురి కలకంఠి కంఠ సీమను ముప్పేట మెరిసిన రమణీయ మణిహారం-

రాఘవ సినీ కాంప్లెక్స్ ఈ నెల ఏడాది పూర్తి చేసుకుంటుంది. జూలై 27 తేది ఈ చిత్రశాల మొదటి వార్షికోత్సవం. తెలుగు చలనచిత్ర స్వర్ణోత్సవ సంవత్సరంలో ఈ వార్షికోత్సవం జరగడం ఒక విశేషం. యావత్ తెలుగు సినీకళామతల్లి ముద్దుబిడ్డ [illegible] వికసించింది. అదిగో మా దేశంలోనే ఒకటి. అత్యున్నత స్థాయిలో అత్యాధునిక వసతులతో అలరారుతున్న తెలుగు చలనచిత్ర కళామతల్లికి, కమనీయమైన కళా మందిరం అందివ్వడమొక్కటే అనాటి మా లక్ష్యం.



వ్యవస్థాపకులు
స్వర్గీయ మాగుంట రాఘవరెడ్డి

సినిమా ఒకరిది, ఒకవర్గానిది కాదు. అందరిదీ. నిరంతర కళా స్రవంతి. ఈ జీవనదిలో, పారే సెలయేరులో, కళా దివ్య గంగోత్రి స్వచ్ఛంగా ప్రవహిస్తున్నది. సమాజంలో అట్టడుగు ప్రజలనుంచి, అత్యున్నత వర్గాలవరకు వినోదాన్ని పంచిపెడుతున్న మహోన్నత కళా ప్రవాహం. ఇక్కడ తరతమ భేదాలు లేవు; అస్తి అంతస్తుల వ్యత్యాసాలు లేవు. రాష్ట్రపతి నుంచి రిక్షా కార్మికుడిదాకా, అందరూ, అన్నివర్గాల ప్రజలూ వినోదం కోసం ఎగబడుతున్న పరిశ్రమ సినిమా. విశ్వజీవిత వైవిధ్యాలనుంచి, దాదాపు సంఘటనలనుంచి కాసేపు దూరంగా వైదొలగి వినోదాన్ని, మానసికోల్లాసాన్ని పొందగలిగే మనకున్న ఏకైక సాధనం సినిమా. సామాన్యుడు సినిమాయే కాంక్షించే సాధనం. అందువల్లనే సినిమా పరిశ్రమ వర్ధిల్లుతోంది. ఇంతగా జనజీవితంతో పెనవేసుకొని పురోగమిస్తున్న పరిశ్రమ, కళారంగం ఇంకొకటి లేదంటే అతిశయోక్తి కాదు.

ఇంత ప్రాముఖ్యం కల్గిన రంగం కాబట్టే, అందుకు దీటైన ప్రదర్శన శాలలు నిర్మించి, నిర్వహించాలని మేమూనాడు సంకల్పించాము. ఇదొక వ్యాపారంగా కాక, చలనచిత్రంలోని ఆనందాన్ని, ఉల్లాసాన్ని, వినోదాన్ని ప్రేక్షకులు సంపూర్ణంగా అనుభవించే, ఆస్వాదించే రీతిలో ఈ రాఘవ సినీ కాంప్లెక్స్ నిర్మించాం.



ఈ కళాక్షేత్రం ప్రారంభించిననాడు, ప్రజా, ప్రేక్షకులు దీన్ని త్రిభువన సుందర త్రిభువన సముదాయంగా అభివర్ణించి, ఆదరించారు. పత్రికలు మధుర, మనోహర, మనోజ్ఞ కళామందిరాలుగా చిత్రించి ఆశీర్వదించాయి. పరిశ్రమ పెద్దలూ భుజం తట్టి ప్రోత్సహించారు.

ఈ ప్రోత్సాహమిచ్చిన ఊపు, ఆశీర్వద బలంతో మేమీ సినిమాహాళ్ళ నిర్వహణ కొనసాగిస్తున్నాము. ఈ హాలులో అడుగుపెట్టే ప్రతి ప్రేక్షకుడూ ఆనందపు జల్లులు చూడాలని, మేము ఆకాంక్షిస్తున్నాము; అందుకోసమై ఆరాటపడుతున్నాం. హాలును సర్వాంగసుందరంగా, విశ్వ సౌకర్యవిలసితంగా తీర్చిదిద్దడానికి విశ్రాంతి సమయంలో అడుగడుగునా ఎంతో అప్రమత్తతతో వ్యవహరించామో, ప్రేక్షకులకు సంపూర్ణ వినోదమందించడానికి అసంతృప్తికి చోటులేకుండా చేయడానికి కూడా నిర్వహణలో అనుక్షణం అంతే జాగ్రత్తపడ్డాం.

- కొరవ 18 వ పేజీలో

రాఘవ త్రయం

మాగుంట సుబ్బరామరెడ్డి
మాగుంట సుధాకరరెడ్డి
మాగుంట శ్రీనివాసులురెడ్డి

కొలువుదీరిన కళావా[illegible]

కొన్ని విషయాలు చెబితే నమ్మశక్యంగా వుండవు. అతిశయోక్తి పలుకులనిపిస్తాయి. భట్రాజు పొగడ్తలుగా తోస్తాయి. అవే అనుభవంలోకివస్తే ఆశ్చర్యంలో మునిగిపోతాం. బాబోయ్.. అని ముక్కుమీద వేలువేసుకొంటాం. అది లోక సహజం.

విరుడు జూలై 27 తేది ముక్కుమీద వేలేసుకొని నెల్లూరీయుడే లేడంటే నమ్మండి. బాబోయ్, అననివాడే పుడతడం విజమండీ!

ఇంత ఆశ్చర్యానికి ఆరోజేమీ మన శ్రీహరికోటనుంచి వెళ్ళిన రాకెట్ చంద్రమండలంలోదిగలేదు; కేంద్రంలో కాంగ్రెసు పోయి కమ్యూనిస్టులు రాలేదు; మార్కెట్లో వంకాయలు కిలో పదిపైసలకు పెందోలేదు; ఏ రైలూ వేళకు స్టేషన్ చేరలేదు; ఏ సిటీ బస్సు ఖాళీగా కదల లేదు. ఇవేమీ జరగకున్నా, ఆరోజు మాత్రం నెల్లూరీయులకు బోలెడు ఆశ్చర్యమే. ఆరోజు రాఘవ సినీ కాంప్లెక్స్ తలుపులు తెరిచారు. ప్రేక్షకులకు ప్రవేశార్హత కల్గించారు. అదే అనాటి వింత.

ఒక సినిమాహాలుకు రిబ్బను కత్తిరించడంకూడా వింతేనా అని తృణీకరించకండి. ఎందుకంటారా.. అవి మామూలు సినిమా హాళ్ళు కావుగనుక; సినిమా థియేటర్లెట్లా వుండాలో, ఎట్లావుంటే బాగుంటుందో ప్రత్యక్షంగా ప్రతిబింబించే రీతిలో వున్నాయిగనుక.

ఈ కాంప్లెక్స్ లో మూడు హాళ్ళుంటే, మూడూ ఆణిముత్యాలే. అసలు ఒక భవనంలో ఇంత పొందికగా, ఇంత శోభాయమానంగా అమర్చిన చిత్ర ప్రదర్శన శాలలు ఆంధ్రదేశంలో ఇంకెక్కడ వున్నాయో చెప్పండి చూద్దాం! లేవుకాబట్టే ఇది త్రిభువన మోహన త్రిభువన సముదాయమైంది. అందులోని కృష్ణ, కావేరి, కల్యాణి కొలువుదీర్చిన కళావాణిగా పేరొందింది.

ఒక్క ఆంధ్రదేశమేకాదు; యావత్ దక్షిణభారతదేశంలో ఇంత సొగసుగా ఇంత శోభాయమానంగా, ఇంత కళావిలసితంగా అమరిన చిత్రప్రదర్శన శాలలు ఎక్కడా లేవంటే అతిశయోక్తి అభూతకల్పన కాదు. [illegible]

నెల్లూరీయులు [illegible] ఇవన్నీ వివరించవలసిన అవసరం లేదనుకోండి. కోతే ఒక్క ఆంధ్ర [illegible] విశేషాలే, దక్షిణ భారతదేశంలోనే ఇంత కీర్తి వార్జించిన ఈ చిత్ర ప్రదర్శనశాల[illegible]

రాఘవ సి[illegible]
జులై 27 తేది

నిర్వహణలో ఇంతటి ప్రసిద్ధి[illegible] సింహపురి నగరంలో వెలసినట్లూ[illegible] కుని, నెల్లూరికే గర్వకారణ[illegible] తున్న ఈ సినిమా థియేటర్ల ప్రత్యే[illegible]లను ఏ ప్రత్యేకతతో [illegible] విస్తున్నాయో [illegible]

రాఘవ కాంప్లెక్స్ నిర్మాణం [illegible]

మధుర కృష్ణ ★ మనోహ[illegible]

139 మంది ఉపసంహరించుకోగా పోటీలో 240 మంది అభ్యర్థులు!

నెల్లూరు నికర జాబితా

నెల్లూరు మునిసిపాలిటీకి మొత్తం 388 నామినేషన్లు వచ్చాయి. అందులో 139మంది విత్‌డ్రా చేసుకున్నారు. ఆరుమంది నామినేషన్లు తిరస్కరించబడ్డాయి. వీరిలో, వనూను శత్రువన్ల ఇద్దరు, మునిసిపల్ కాంట్రాక్టరుగా వున్నందువల్ల ఒకరు, వేరే వార్డుకటరు ప్రతిపాదించడంవల్ల ఒకటినామినేషన్లు తిరస్కరించబడ్డాయి ఇప్పుడు 241 నామినేషన్లు వున్నాయి. వీరిలో ముగ్గురు అభ్యర్థులు రెండు వార్డులలో పోటీ చేస్తున్నారు. అంటే ఇప్పుడు మొత్తం రంగంలోవున్న అభ్యర్థుల సంఖ్య 240.

వార్డులలో ది రంగా తేలిన అభ్యర్థుల జాబితా ఇదీ.

1 వ వార్డు

అరవ ఈశ్వరయ్య, గద్దం రమణయ్య గౌస్ మొహిద్దీన్, నాగుల పూర్ణ సుబ్రహ్మణ్యేశ్వరరావు, సు కర చెన్నయ్య, సోమల కోటయ్య.

2

ఎరుపాటి తిరుపాలు, మన్నేపల్లి పెంచల రత్నం, మహమ్మద్ ఇబ్రహీం మక్కూర్, మిట్టా చంద్రశేఖర్, షేక్ బాబు, సయ్యద్ జిలానీబాషా

గిరిజన రిజర్వుడు

ఈగా వెంకయ్య, ఎల్లంపల్లి మస్తానయ్య, వేమూరు అదిశేషయ్య. శ్రీరామ మాలకొండయ్య.

3

ఆకుల రామయ్య, కొత్త దాలీరయ్య, దండా మల్యాద్రావు, దొంతంశెట్టి కన్నయ్య. పాదర్తి ముత్యాలశెట్టి, వంతెనపల్లి మాలకొండారెడ్డి.

4

కంచెర్ల సుబ్రహ్మణ్యం, ధనెంకుల రామకృష్ణ, వేలుమోలు వెంకటరామయ్య, వరుచూరు రామకోటయ్య, ఎంబ్రపాటి రమణయ్య

స్త్రీలు

ఆలపాటిదశరథకుమారి, భవాని పైదేహమ్మ, వంతెనపల్లి రమణమ్మ, విడవలపాటి సుబ్బమ్మ.

5

కొల్లా వెంకటలక్ష్మీనరసింహారావు, గండవరపు సేతురామిరెడ్డి, తిర్లనూరు శంకరయ్య.

6

వత్తి నరసింహులు, బద్వేలి కృష్ణారెడ్డి, బెజవాడ మోహనరావు, యలమూరి రామచంద్రనాయుడు.

7

కొమ్మ్మాది సుధాకర్, దేవరాజ సూర్యప్రకాశరావు, నార్ల సుబ్బారాయుడు బి. వి. పెంచలయ్య, రాజా రాఘవయ్య వెల్లంపల్లి శ్రీనివాసులు, సి. వి. సుబ్బారాయుడు, సోమిశెట్టి చిన వెంకట సుబ్బయ్య

8

గద్దం సూర్యప్రసాదరెడ్డి, చండి వెంకట సుబ్బారెడ్డి, శెట్టి దశరథరామరెడ్డి, పిరిశెట్టి హనుమంతరావు వేమిరెడ్డి కోటారెడ్డి వి. వి. సుబ్బారెడ్డి.

గిరిజన రిజర్వుడు

ఏకుల రత్నం, కత్తి సుబ్రహ్మణ్యం, కాళహస్తి శ్రీనివాసులు, తిరువీధి రమణయ్య, వమ్మి సంపూర్ణమ్మ, మన్నేపల్లి రాఘవయ్య.

9

అరవ వి. ఉమ్మారెడ్డి వరదారెడ్డి, పిట్టు అయ్యపురెడ్డి, లక్కాకరపు వేణుగోపాలరావు, షేక్ బాషా

10

ఆలపల కోటేశ్వరరావు, అ వం వివేకానందరెడ్డి గురిగుండ్ల దాలీరయ్య, ఆమాయి చినపెంచలయ్య, తోటగమణయ్య, బందేల ప్రకాశ్‌సింగ్, మద్దినేని వెంకమనాయుడు వి సుబ్బరామయ్య!

హరిజన రిజర్వుడు

కాయల సుందరరావు, రాపూరి రమణయ్య. తిరిమేటి చినవెంకటసుబ్బయ్య, నెల్లూరి నరసయ్య ఇసారపు గోపి.

11

కంచనూరు ప్రభాకరరెడ్డి పుట్టా వెంకటశేషారెడ్డి.

హరిజన రిజర్వుడు

ఉటుకూరు కేశవరావు, నెలపూడి రంగారావు, పచ్చా బసవయ్య, పాముల రమణయ్య.

12

గొడుగు పాల్మార్, గొట్టిగుంట కామేశ్వరరావు చెన్నారెడ్డి ప్రసాద్‌రెడ్డి, వరుకృష్ణయ్య, పెద్దినేని రవీంద్ర, వాకాటి భాస్కరరెడ్డి, వేణుంబాక విజయభాస్కరరెడ్డి.

గిరిజన రిజర్వుడు

కొమరగిరి వెంకటేశ్వర్లు, జయంపు రాజయ్య, పోతురాజు పెదగంగయ్య, రాపూరు సోమయ్య, సూరెడ్డి రమణమ్మ.

13

అత్తిపాకం శ్రీధర్, అన్నిలోయిన రాజగోపాల్, ఆవుల రాజరత్నం, ఉదయగిరి నరసింహ సాగర్, తంజావూరు రమణయ్య, షేక్ సుల్తాన్ మొహిద్దీన్

14

కనిగిరి చెన్నయ్య, సున్నా పెంచలయ్య, బొల్లిపల్లి చంద్రమనాయుడు. శ్రీరామ మాలకొండయ్య షేక్ గౌస్ మొహిద్దీన్, సయ్యద్ షబ్బీర్ బాషా.

15

అల్లాడి రాజకుమారిరోహిణి, ఒంగోలు కృష్ణయ్య, కోడూరు వెంకటరాఘు రెడ్డి, బండి ఇమాన్యుయేల్, రాఘం సురేష్ కుమార్, వెంగపూడి రంగారావు, వెంగపూడి శ్రీహరి.

16

అన్నం గురవయ్య, గున్నంరెడ్డి వెంకటరెడ్డి. గూడూరు భాస్కరరామిరెడ్డి తాటిపర్తి దయాకరరావు పల్లమూరు జగన్నాథం, వేణుంబాక మధాకరరెడ్డి.

హరిజన రిజర్వుడు

ఆమునంపు వెంకటేశ్వర్లు కోవూరు సుందరం, గంజెనపల్లి వరప్రసాదం, మందాన నాగేశ్వరరావు, పంచేటిపోలయ్య, మునునూరు ఆనందరావు పెదసోమయ్య, మనమాల రామమూర్తి, రాచ

—కొరవ 8 వ పేజీలో

International Association of Lions Clubs

DIST — 324 — D3

INSTALLATION OF DISTRICT GOVERNOR
Ln C V. KRISHNAIAH'S
CABINET FOR 1981–82

Sunday, 26 th July 81 at 10 a. m. at
D. N. R. Community Hall, Gudur.



Ln. C. V. KRISHNAIAH.



L. L. C. Vanajakshamma-
First Lady of the District.



Installation Officer
Ln A. M. GOVERDHAN,
Past District Governor,
Dist. 324-C



Dr. M. SANTHAPPA
Ph. D. (Lond) Ph. D. (Manch)
DIRECTOR CENTRAL LEATHAR
RESEARCH INSTITUTE, MADRAS
& FORMER VICE-CHANCELLOR OF
S. V. UNIVERSITY
CHIBF GUBST

THE DISTRICT 324 - D3 COMPRISES OF THE REVBNUE DISTRICT OF :
GUNTUR, PRAKASAM, NELLORB, CUDDAPAH, KURNOOL, ANANTHAPUR & BELLARY.
THERE ARE 58 CLUBS WITH 2474 MEMBERS 19 LEO CLUBS AND LIONESS CLUBS.

... లో కడుము 9? మంది అభ్యర్థులు

కావలి మునిసిపాలిటిలో 20 స్థానాలకు వాటిలో ... వేసిన 159 మందిలో 66 ... 93 ... మిగిలారు. వారు_

1-వ వార్డు

వీరెగ్గ ఆనంద ... గోపాల వెంకటేశ్వరరావు గొమ్మిశెట్టి ... మమ్మయ్య, ఫూమూరు రామచంద్రారెడ్డి షేక్ అలీ రజా

2

కేతిరెడ్డి మల్లికార్జునరెడ్డి కేతిరెడ్డి రామ ... రెడ్డి

(స్త్రీలు)

... నరసమ్మ ... చల్లా ... మ్మ

3

నెల్లూరు శేషావెంకటాద్రి ... వారి వెంకటసత్యనారాయణ, ... వెంకటసుబ్బారావు, ... శ్వరరావు

4

నేను తిరుపతి ... నవాబ్ ... ... కృష్ణప్రసాద్ ఎం. హుసేన్ ...

... బేగ్, ... శెట్టి రమేష్, గుర్రం వర ... సిరూరి ... రాజమ్మ

5

... శ్రీ షేక్ మస్తాన్, ... సాహెబ్

(హరిజనులు)

... బేగ్ ... కొండయ్య తిరుపాలు.

6

... శంకరరెడ్డి ... ... మాని ...

[హరిజనులు]

... హరి ... కుమ్మరగుంట ... సర్దార్ ...

7

... వి సుబ్బారావు, బెల్లంకొండ ... పూరిటి సత్యనారాయణ, షేక్ రహంతుల్లా

[స్త్రీలు]

... రెడ్డి దుర్గమ్మ బోగిరి సరోజని, ... సూరి శ్రీదేవి సింగారం వెంకట రమణమ్మ దేవూరి సిగ్గింతమ్మ.

మున్సిపల్ ఎన్నికలలో అభ్యర్థులకు

... అన్నిరకముల గుర్తులు తయారుగావున్నవి.

కరపత్రములు, ఓటర్ల స్లిప్పులు బ్యాడ్జీలు

... సంప్రదించండి: ఫోన్: 700

జ్యోతి ప్రింటర్సు

(... ఆఫీసు ..., నెల్లూరు



కావలి మునిసిపల్ 4వ వార్డు ఓటర్లకు విజ్ఞప్తి

... 4వ వార్డులో పోటీ చేయుచున్నాను. నేటి యువతరం ... అనుగుణంగా వార్డు అభివృద్ధికి కృషి చేయగలను.

మీ పవిత్రమైన ఓటును సింహం గుర్తుమీద

... అత్యధిక మెజారిటీతో ... ప్రార్థన.



మొహమ్మద్ ... హుమాయూన్ బేగ్ (బాబు ... మనుమడు)

8

వేమూరి ఉమాస్వామి ... సురర్శనబాబు మల్లెల రేవీర్, డి. రాజగోపాలరావు, ఏ. వెంకటేశ్వరరావు, డి. వి రాజశేఖరమూర్తి.

9

సయ్యద్ మహబూబ్, జి. కోదండ పాణి, టి. మస్తానయ్య, వనుపులేటి రామారావు, డాక్టర్ ఏజా. తిరుపాలు.

10

ఎందర్నివల్లి కోటేశ్వరరావు, దగ్గి శెట్టి మాలకొండయ్య, ఏ ఖాజా, మద్దిప్మాట్టేశ్వరరావు ... పాయిదాడా, పి. పాండురంగయ్య.

11

వల్లెలో యువ రంగరాజ, సమూది కోటయ్య, వనుపులేటి కోటయ్య, షేక్ మస్తాన్ షరీఫ్

12

షేక్ మీరాసాహెబ్, ఎం. మోహన రెడ్డి, ... సత్యనారాయణ ఎం. వెంకటేశ్వర్లుగా, పెద్దిశెట్టి వెంకయ్య, వరువరి సుబ్బరామయ్య, బెజవాడ నగేశ్వరరావు

[గిరిజనులు]

చలంచర్ల మస్తాన, వరం పెద వెంకయ్య, పాటకిర్తి రమణమ్మ, దేవాజయపళ్లికళ్ గండి కోట రంగయ్య, అకుం వరప్రసాదరావు

13

టి వెంకటశేషయ్య ఏ సుబ్బారావు బొందంకి మాలకొండయ్య, షేక్ ఖాదర్ మొహిద్దీన రంగినేని కృష్ణమూర్తి, ఈమని కొండయ్య, సయద్ అరుబ్ దాల్వీ సిహెచ్ ఈశ్వర్ విఠల్.

14

సైదా వెంకటయ్య సయ్యద్ సలీం

14 (గిరిజనులు)

కర్రెద్దుల ఆనందరావు, వరం పెద వెంకయ్య, పాటకిర్తి కోటయ్య, దేవాజయప్రకాశ్, ఎం. ఉదయ భాస్కర్, బి ప్రభాకరరావు.

నెల్లూరు అభ్యర్థులు

(7వ పేజీ తరువాయి)

పూరి అచ్చయ్య, రాయపోలు జోసఫ్, వంగపూడి వరిని హూరా.

17

అరిగెల రమణయ్య ఉద్దండి వెంకట సుబ్బయ్య, దాట్ల నరసింహారావు జాకం వెంకట సత్యనారాయణమూర్తి, కాంద్ర రమణయ్య, బది వెంకట మద్దుకృష్ణారెడ్డి మెట్టు సిద్దయ్య, రాపూరు బాబూరావు

18

అరిగెల అంబమ్మ అరిగెల కోదండ రామయ్య ఖుద్దూస్, గుంటూరు శ్రీనివాస రావు ముగమూరు శ్రీనివాసులరెడ్డి, దొర్ల సుశీలమ్మ, షేక్ అబ్దుల్ సత్తార్, సయ్యద్ అబ్దుల్ఖాదర్, సయ్యద్ అబ్దుల్ ఖాదర్.

19

కలసూరు చంద్రశేఖరరెడ్డి, కొచ్చి రంగనాయకులు, పులిం రత్నాకరరెడ్డి.

స్త్రీలు

పెనాక వనజీతమ్మ, బిజ్జా సుబ్బ లక్ష్మి.

20

కమతం నాగముని, పల్నాటి రామ చంద్రరెడ్డి, పలగుండ్ల మధుసూదనశాస్త్రి, భ్యారం మల్లిఖార్జున, మద్దాల వెంకటేశ్వరరావు, మావ్వరాం రామమూర్తి, వేదం జానకిరమణయ్య, వేదం సత్యనారాయణ.

21

అల్లంపాటి చినవెంకటసుబ్బయ్య, అకులు పురుషోత్తమరావు, అమంచర్ల శంకరనారాయణ, చేజర్ల వెంకురెడ్డి, పాల్తూరు రాధాకృష్ణాచారి, పుట్టా బలరామిరెడ్డి, షదూరు వెంకటేశ్వర్లు, బుసం గుంట నాగరాజాచారి, ముంగమూరి ఆదిశేషయ్య, పర్వేపల్లి మల్లిఖార్జునశర్మ

22

అక్కిరపాకం జనార్దన, గుమ్మడిపూడి వేణుగోపాలాచారి, తిరువలూరు శేషగిరి, దువ్వూరు శేషయ్య, మామిడాల రామచంద్రయ్య మోపురు రామచంద్రయ్య, ఆర్ హరిసింగ్ వేలూరు ఆదిశేషయ్య, వేలూరు పెంచల నరసింహం, సయ్యద్ మీరామొహిద్దీన్.

23

కోట సాయిగోపాల్, మహమ్మద్ అబ్దుల్ గపూర్, మహమ్మద్ మహబూబ్ బాషా, షేక్ అబ్దుల్ ఖుద్దూస్ సాహెబ్, షేక్ సర్దార్ అహమ్మద్, నందావిలాస సయ్యద్ అహమ్మదుల్లా హుసేని

24

కరిమం వెంకయ్య కోట నారాయణ స్వామి, గోపి మీరయ్య, ఏ సి, చాంద్బాషా ... దశరథరామయ్య తిరువత్తూరు అలిమన్య, నెల్లూరు చెంచయ్య తొంటి రామారావుసింగ్, మొగల్ మామం బేగ్, యరపల్లి శ్రీనివాసరావు. షేక్ అక్బర్ బాషా, సయ్యద్ సబ్జాన్ అలీ, సయ్యద్ మహబూబ్ బాషా, సవరాల చంద్రశేఖరబాబు

25

ఆర్. అర్జునసింగ్, వర్లకొండ ఆనందరావు, పరిటాల వెంకటాచలం, మద్దినవర రామయ్య, యల్లసిరి గంగయ్య, షేక్ బాబు, సూరం శంకరరెడ్డి

26

ఆనం ఆదిశేషారెడ్డి, శంకవమూర్ గోవిందరావు, గుమ్మడాల వెంకటరమణయ్య, దంరు పార్థసారథి, దని శెట్టి కృష్ణమూర్తి, నా శెట్టి చెంచురామయ్య, పాతాటి తేమ్ముల భాస్కరరావు పొను గోటి రమణారెడ్డి, వావా దశరథరామయ్య స్వయం పాకుం మురళీకృష్ణ స్వయం పాకుం రాధాకృష్ణమూర్తి.

27

ఆకవ సాంబయ్య, ఇంగిరాల అల్లప్ప, ఇంగిరాల విజయకుమార్, కమతం రాజా, గాజా శెట్టి చిన్నప్రకాశం, తేరే రాయప్ప దొరస్వామి వెంకటాచలం సకి సామ్యుయేల్, మల్లవు అల్లప్ప, మహమ్మద్ అబ్దుల్ఖాదర్, మీదూరి ఆరోగ్యస్వామి, మీదూరి రాజారావు, వాకాటి శశి జా.

28

నక్కా చెన్నకేశవులు, చల్లా రామ చంద్రారెడ్డి, పులి బలరామయ్య, మహమ్మద్ అబ్దుల్ సుభాన్ మహమ్మద్ ముస్తాక్ అహమ్మద్, పుచ్చూరు కృష్ణమాచార్యులు, షేక్ ఖాజాహుస్సేన, సయ్యద్ జిలా బాషా.

★

నెల్లూరు మున్సిపల్ ఎన్నికల్లో



11వ వార్డు రిజర్వుడు

స్థానానికి అభ్యర్థిగా

అందరికి అందుబాటైన యువకుడు

పాముల రమణయ్య B. Com., కు

మీ పవిత్రమైన ఓటువేసి గెలిపించ ప్రార్థన.

_కె వి. సుబ్బారెడ్డి ఎం. ఎల్. ఏ.

శ్రీమతి చేశెట్టి వనజాక్షమ్మ

మహిళా జూనియర్ కళాశాల

కోట - నెల్లూరు జిల్లా

కళాశాల 1-7-1981వ పునఃప్రారంభించబడినది. ఈ క్రింది గ్రూపులలో అడ్మిషన్లు కలవు

1) కామర్సు ఎకనమిక్సు సివిక్సు
2) హైజీన్ మరియు ఫిజికల్ సైన్సు.

వసతి కోరు విద్యార్థులు అప్లికేషన్లు కొంతై స్వత ... గల కవరుతో ప్రిన్సిపాలుగారి పేర దాఖలు చేసుకొనవచ్చును తిరిగి వేళలో దావన్న ... శ్రీ నల్లపరెడ్డి బాలక్రిష్ణారెడ్డి గవర్నమెంటు స్కూలులో పొందవచ్చును

కోట

ఇట్లు,

శ్రీ నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డి

(ప్రెసిడెంటు - కాలేజి కమిటి

జమీన్ రైతు

మునిసిపల్ ఎన్నికల అనుబంధం

పాతమొహాలు పది!

ఈ ఎన్నికలలో నెల్లూరులో పోటీచేస్తున్న 240 మంది అభ్యర్థులలో పాత మొహాలు వస్తున్నాయి. ఏ. వి. సుబ్బారెడ్డి, పుట్టా బలరామరెడ్డి, ఏ. రామ కోటయ్య, రొంతింశెట్టి కన్నయ్య, గండవరపు సేతురామరెడ్డి, చుండూరు వెంకటసుబ్బారెడ్డి, తేరె రామయ్య, వత్రి నరసింహులుశెట్టి, గె. చెర్ల సుబ్రహ్మణ్యం, ఖద్దూన్ బీరూ ఆ పదిమంది. ఇందులో యాభై శాతమైనా పాసవుతారా?

గోడలు ఖరాబు, వీధులు ముస్తాబు!

నెల్లూరులో మునిసిపల్ ఎన్నికల సంరంభం

నామినేషన్లు, ఉపసంహరణల అంకం పూర్తిగా ముగిసి పేరిచబడింది ఎలక్షన్ రంగం. ఏ ఎలక్షన్లలోనైనా ముఖ్యంగా మునిసిపల్ ఎన్నికలలో, మొదటిదెబ్బకు గురిఅయ్యేది పత్రింగా, శోభాయమానంగా సున్నంవేసుకున్న గోడలు. అభ్యర్థులందరూ ఓటర్లమనసుల ముందు వాటిమీద బడ్డారు. గత ఎన్నికల వివాదాలు మాసిపోలేదు; వ్యాపార ప్రకటనలతో సందులేదు; మునిసిపల్ అభ్యర్థులకు గోడల మీద చోటుదొరకకుండాపోయింది. అందువల్ల అభ్యర్థులకు ఖర్చు, శ్రమకూడా పెరిగింది. వాళ్లే పాతరాతల మీద సుద్దంగా సున్నంవేయించి, తమరాతలు వ్రాయించుకొంటున్నారు. ఆరాతలకూడా ఎర్రమట్టి బడగు నిరాపోదోకాదు; చిత్రవర్ణాలతో వినోదాలు చిత్రించుకొంటున్నారు. ఏవిదేశీ పరిశీలకులైనావచ్చి మనగోడలు చూస్తే ఒక థీసిస్ వ్రాసి, డాక్టరేట్ పొందుతారు.

గోడలు ఖరాబైనా, వీధులు ముస్తాబు కాబోతాయి. బ్యానర్లు, ఆర్చిలు, కటౌట్లు, తయారీలో వున్నాయి; అవి ఈవారంలో పుర వీధులను అలంకరించబోతాయి. ఇప్పుడు మాత్రం ప్రచారపు బృందాలతో కార్యాలయ పందిళ్ళతో, విద్యుదలంకరణలతో సందడిగా కళకళలాడుతున్నాయి వీధులు. సింబల్స్‌కు సంబంధించి మునిసిపల్ అభ్యర్థులకు ఒకవెసలుబాటు కలుగుతున్నది. మొన్న పంచాయతీ ఎన్నికలలో కేటాయించబడిన సింబల్స్ కొన్ని మునిసిపల్ ఎన్నికలకుకూడా కేటాయించబడ్డాయి. ఉదాహరణకు సైకిల్, త్రాసు, నంటివి పల్లెలకుపోయి ఆ సరుకంతా సేకరించి తెచ్చుకుంటున్నారు మునిసిపల్ అభ్యర్థులు. అవిసంగానైనా ఖర్చు కొంత కలిసివస్తుంది.

ఇక ఎలక్షన్ వాతావరణానికొస్తే, గత వారం వ్రాసినమాటే ఈవారమూ వ్రాయవలసి వస్తున్నది: గందరగోళంగానేవుంది పరిస్థితి. వర్గ కలాపాలాల సాధారణ సామూహిక పరిస్థితి అనవార్యంగా ప్రకారంలో వుండడం తప్పితే, అభ్యర్థుల వ్యక్తిగత అవకాశాలు స్పష్టం కాలేదు. ఇంకా పదిహేను రోజులుంది పోలింగు, పది రోజులు గడిస్తేగాని ఇంచుమించు అంచనాలకూడా అందుబాటుకావు.

స్వతంత్రుల కాక రంగంలో ఆరువర్గాలున్నాయి ఆనం, కూనం, బాబు, సి. సి ఎస్, ఫ్రంటు, బి జె పి. మొదటిరెండు వర్గాలు మొత్తంస్థానాలకుపోటీచేస్తున్నాయి. ఐతే ఒకటో వార్డులో కె వి సుబ్బారెడ్డి (కూనం) అభ్యర్థి చివరిక్షణంలో అంతులేకుండా విత్‌డ్రా చేసుకున్నాడట. అందువల్ల సుబ్బారెడ్డి మిగిలివున్న ఆర్గురిలో ఒకరిని దత్తస్వీకారం చేసుకోవలసి వుంది. కె. వి. ఆర్. బాబు (కె వి రమణారెడ్డి) 25 సీట్లకు, సి. సి. సుబ్బానాయుడు 22 స్థానాలకు, ఫ్రంటు 25 స్థానాలకు, బి జె పి. పది సీట్లకు అభ్యర్థులను నిలిపి వుంది.

అన్నిస్థానాలకు పోటీచేయుగం ప్రోత్సాహకులైన ఆనంవారికీ కొత్త రాష్ట్రస్తులైన కె. వి. సుబ్బారెడ్డికి మాత్రమే వుందని మొదటినుంచి అనుకుంటున్నదే. అయితే ప్రతివార్డులో పోటీ వీరిరువురి మధ్యనే వుంటుందనిచెప్పలేము. అభ్యర్థుల పరిచయాలు, పలుకుబడి, వ్యక్తిత్వం మీద ఆధారపడివుంటుంది. ఆనంవారు అనుభవపరులుకాబట్టి అభ్యర్థుల విగ్రహంలోనే జాగ్రత్తపడ్డారు. ఒక్కోవార్డులో ఒక్కరికిమించి అకాశం లేకతప్పించలేదు

- కొరవ III పేజీలో

నెల్లూరు మునిసిపాలిటీకి

9-8-81 తేది జరుగబోవు ఎన్నికలలో

3 వ వార్డు ఆనంవారి అభ్యర్థి

(ఇందిరా కాంగ్రెస్)

పాదర్తి ముత్యాలు గారికి





★

కుండ

గుర్తుపై మీ ఓటు ముద్ర వేసి

గెలిపించ ప్రార్థన



గూడూరు ఇంకా స్తబ్దుగానే వుంది!

ఉపాసకులుముందు ప్రశాంతంగా [illegible] తెలియకున్నాగానీ, గూడూరు [illegible] స్తబ్దుగానేవుంది. రెండువర్గాల [illegible] బలాన్ని ఉపాటికే ప్రదర్శించి [illegible] చాల్సింది, ఎక్కడవిన్నా ఎన్నికల ముచ్చట వినవస్తూ వుండాల్సింది. [illegible] ఉత్సాహం, ఆర్భాటం, ఆ హడా[illegible] ఆ దశలను [illegible] [illegible] ఎన్నికల వాతావరణం యింతవరకు పుంజుకోనేలేదు.

గూడూరు ఎన్నికలు

మొత్తం 17 వార్డుల్లోని 24 స్థానాలకూ జనార్దనరెడ్డి, శ్రీనివాసులు రెడ్డి వర్గాల తర[illegible]పున అభ్యర్థులు నిలబడ్డారు. పలానావారు పలానవర్గం [illegible] అందరికీ తెలుసు. ఐనా ఒక్క శ్రీనివాసులు రెడ్డి మాత్రం తన అభ్యర్థుల జాబితాను విడుదల చేశారు. 'మీ కోటా ఇదయ్యా' అంటూ ఓట్లు అర్థిస్తున్నారు. జనార్దనరెడ్డి పేరుమీదుగా అభ్యర్థులైతే నిలబడ్డారుగానీ, వార్ని తన అభ్యర్థులుగా జనార్దనరెడ్డి యింతవరకూ ప్రకటించలేదు.

ఇక ఈవారం ఎన్నికల వాతావరణంలో చెప్పుకోదగిన పెద్దమార్పు- శ్రీనివాసులు రెడ్డి వర్గానికి నాయకత్వం వహిస్తుండిన సిద్దారెడ్డి వెంకట్రామరెడ్డి నామినేషన్ ఉపసంహరించుకోవడం. ఈ ఆత్మ సన్యాసానికి కారణం ఏమైందీ స్పష్టంగా తెలియడంలేదుగానీ, బంధువుల సన్నిహితులనుంచి వత్తిడి వచ్చినట్లుంది. అది కేవలం పోటీనుంచి విరమించుకునేదాకే అయినట్టులేదు. శ్రీనివాసులు రెడ్డి వర్గానికి దూరం కావడంకూడా జరిగినట్లుంది. అందువల్లనే వెంకట్రామరెడ్డి యిప్పుడు మూడు వార్డుల్లో తన సొంత అభ్యర్థులను గెలిపించుకునే ప్రయత్నాల్లో నిమగ్నమైనట్లున్నారు.

వెంకట్రామరెడ్డి ఉపసంహరణం శ్రీనివాసులు రెడ్డికి దెబ్బే. ఐతే అది ఎంత దెబ్బ, దాని ప్రభావం వార్డులన్నిటిమీద, మొత్తం ఎన్నికల మీద ఎంతవరకు వుంటుంది, దాన్ని పూరించుకునే శక్తి శీనయ్యకు లేదా- అంటే అది వేరేవిషయం. అసలు వెంకట్రామరెడ్డి తన మూడు వార్డుల్లో ఎన్ని దక్కించుకోగలడన్నదికూడా పెద్దప్రశ్నగానేవుంది.

ఈసారి మరొకవిశేషం- ముఖాముఖి పోటీలు ఎక్కువకావడం. ఏడువార్డుల్లో ముఖాముఖి పోటీలు, ఐదు వార్డుల్లో ముక్కోణపుపోటీలు వున్నాయి. అన్నిటిలోనూ 8 వార్డులో ఆసక్తిదాయకంగా వుండేట్లుంది. ఆ వార్డులో జనార్దనరెడ్డి పక్షాన వాయుగుండ్ల సుబ్రహ్మణ్యంకు, శ్రీనివాసులు రెడ్డి అభ్యర్థి మాగుంట రంగారెడ్డికి మధ్య పోటీ తీవ్రంగావుండబోయేట్లు కనబడుతోంది.

జనార్దనరెడ్డి వర్గానికి చెందిన అభ్యర్థి పత్రి ఆదిశేషయ్య 4 వార్డులో జోగి మస్తానయ్యతో గట్టి పోటీనెదుర్కొంటున్నారు. శ్రీనివాసులు రెడ్డి చెందిన అభ్యర్థి పుచ్చలపల్లి పెంచలయ్య 6 వార్డులో ఎస్. వి. రమణయ్యతో ఢీకొంటున్నారు.

శ్రీనివాసులు రెడ్డి వర్గం తరఫున ఇద్దరు లాయర్లు-ఒకటవ వార్డులో వై. చలపతిరావు 2వ వార్డులో కట్టా సుబ్బారెడ్డి- పోటీచేస్తున్నారు. జ. రె. వర్గం తరఫున 1 వార్డులో కోడూరు శ్రీనివాసులురెడ్డి, 2 వార్డులో అబ్దుల్‌లతీఫ్ పోటీచేస్తున్నారు. రెండు వార్డుల్లోనూ పోటీ ఏవా నేనా అన్నట్టుండబోతుంది.

జ. రె. వర్గం తరఫున ఒక డాక్టర్, 14 వార్డులో డాక్టర్ సుదర్శన్ మోహన్ పోటీచేస్తున్నారు. ఈయనతో పోటీ చేస్తున్న శేసినేని ప్రభాకరనాయుడు శ్రీ. రె. జాబితాలో వున్నారు. ఐతే ఈయనకోసం సిద్దారెడ్డి వెంకట్రామరెడ్డి[illegible]చేస్తున్నాడట.

మొత్తంమీద యింకా ఎన్నికల కళ రాలేదు కొబట్టి ఇదమిత్థంగా చెప్పడమూ కష్టమైనపని ఐనా మేము యిరువర్గాలను సంప్రదించినప్పుడు [illegible]. మీకు నమ్మకంగా ఎన్నిస్థానాలు రాగలవనుకొంటున్నారు అని, ఇరువర్గాలవారూ తలపట్టుకుంటున్నారు. ఒక్కొక్క వార్డు తిరిగితే మొత్తంమీద ఇద్దరికీ ఏడెనిమిది స్థానాలు ఖచ్చితంగావచ్చే నమ్మకం వున్నట్టు; మరొక ఎనిమిదితొమ్మిది వార్డుల్లో ఎవరూ ఎటూచెప్పలేని పరిస్థితి వున్నట్టు అనిపించింది చూడాలిమరి! ★

BON VOYAGE



Mr. E. DAYAKARA REDDY, B. Sc., D. B. A.,
[S/o Balasubrahmanyam Reddy,
Nidigurti p. o. Gudur T. q.
(LAKSHMI INTERNATIONAL)
Mineral Exporters - Madras,
Left for Japan, Singapore, Malaysia, Bangkok, Phillippines by Air on 23-7-1981 on Business Tour.
WE WISH HIM ALL SUCCESS
—Members of family & Friends.



నెల్లూరు మున్సిపలు ఎన్నికలలో
8వ వార్డు గిరిజన సీటుకు
ఇందిరా కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేస్తున్నాను
ఇందిరాగాంధీ 20 సూత్రముల ఆర్థిక సహాయము క్రింద
నేను డాక్టర్ చదివాను. ఇతర వర్గాలను [illegible] లేకుండా
సేవచేయాలనే సంకల్పంతో పోటీచేస్తున్నాను.
8వ వార్డులో మీ విజయ్య ఓటును
ఒంటె గుర్తుమీద వేసి
గెలిపించ ప్రార్థన
-డాక్టర్ కె. శ్రీనివాసులు MBBS

గూడూరు పోటీలో 92 మంది అభ్యర్థులు

గూడూరులో మొత్తం 224 నామినేషన్లు పడ్డాయి. వాటిలో 68 మంది ఉపసంహరించుకొన్నారు. వరొక 64 మంది ఒకే వ్యక్తి రెండుమూడు నామినేషన్లువేశారట. అవికూడాపోగా, ఇప్పుడు నికరంగా తేలిన అభ్యర్థులసంఖ్య 92. వారిజాబితా ఇదీ.

1 వ వార్డు

కోడూరు శ్రీనివాసులురెడ్డి యరగడి పాటి చలపతిరావు

గిరిజనులు

ఈగా లక్ష్మయ్య, తిరుమలశెట్టి పోలయ్య.

2

కట్టా సుబ్బారెడ్డి, దేగపూడి రామచంద్రారెడ్డి, షేక్ మస్తాన్ సా, షేక్ అబ్దుల్ లతీఫ్

హరిజనులు

గడితోటి శివయ్య, పొంగులూరి చిన్నయ్య, వగ్గం పోలయ్య

3

యల్లసిరి గోపాలరెడ్డి కర్ల మనోరత్నం, మూలం వెంకటరామయ్య.

స్త్రీలు

నంబెద్దు జయమ్మ, దోపవర్తి నారాయణమ్మ.

4

అబ్దుల్‌వాహబ్ [illegible] ప్రభాకరరావు షేక్ రమణయ్య పొత్తూరు వెంకటరామయ్య, ఏ. వి. రామానుజం.

హరిజనులు

జోగి మస్తానయ్య, పత్రి ఆదిశేషయ్య.

5

అంపాక వెంకటరమణయ్య, వట్నం అతీక్ ఖాన్, సయ్యద్ గౌస్ మొహిద్దీన్ సోమరాజుపల్లి వెంకటరమణయ్య.

హరిజనులు

ఆలూరు సుబ్బయ్య, కట్టు ఉదయకుమార్, పిండి భాస్కరరావు, పుచ్చలపల్లి పెంచలయ్య. మాతంగి శ్యామసుందరరాజా, మల్లెల వీరాస్వామి

6

మహమ్మద్ గౌస్ మొహిద్దీన్, వేలూరు వరదారెడ్డి

(గిరిజనులు)

అపుల వెంకటశేషయ్య, చదమల రమణయ్య.

7

కోడూరు సుదరరామిరెడ్డి [illegible] కోట సుబ్రహ్మణ్యమిరెడ్డి, మనుబోలు రధాకృష్ణారెడ్డి, షేక్ రషీద్.

8

అపుల కొండయ్య, తూపిలి శ్రీనివాసులు.

9

తంపూలి రఘురామిరెడ్డి, మాగుంట రంగారెడ్డి, వాయుగుండ్ల సుబ్రహ్మణ్యం శెట్టి.

10

నట్లం రహంతుల్లాఖాన్, మద్దిరాల రామచంద్రరావు వాకాటి రఘురామిరెడ్డి, షేక్ ఖాసీమ్

11

గూడూరు రమణయ్య చేవిచిన సుబ్బమ్మ పోలిపాటి మస్తానయ్య, షేక్ గౌస్‌బాషా, షేక్ హబీబ్‌బాషా,

12

అల్లూరు పెంచలయ్య ఎ బేటి చంద్రయ్య, కటికేటి రమణయ్య, కల్లూరు పాపయ్య, కల్లు వెంకటసుబ్బయ్య, చింతల వెంకట రామయ్య దుంపల వెంకటకృష్ణయ్య, పక్కా పెంచలయ్య, మద్యం జేమదాసు మల్లెంపాగేశ్వరరావు కె సిద్ధేశ్వరరావు

13

కమ్మిటి వెంకటసుబ్బయ్య, కోసూరు వెంకటస్వామి, తిరుమలచక్రపాణి, వమపులేటి ప్రభాకర్, రామలక్ష్మి నరసింహం, వెంపలూరు వెంకటరమణయ్య

14

శేసినేని ప్రభాకర్‌నాయుడు, సుందరరాజ మోహన్.

15

గుమ్మడి వెంకటసుబ్బయ్య, జమ్మి నారాయణ, మదనమేటి వెంకటరమణయ్య

16


పల్లా రమణయ్య, తల్లా రమణయ్య, వనం సామ్యూల్, బత్తెం వెంకమాబ్బ యనమాల వల్లయ్య, రేపూరి క్రిస్టదాసు, వెర్రి రఘురామయ్య, చవిరి శ్రీనివాసులు.

17

తెల్లా మా[illegible] పు హరిబ్రహ్మయ్య, [illegible] సుబ్రహ్మణ్యం, పల్లపోలు శేషారెడ్డి.

స్త్రీలు

అల్లా మల్లపరెడ్డి, దేశనారాయణమ్మ, పల్లపునేని కమలాదేవి. ★



ప్రజాసేవతో పదవికి సార్థకత
దేశాభ్యుదయ కార్యకర్త
మన్నేపల్లి
రాఘవయ్య
నెల్లూరు మునిసిపాలిటి 8వ వార్డుకు
పోటీ చేస్తున్నారు.
త్రాసు గుర్తుపై
మీ పవిత్రమైన ఓటువేసి గెలిపించ ప్రార్థన.
—8వ వార్డు ఓటర్లు

ప్రధాన వర్గాలు రెండే- ఆనం, కూనం!

(మొదటి పేజీ తరువాయి)

అడగడానికి ఆ సాహసం కల్గించలేదు. తాము తగినవాడనుకున్న అభ్యర్థి పేరు అతరువ ప్రకటించారు. అందువల్ల అభ్యర్థుల విషయంలో వారు చిక్కులు ఎదుర్కోలేదు. అది వారికి మొదటి అనుకూలతగా భావించవచ్చు. కె. వి. సుబ్బారెడ్డి విషయం అట్లాకాదు. మొగమాట స్వభావము; అనిర్ణయపై జరి; రెండవవారి వలెనో, సంప్రతింపులు, ఆలోచనలేకుండా నిర్ణయాలన్నింటా తానొక్కడే నెత్తినేసుకోవడంవల్ల కె. వి. సుబ్బారెడ్డి అభ్యర్థుల విషయంలో కొంత గందరగోళాన్ని ఎదుర్కోవలసి వచ్చింది, నిందలు, విమర్శలకు గురికావలసివచ్చింది. ఆ అననుకూలత ఆయనకు చివరివరకువుండనేవుంటుందేమో ననిపిస్తుంది.

కె. వి. రమణారెడ్డి వర్గాన్ని మనం రాజువర్గం అంటున్నాము. కాని వాళ్ళు మాత్రం మంత్రివర్గీయులమని ప్రకటించుకొంటున్నారు, ప్రచారం చేసుకొంటున్నారు. అందువల్ల దీన్ని మనంకూడా జనార్ధనరెడ్డి వర్గంగానే పరిగణిద్దామా! మేము గమనించగలిగినంతవరకు ఊహించగలిగినంతవరకు ఈ ఎన్నికల మీద ఆయనకు అంత ఆసక్తిలేదు. కాని తాము దగ్గరతీసినవారు ఎన్నికలలో దిగారు కాబట్టి, వారిని, వారి అనుబంధాన్నికాదనలేకపోవచ్చు. మాజీమంత్రిత్వం తనపేరు రంగంలోకి వచ్చినప్పుడు జనార్ధనరెడ్డి పూర్తిగాదిగి, కట్టుదిట్టంగా వర్గాన్ని నడిపివుండాలి, పోటీపెట్టివుండాలి, గట్టిగా పోరాడివుండాలి, లేదా ఎన్నికలతో తమకు ఎటువంటి సంబంధములేదనిపించుకొని వుండాలి. ఇటు ఇటుకాకుండా వున్నందువల్ల పరిణామాలింగావచ్చే [illegible] అపకీర్తిప్రదా ఆయనకు [illegible] తీరుతాయి. అది రాజకీయంగా ఆయనకు లాభమా?

టవునులో జనార్దనరెడ్డి వర్గీయులనుకోబడుతుండిన పుట్టాలంరామరెడ్డి, గుండి వెంకటసుబ్బారెడ్డిగారలు ఆనం అనుయాయులే అయ్యారు; అంటే ఆనంవర్గ అభ్యర్థులయ్యారన్నమాట. అంతేగాదు. ఈవర్గంలో ముఖ్యుడుగా వ్యవహరిస్తువుండిన మాజీ [illegible]ప్రసాద్, [illegible] కూడా ముఖం తిప్పేశారు. వాళ్ళేకాదు. రాజశింహాకూడా రంగంలోలేరు. వీరంతా వ్యతిరేకులయ్యారనికాదు; ఎన్నికలలో భాగస్వాములు కాలేకపోయారని మా భావం. ఆఖరుకు మిగిలింది వాళ్ళు, సి.వి. శేషారెడ్డి, ఆదిమూర్తి-ఈ ముగ్గురే.

సి. వి. సుబ్బారాయుడుగారికి టవునులో ప్రత్యేకంగా ఒకవర్గమంటూలేదు, కొందరిచేత నామినేషన్లు వేయించివుండాలి, నామినేషన్లువేసినవారిలో కొందరిని స్వీకరించివుండాలి. అంతే. ఈవర్గం ప్రభావం ఎక్కడా కనపడదు.

ఆనం, కూనం తర్వాత చెప్పుకోదగిన వర్గం ప్రింటు, ఉభయకమ్యూనిస్టుపార్టీలు జనత. లోక్‌దళ్‌లు చేరినవర్గం ఇది. జనత, దానితోన లోక్‌దళ్ సంగతి ఎట్లున్నా, కమ్యూనిస్టుపార్టీలకు టవునులో కొంతబలంవుంది. ప్రింటులో గెలిచేవారుంటే, వారు ఉభయకమ్యూనిస్టుపార్టీలకుచెందినవారే అవుతారు. ఐదవవార్డు అభ్యర్థి శ్రీ గంధవరపు సేతురామరెడ్డి, 20-వ వార్డు అభ్యర్థి డాక్టర్ మధుసూదన రావుగారలు ప్రతిటీయులుగానో పరిగణింపబడతారో లేదో తెలియదు. వారి అనుబంధంమాత్రం నిజది తోనే.

బి. జె. పి. కి కూడా కొంతపలుకుబడివుంది; వ్యక్తులుగాకాదు, పార్టీగా నే బలంవుంది. కాని అది గెలుపుకు దోహదమిచ్చేదా కాదా అనేసందేహం లేకపోలేదు.

ఇవీ వర్గాలసంగతి. గుర్తులవిషయానికొస్తే ఆనంవారే ముందు మిగిలారు. మొత్తంగా తమ అభ్యర్థులందరికీ ఒకే గుర్తు సంపాదించుకోగలిగారు, ముగ్గుర్ని మినహా, వాళ్ళ అభ్యర్థులందరికీ 'త్రాసే' కేటాయింపైంది. పార్టీకాకుండా ఒకవర్గానికి ఒకేగుర్తు రావడమనేది పెద్ద విశేషమే. తక్కినవర్గాల గుర్తుల కలగూరగంప.

ఛేర్మెన్ అభ్యర్థి ఏ వర్గానికి ఎవరనే ప్రశ్నవుంది. కె. వి. సుబ్బారెడ్డి మాత్రం తన అభ్యర్థి శ్రీ ఎన్. మాలకొండయ్య అని వెల్లడించారు. ఆనంవాళ్ళుకాని, మరెవరు కాని రహస్యంగా వుంచారు. ఈ విషయంలో ఆనంవాళ్ళు గుట్టుగా వుండడం కూడా ఒక ఎత్తుగడగానేవుంటుంది, ఏ వర్గీయుడు గెలిచినా తమవాణ్ణిగా చేసుకోవచ్చుననే ధీమాయే వారి మౌనానికి కారణంగా వుండవచ్చు. మూడువార్డులలో 16 మంది గిరిజనులు పోటీచేస్తుంటే, అందులో ముగ్గురుమాత్రమే విద్యావంతులు, అంటే పట్టభద్రులు, ఎన్. మాలకొండయ్య రిటైర్డ్ డిప్యూటీకలెక్టరు. ఆయన 3వ వార్డు గిరిజన రిజర్వుడు స్థానంలోను, 14వ వార్డు జనరల్ స్థానంలో కూడా పోటీచేస్తున్నాడు. జనరల్ సీటులో పోటీచేయగలిగిన ఆయన ఆత్మవిశ్వాసానికి నిజంగా జేజేలు చెప్పాలి. కె. రాజయ్యఅని 12వ వార్డులో వున్నాడు. అతనూ బి. ఏ. పట్టం వున్నవాడట. 8 వ వార్డు అభ్యర్థులలో ఒకరైన కాళహస్తి శ్రీనివాసులు ఎం. బి., బి. ఎస్. డాక్టరు, అవివాహిత యువకుడు. గిరిజన అభ్యర్థుల్లో పట్టభద్రులు వీళ్ళు ముగ్గురే.

ఎన్నికలలో ఎన్నో చిత్రవిచిత్రాలు; విపరీత విడ్డూరాలు జరుగుతుంటాయి. దైవలీలంవలె, ఓటర్లపైనకూడా దురూహ్యంగా వుంటుంది. మీరేమైనా అనుకోండి, మమ్మలను ఒకభయసందేహం పీకిస్తున్నది. కొంపదీసి చదువుకున్నవాళ్ళు కావగ్రస్తులై: పొతుగు సంతకంవాళ్ళో, ఓకాపీదారులో చివరకు ఛేర్మెన్ సింహాసనాన్ని అలంకరించరుగదా అనేది ఆ భయము, సందేహం: అట్లా జరగకూడదని మా దృఢాకాంక్ష.

వార్డులవారీ సమీక్ష వచ్చేవారం చేసుకుందాం. ఈవారం వాతావరణాన్నిబట్టి ఏ వర్గానికీ పూర్తిమెజారిటీ రాకపోవచ్చునని పరిశీలకుల అభిప్రాయం. పాతిక సీట్లు మొకటి రెండువర్గాలకు రావచ్చునని, తక్కిన మూడువర్గాలు మిగిలినసీట్లు పంచుకోవచ్చునని వారి అంచనా. చివరి రోజువరకు ఏదీ బల్లగుద్ది చెప్పలేముగదా!

★

శ్రీ వెంకటేశ్వరా
యాత్రా స్పెషల్
సర్వీస్
21-38 బాలాజీనగర్-నెల్లూరు-2
ఫోన్ పి. పి. 387, 285
ఆఫీసు : శ్రీ కన్యకాపరమేశ్వరవీధి
స్టోన్‌హవున్‌పేట-నెల్లూరు. 2
12 రోజులు 28 క్షేత్రములు
డీలక్స్ బస్సు బయలుదేరు తేది
19—8—81
ఉదయం టిఫిన్ కాఫీ 2 పూటల
భోజనముతో
1 కి రూ. 360—00
మంత్రాలయ, హంపి, గోవా, గోకర్ణం, ఉడిపి, ధర్మస్థల శృంగేరి మొ॥ క్షేత్రంలు
టిక్కెట్ 1 కి రూ. 100-00
అడ్వాన్సు చెల్లించి రిజర్వు
చేసుకొనవలెను.
ప్రొప్రయిటర్ :
నామా వెంకటసుబ్బయ్య.



యువకుడు
విద్యావంతుడు
వినయశీలి
సంస్కారవంతుడు
వి. కోటారెడ్డి యం. ఎ.
నెల్లూరు మునిసిపాలిటీ
8 వార్డుకు పోటీచేస్తున్నాడు
సైకిలు గుర్తుపై
తమ ఓటు ముద్రవేసి గెలిపించ ప్రార్థన.
-కె. వి. సుబ్బారెడ్డి యం. యల్. ఏ.



కోటారెడ్డి కౌన్సిలుకు రాదగిన వ్యక్తి-
కౌన్సిల్ కే రాణింపు తెచ్చే అభ్యర్థి!



15 సంవత్సరాలుగా నెల్లూరుజిల్లా లారీ యజమానుల సంఘం అధ్యక్షుడుగా, నాలుగేళ్ళుగా రాష్ట్ర లారీ యజమానుల సంఘం అధ్యక్షుడుగా, నిస్వార్థంగా, నిరుపమానంగా సేవచేస్తున్న ఉత్సాహి, కార్యదీక్షాపరుడు, ప్రజాహితుడు.



ఇందిరా కాంగ్రెస్ కార్యకర్త

బి. కృష్ణారెడ్డి (B.K.R.)

నెల్లూరు మునిసిపల్ ఎన్నికల్లో

6 వ వార్డు అభ్యర్థిగా పోటీచేస్తున్నాడు

ఆయనకు

సైకిలు గుర్తు మీద

మీ ఓటు ముద్రవేసి,

ఆఖండ విజయం చేకూర్చి

6 వ వార్డు ప్రజలకు సేవచేసే అవకాశము

కలుగచేయప్రార్థన.

-కె. వి. సుబ్బారెడ్డి మం. ఆల. ని.







నెల్లూరు మునిసిపల్ ఎన్నికలలో

19 వ వార్డు

అభ్యర్థులుగా పోటీచేస్తున్న



శ్రీ పులివీ రత్నాకర రెడ్డి

శ్రీమతి పెనాక నవనీతమ్మ గార్లకు

మీ పవిత్రమైన ఓటును



త్రాసు

గుర్తుపై వేసి గెల్పించప్రార్థన.

వీరిద్దరి విజయం- సామాన్యులకు తిరుగులేని జయం!

కావలిలో పైప్రమేయాలు లేవు-
స్థానిక వర్గ రాజకీయాలే!

కావలి మునిసిపల్ ఎన్ని[illegible]లాల కీ మాగా [illegible] వెర్నాగా [illegible]న్నాయి, ఇప్పుడేదా [illegible]మినేషన్ల ఘట్టం ముగిని వీ. గుర్తుల కేటాయింపు జరిగింది. గోదాలు [illegible] పెట్టుం[illegible] మొదలయింది! ఇక వాలగుకోవా[illegible] గడపడే వాతావరణం వేడెక్కి హుషారునివ్వడం.

యానాది రెడ్డి వర్గం (యా. రె.) అయ్యపరెడ్డి వర్గం (అ. రె.) ఒకదాని కొకటి విహత్రి[illegible] నిరోవట్లు తలపడు తున్నాయి. [illegible] అభ్యర్థులను నిలబెట్ట డంలోకూడా [illegible]గ్గాలా పరిశూకంలో ఉన్నాయి. మొత్తం [illegible] ఇరవై స్థానాలలో యా. రె. వర్గం 16 స్థానాలకు నిలబెడితే, అ. రె. వర్గం కూడా 16 స్థానాలకే [illegible] బెట్టింది. పోతే బి. జె. పి వారు దాదాపు 10 స్థానాల్లో తమ అభ్యర్థులను పెట్టారు. [illegible]తే వాళ్ళు సొ. తలలాన్ని వమ్మకొని గోదాలో [illegible]గిట్టు కనబడరు. వాళ్ళలో చాలా[illegible]ందిని అ. రె. వర్గం బలవరు స్తూంది. అంటే రేపు తిప్పిరాటీ వాళ్ళలో ఎవరైనా గె[illegible]స్తే గెలిస్తే, వాళ్ళు అ. రె. వర్గానికి తమ మద్దతు యిస్తామని ఇప్పుడే రూఢిగా చెప్పుచున్నవమాట.

టౌవంతట్ని ఆకర్షిస్తున్నది, పోను పోను యింకా రక్తికట్టబోయేది రెండో వార్డు. ఇద్దరే అభ్యర్థులు; యిద్దరూ హేమా హేమీలా. అ. రె. వర్గం తరపున కేతిరెడ్డి మల్లికార్జునరెడ్డి, యా. రె. వర్గం తరపున కేతిరెడ్డి రామారావుపరెడ్డి - ముఖాముఖి, ముష్టాముష్టిగా తలపడుతున్నారు. ఇద్దరూ రవవతులు, బలవంతులు, పలుకుబడి వద్దుడంగలిగినవారు. ఇద్దరికీ ఇది ప్రతిష్టా సమస్యే! కాబట్టే పోటాపోటిగా రసకొట్టి నాటకం రక్తికట్టబోయేట్లుంది. మరి కవశే మపుకు దక్కేది వెండితెరమీద చూసి ఆనం దించాల్సిందే!

14 వ వార్డులో కూడా రెం[illegible]డ్గాలు ముఖాముఖి [illegible]టున్నాలా. [illegible] తరపున సైదా పె[illegible]టయ్య. యా. రె. తరపున వమ్మూట్ పరిం [illegible] పోటీచే [illegible] ఎం. ఎల్. ఏ మాదవవా[illegible] తరపున ఏక్ అభ్యర్థి. [illegible] రేషయ్య 18 వార్డులో పోటీచేస్తున్నారు.

ఇక చేర్మెన్ అభ్యర్థులలోకి వస్తే, చివరంగా మగ్గురు [illegible] పడుతున్నారు. యూరె వర్గం [illegible] వర ప్రసాదరావు అ. రె. వర్గం [illegible] రెడ్డుల ఆనందరావు బి. జె. పి. [illegible] పెదవెంకయ్య. వీరిలో ఎవరెవరు గెస్తారో చూడాలి. [illegible] పాదరావు, పెదవెంకయ్య 12 వార్డులో పోటీచేస్తున్నారు. పారిజాతకాలువార్డు [illegible] [illegible]దో పేదో తేలిపోతాయి. ఇక ఆనంద రావు. ఈయన 14వ వార్డులో పోటీచేస్తు న్నారు. ఓట్లు అడగడంలో ఈయన ఒక కొత్తపద్ధతి అనుసరిస్తున్నాడని అంటు న్నారు. మాకు ఓటువేస్తే వెయ్యండి లేక పోతే మీ భరతం పడ్తామని ఓటర్లను దబా యిస్తున్నాడట. ఈయన [illegible] కర్రెద్దుల ఐయుపాల్ బహు ప్రసిద్ధుడు. ఆయన సతీమణి దుర్గమ్మ 7 వార్డులో పోటీ చేస్తూందట. ఆమె ప్రచారంకూడా యింతసైనుగా నే సాగుతూందట. మరి వీరికి ఈ రకంగానేవేకూడా [illegible] ఏకి ఓటర్లు అవకాశం [illegible] మో చూడాలి.

మొత్తమ్మీద కావలిఎన్నికల్లో కొట్టొచ్చే వట్టు కనబడే ప్రత్యేకత, సైవారి వంకు [illegible]క్క. [illegible]మూలేల రా స్థా[illegible] రాజకీయవర్గాలమధ్య పోటాపోటీగా ఎన్నిక [illegible] [illegible]గరెడ్డి అభ్యర్థులుగాని మరెవరో అభ్యర్థులుగాని పేరు పెట్టి [illegible]ంచా, తమలోతామే స్వేచ్ఛగా తమ బలాబలాలనే పరీక్షకు పెడ్తున్నా రూద్దాం ఏమవుతుందో.

*

గూడూరు పురపాలక సంఘ

ఓటరు మహాశయులకు

★★★ విజ్ఞప్తి ★★★

9-8-81 తేది ఆదివారం జరుగనున్న పురపాలక సంఘ ఎన్నికలలో మీ పవిత్రమైన ఓట్లను ఈ క్రింది అభ్యర్థులకు వేసి వారి అఖండ విజయమునకు తోడ్పడ ప్రార్థన.

	అభ్యర్థులు	ఎన్నికల గుర్తు
1-వ వార్డు	శ్రీ వై. చలపతిరావు B Com B L	సింహం
	శ్రీ తిరుమంశెట్టి పోలయ్య (గిరిజన రిజర్వుడు)	సింహం
2-వ ..	శ్రీ కట్టా సుబ్బారెడ్డి బి. ఎస్‌సి., బి. ఎల్.	సైకిల్
	శ్రీ మగ్గం పోలయ్య (హరిజన రిజర్వుడు)	సైకిలు
3 వ ..	శ్రీ మూలం వెంకట్రామయ్య	సైకిలు
	శ్రీమతి ఒంటెద్దు జయమ్మ స్త్రీ	సైకిలు
4-వ ..	శ్రీ అన్నంగి ప్రభాకరరావు	సింహం
	శ్రీ జోగి మస్తానయ్య (హరిజన రిజర్వుడు)	సింహం
5-వ ..	శ్రీ ఎస్. వి. రమణయ్య	సింహం
	శ్రీ పుచ్చలపల్లి పెంచలయ్య (హరిజనరిజర్వుడు)	సింహం
6-వ ..	శ్రీ వి. వరదారెడ్డి	సింహం
	శ్రీ అవుల శేషయ్య (గిరిజన రిజర్వుడు)	సింహం
7 వ ..	శ్రీ కోతూరు సుందరరామిరెడ్డి	సైకిలు
8-వ ..	శ్రీ అవుల కొండయ్య	సైకిలు
9-వ ..	శ్రీ మాగుంట రంగారెడ్డి	సింహం
10-వ ..	శ్రీ వాకాటి రమణారెడ్డి	సింహం
11-వ ..	శ్రీ షేక్ గౌస్‌బాషా	సింహం
12 వ ..	శ్రీ మన్నెం జేసుదాసు	రైలుఇంజను
13-వ ..	శ్రీ కమ్మిటి వెంకటసుబ్బయ్య	సైకిలు
14-వ ..	శ్రీ కేసినేని ప్రభాకరనాయుడు	సైకిలు
15-వ ..	శ్రీ గుమ్మడి వెంకటసుబ్బయ్య	సైకిలు
16-వ ..	శ్రీ వెల్లా రఘురామయ్య	ట్రాక్టరు
17-వ ..	శ్రీ దాశ్య సూర్యప్రకాశరావు	సైకిలు
	శ్రీమతి దేగా నాగభూషణమ్మ స్త్రీ	సైకిలు

ఇట్లు
మీ కోట శీనయ్య
(నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి)




నెల్లూరు మునిసిపల్ ఎన్నికల్లో
21 వ వార్డు అభ్యర్థి
అఖిలభారత అన్నా డి. యం. కె. కన్వీనర్
శ్రీ పి. వెంకటేశ్వర్లుగారికి



"పడవ"
గుర్తుపై
మీ ఓటుముద్ర వేసి
గెలిపించ ప్రార్థన



-21వ వార్డు ఓటర్లు



నెల్లూరు 7వ వార్డు
ఓటరు మహాశయులకు విజ్ఞప్తి
9-8-81 తేది జరుగబోవు నెల్లూరు మునిసిపల్ ఎన్నికలలో 7వ వార్డు అభ్యర్థిగా పోటీచేస్తున్న

డి. ఎస్. ప్రకాశరావుగారికి



పడవ
గుర్తుపై
మీ ఓటు ముద్ర వేసి గెలిపించ ప్రార్థన.

7వ వార్డు ప్రాంతం: నవాబుపేట పోలీసులైను, నవాబుపేట రోడ్డు విజయగోపాలపురం. హరిజన పాలెం. [illegible] చింతారెడ్డిపాలెం [illegible]

Space Donated by K Padmanabhaiah B A B L, Advocate



నెల్లూరు మునిసిపల్ ఓటర్లకు

కె. వి. సుబ్బారెడ్డి ఎం. ఎల్. ఏ.

విజ్ఞప్తి

దశాబ్దం తరువాత మునిసిపల్ ఎన్నికలు జరుగబోతున్నాయి. వినతినాభివృద్ధి చెందుతున్న నెల్లూరు నగరానికి సకల సౌకర్యాలు కల్పించవలసిన బాధ్యత అధికారులనుండి సామాన్య పేదవారంతా కోరుతున్నది. ఈ తరుణంలో అన్నిరంగాలలో ముందుకు వస్తున్న యువతరం ఈ ఎన్నికల్లో పోటీ చేయడానికి నగర సేవాభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనడానికికూడా ముందుకు రావడం సంతోషించదగ్గ విషయం.

మూడు సంవత్సరాల క్రితం నన్ను నగర పాలనసభ్యునిగా పెద్ద మెజారిటీతో గెలిపించి నగర సేవాభాగ్యాన్ని నా భుజస్కంధాలపై వుంచారు. నేను నా శక్తిమేరకు ఆపేక్షిత అక్కర్యాలకు ఎంతో దూరంగావుంటూ నిష్కల్మష హృదయంతో పార్టీల భేదం, ధనిక, పేద కార్మిక కారతమ్యం లేకుండా సేవాభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొని అధికార మదాంధత కిల్లిన వ్యక్తిగా కాక ఒక కార్యకర్తగా వ్యవహరించానని ఆత్మసాక్షిగా నేను మనవి చేసుకుంటున్నాను.

ముఖ్యంగా ఎంతోకాలంనుండి విస్మరింపబడిన బలహీన వర్గాల ప్రజలు నివసించే ప్రాంతాలకు మంచినీరు విద్యుత్ సౌకర్యాలు వివేశన స్థలాలకు పట్టాలు యిప్పించడంలో నేను నా అనుచర కార్యకర్తలు చేపట్టిన కార్యక్రమాలను యీ తరుణంలో ప్రజలు మరిచిపోలేరని, వాటిని దృష్టిలో వుంచుకొని ఈ ఎన్నికలో నాకు యింకమా సాయపడతారని విశ్వసిస్తున్నాను.

ఇందిరా కాంగ్రెస్ 20 సూత్రాల నియమావళి ఆచరణ కార్యక్రమాలలో నేను, నా అనుచరులు పూర్తి భాగస్వాములం అవుతామని ప్రమాణంచేస్తూ, ఈ మునిసిపల్ ఎన్నికల్లో నేను బలపరచే యువకులు, కార్యదక్షులు, సామాజిక సేవాతత్పరులైన అభ్యర్థులకు మీ సాయం అందజేసి మీ ఓట్లను వారివారి ఎన్నికం గుర్తుపై వేసి గెలిపించాల్సిందని విజ్ఞప్తి చేస్తున్నాము.

పోలింగ్ 9-8-1981 తేది

వార్డు	పేరు	చిహ్నం
2.	మిట్టా చంద్రశేఖర్	ట్రాక్టరు
	శ్రీరామ మాలకొండయ్య (రిజర్వుడు)	,,
3.	కొత్త బాలవీరయ్య	పిచ్చుక
4.	నలుమోలు వెంకటరాఘవయ్య	,,
	నిడవలపాటి సుబ్బలక్ష్మి (రిజర్వుడు)	,,
5.	బిర్లానూరు శంకరయ్య	సైకిలు
6.	బద్వేలి కృష్ణారెడ్డి	,,
7.	పోపూరెట్టి చినవెంకటసుబ్బయ్య	పిచ్చుక
8.	వేమిరెడ్డి కోటారెడ్డి	సైకిలు
	తిరుపిధి రమణయ్య (రిజర్వుడు)	ఏనుగు
9.	చెమ్మారెడ్డి వరదారెడ్డి	పిచ్చుక
10.	మద్దినేని వెంకటనాయుడు	,,
	రావుల సుందరరావు (రిజర్వుడు)	,,
11.	పాముల రమణయ్య (రిజర్వుడు)	,,
12.	వాకాటి భాస్కరరెడ్డి	కుండ
	పి. పెదగంగయ్య (రిజర్వుడు)	,,
13.	తంజావూరు రమణయ్య	ట్రాసు
14.	శ్రీరాము మాలకొండయ్య	ఏనుగు
15.	బండి ఇమాన్యుయేల్	పడవ
16.	గూడూరు భాస్కరరామిరెడ్డి	పిచ్చుక
	రాచపూడి అచ్చయ్య (రిజర్వుడు)	స్వస్తిక్
17.	బలకం వెంకట సత్యనారాయణ	పిచ్చుక
18.	షేక్ అబ్దుల్ సత్తార్	,,
19.	కలవకూరు చంద్రశేఖరరెడ్డి	సైకిలు
	డాక్టరు సుబ్బులక్ష్మి (రిజర్వుడు)	,,
20.	ముప్పరాల రామమూర్తి	,,
21.	సర్వేపల్లి మల్లికార్జునశర్మ	స్వస్తిక్
22.	వేలూరు వెంచలనరసింహం	పిచ్చుక
23.	షేక్ అబ్దుల్ ఖుద్దూస్‌సాహెబ్	పులి
24.	పొందిలి రామారావుగింగ్	ట్రాక్టర్
25.	సూరం శంకరరెడ్డి	పిచ్చుక
26.	గుమ్మిడాల వెంకటరమణయ్య	,,
27.	మీదూరి ఆరోగ్యస్వామి	స్వస్తిక్
28.	మహమ్మద్ అబ్దుల్ సుభాన్	పిచ్చుక



...కృష్ణ కావేరి కల్యాణి

...దినూత్నమైనవో, సర్వహుజులకూడా అంతే విశిష్టమైనవని ఒక ప్రేక్షకుడు వ్యాఖ్యానించిన దానిలో విపరీతం ఏమీ లేదు. ప్రదర్శించే చిత్రాల నిర్ణయంనుంచి, పరిశీలన చేసే వారందరూ కల్యాణరావు, రాఘవ సినీ కాంప్లెక్స్ తన ప్రత్యేకతను ప్రాముఖ్య తను నిలబెట్టుకొన్నది.

...సినీ కాంప్లెక్స్
తొలి వార్షికోత్సవం

కాంప్లెక్స్‌లోని మూడు మనోజ్ఞ చిత్ర శాలా మందిరాలు – కృష్ణ, కావేరి, కల్యాణిలలో ఇంతవరకు 28 తెలుగు చిత్రాలు ప్రదర్శింపబడ్డాయి. ఇందులో ముప్ప తికి పైగా భాగం ప్రజాదరణ పొందగొప్ప కళాత్మక చిత్రాలు కావడం విశేషం. ఇరవై మూడింటిలో అరుచిత్రాలు– బెబ్బులి, సర్దార్ పాపారాయుడు; గజ దొంగ, దీపారాధన కోడళ్ళొ స్తున్నారు జాగ్రత్త, శ్రీవారి ముచ్చట్లు– శతదినోత్సవాలు చేసు కోవడం మరీమరీ చెప్పుకోదగ్గ విశేషం.

ఇంతటితో ఆగిపోతే ఇక దీని ప్రత్యేకత ఏముంది? పాతికేళ్ళ తర్వాత చిత్ర దినో త్సవాలను నెల్లూరులో జరిపే మహాకత త్సాంప్రదాయాన్ని రాఘవ సినీ కాంప్లెక్స్ పునరుద్ధరించింది. చిత్ర పరిశ్రమలో నెల్లూరు జిల్లాకొక గుర్తింపు, గౌరవం కల్గించే ఉత్సవాలివి.

మొదటగా 1980 డిసెంబరు 14 తేది కోడళ్లొస్తున్నారు జాగ్రత్త శతదినో త్సవం జరిగింది. ఆనాటి సంబరంలో కృష్ణ శోభన్‌బాబు, శారద, భానుమతి వంటి నటీ నట ముఖ్యులు పాల్గొన్నారు.

మళ్ళీ ఈ ఏడాది ఏప్రెల్ 12 తేది శ్రీవారి ముచ్చట్లు శతదినోత్సవ సంబ రాలు ఇక్కడే జరిగాయి. ఈ వేడుక లోనూ అక్కినేని నాగేశ్వరరావు, జగ్గయ్య, జయప్రద, దాసరి, రామానాయుడు వంటి హేమాహేమీలంతా నెల్లూరు వచ్చి తిలకించ లేరు.

ఈ రెండు వేడుకలు ఎంత వేడుకగా, అర్భాటంగా జరిగిందీ నెల్లూరీయులకు చెప్ప డం అనవసరమేమో! అంత త్వరగా మరపుకు వచ్చే పొదా నీరా సంబరాలు కావవి. అవి రెండూ, రెండు సినిమా పండుగలు నభతం జరపడంలో నూ నెల్లూరు ప్రత్యేకత, రాఘవ కాంప్లెక్స్ విశిష్టత వెల్లడిచేసిన వేడుకలు!


ఒక్క తెలుగు సినిమాలే కాదు. హిందీ ఇంగ్లీషు చిత్ర పరంపరకు కూడా కాంప్లెక్స్ ఆలవాలమైంది. ఈ ఏడాదిలో ఏ యాభయ్యో డెబ్బయ్యో ఇంగ్లీషు సినిమాలు వచ్చాయి, హిందీ కూడా చెప్పుకో దగ్గవే అడాయి. పేరూరి కొట్టి వేసిన చిత్రాలు కావివి. మార్కెట్‌లో సిటీలతో పరిమితమని భావించే చిత్రాలను, సిటీం కంటె ముందుగా నెల్లూరీయులకు అందిం

—కొరవ 13 వ పేజీలో

...ర కావేరి ★ మనోజ్ఞ కల్యాణి

స్కోర్ బోర్డు

ధర్మచక్రం
రాడీరాముడు-
కొంటెకృష్ణుడు
నకిలీమనిషి
పిల్లజమీందార్
దీపారాధన
సర్దార్
పాపా
రాయుడు



తాతయ్య
ప్రేమలీలలు
ప్రేమతరంగాలు
పండంటిజీవితం
భోగభాగ్యాలు
కోడళ్లొస్తున్నారు
జాగ్రత్త

యువతరం
కదిలింది
టాక్సీడ్రైవర్
సంసారం-
సంతానం
ప్రేమకానుక
బెబ్బులి
ఇల్లాలు
స్వప్న
శ్రీవారిముచ్చట్లు
గజదొంగ
మూగకు
మాటొస్తే
భోగిమంటలు
త్యాగయ్య

ADVT.

సర్వ కళావిలసిత
కళాక్షేత్రం

రాఘవ
సినీ కాంప్లెక్స్
(వి. సి)

తొలి వార్షికోత్సవ సందర్భంలో

మా
శుభాభినందనలు

★

హర్ష సైన్స్
నెల్లూరు

సింహపురి చిత్రాకాశంలో నెలవంక

రాఘవ సినీ కాంప్లెక్స్ వి. సి.

ప్రథమ వార్షికోత్సవ శుభవేళ

మా స్నేహ సుమాంజలులు

◆

★★★ శాంతి పిక్చర్స్ ★★★

నెల్లూరు ఫోన్: 2014

— రాబోవు చిత్రాలు —

ఖంతంకాదిది ప్రారంభం	అల్లుడుగారూ జిందాబాద్
కృష్ణ విజయనిర్మల	శోభన్‌బాబు, శారద, గీత,
సత్యనారాయణ జయమాలిని	సత్యనారాయణ, జయమాలిని.
మిస్టర్ విజయ్	రాణికాసుల రంగమ్మ
శోభన్‌బాబు రాధ	చిరంజీవి, శ్రీదేవి,
జగ్గయ్య జయంతి	నూతన్‌ప్రసాద్, జయమాలిని.

సింహపురి సిగలో సిరిమల్లె

రాఘవ సినీ కాంప్లెక్స్

తొలి వార్షికోత్సవ శుభ సమయంలో మా
స్నేహ కుసుమాంజలి

◆▶

★ లక్ష్మీజ్యోతి ఫిలింస్ ★

నెల్లూరు.

బంగారు కొడుకు	మహాపురుషుడు
కృష్ణ శ్రీదేవి,	ఎన్. టి. రామారావు జయసుధ సుజాత
దర్శకత్వం : కె. యస్. ఆర్. దాస్,	దర్శకత్వం : దీపక్,
ఘరానా గంగులు	విశ్వశాంతిపారి చిత్రం
శోభన్‌బాబు శ్రీదేవి,	కృష్ణ, శివాజీగణేశన్, జయప్రద,
దర్శకత్వం : కట్టా సుబ్బారావు.	దర్శకత్వం : కె. బాపయ్య.

కలియుగరాముడు
ఎన్. టి. రామారావు, రతి,
దర్శకత్వం : కె. బాపయ్య.

సకల శోభాసమన్విత
కళామందిరం

రాఘవ సినీ కాంప్లెక్స్
(వి. సి)

తొలి వార్షికోత్సవ సందర్భంలో

మా

హార్దికాభినందనలు

స్వప్న ఎంటర్ ప్రైజస్
47, క్రిసెంట్ రోడ్
మద్రాసు

హైదరాబాదు లేఖ

(మొదటి పేజీ తరువాయి)

ఈ తీరుగా జరగడం యిది మొదటి సారికాదు. ఇక్కడి కొత్తకూడాకాదు. ఆ విషయం ప్రజల్వానికి, నాయకులకు, ముఖ్యంగా పోలీసులకు బాగా తెలుసు. అయినప్పుడు ఏం చేయాలి? ముందు జాగ్రత్తలు తీసుకోవాలి. తీసుకున్నారా? ఇంటెలిజెన్సువాళ్ళు ముందుగా ఆ ప్రాంత పరిస్థితి తెలియపరుస్తుంది. అదీ వారు తున్నట్లులేదు. పరిషత్తు ఎన్నికల కుటిలత్వంలో వడి ప్రజలతో ఆడుకుంటున్న నాయకులు, మంత్రులు, చివరకు ముఖ్యమంత్రి యీ విషయం విస్మరించారు. ఇది క్షమించరాని విషయం.

అంజయ్య హడలిపోయారు. పంచాయతీ ఎన్నికలలో వచ్చినకీర్తి అంతా పోయింది. అమ్మదగ్గరకుపోయి ఘనంగా చెప్పుకోవాలని పథకం వేసుకున్నారు. అది జరగకపోగా, ముఖం చూపించలేని స్థితికి దిగజారారు. కారణం, మనుషులు చనిపోయారనికాదు, తనవరువు పోతుందేమోనని. ఈలోగా మంత్రి వెంకటస్వామి ఢిల్లీవెళ్ళి అమ్మను కలిసివచ్చారు. ఆమెకు ఏం చెప్పారో తెలియదుకాని, అంజయ్యకు అనుకూలంగా చెబుతాడనుకోవడం మాత్రం భ్రమ. ఏపేరం ఒకరాయి అయినా విసిరిపోతారు. అంజయ్య పోతే, తాను ముఖ్యమంత్రి అవుతానని వెంకటస్వామి అనుకోవడం కొన్నాళ్ళుగా వున్నదే.

ప్రశాంతపరిస్థితిలో జుట్లు ముడిపెట్టి మనుషులను రాత్రింబవళ్ళు తనచుట్టూ తిప్పుకుంటూ, ఆనందిస్తూ, పైప్రజా క్షేత్రాలలో గడుపుతున్న అంజయ్య కొట్లాటలు జరిగిన వారంరోజులకుగాని మంత్రి మండలి సమావేశం జరపలేదు. అల్లర్లకు ముందు పోలీసు జరిగాయి. అతి కష్టం మీద హోంమంత్రిని మార్చారు. కొత్త హోంమంత్రి యింకా కుదుటపడకముందే కొట్లాటలు జరిగాయి. పోలీస్ సిబ్బందిని మార్చేస్తామన్నారు. కాని అవని సరిగా చేయలేదు. పాతబస్తీలో పోలీస్ అలాగే కొనసాగుతున్నది. స్థానికంగా వారికి ఇలా లావాదేవీలున్నాయి.

కేంద్రంఆందోళనచెందింది. అంజయ్య వైఫల్యాన్ని గమనించింది. అంజయ్యను తొలగించడం అమ్మకు పెద్దపనికాదు. అయితే ఆ ట్టిపెట్టి ఆంధ్రప్రదేశ్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరపడం అనర్థం. అయితే తొలగించడం ఎప్పుడు అనేది, అమ్మ సమతా స్ఫూర్తినిబట్టి వుంటుంది.

అంజయ్య పదవిలోవుంటూ, తన భక్తి నంతా బజారులో ప్రదర్శిస్తున్నారు. అదీ ఆయన చేస్తున్న ప్రధానలోపం. వ్యక్తి గతంగా అట్టిపెట్టుకోవలసిన నమ్మకాలను అధికారపూర్వకంగా పటాటోపంగా చూపడంతో, సహజంగా ఇతరమతస్థులకు కష్టంగావుంటుంది. కనుక ముఖ్యమంత్రిని, హిందూ ముఖ్యమంత్రిగానే చూస్తారు. ప్రజలలో అన్నిమతాలవారున్నారని అధికారంలో వున్నవారు గ్రహిస్తే యిలాంటి పనులు చేయరు.

అంజయ్య అస్తేకాలం కొనసాగడని మతకల్లోలాలు నాంది గా చూపుతున్నవి. ఈలోగా ఆయన మంత్రిపదవులు కొందరికి యివ్వజూస్తారు.

ఇంతకూ అంజయ్యకు చుట్టూచేరిన గ్రహాలు సరైనవికావు. పంపహాలు సరిగా చెప్పేవారులేరు. హైదరాబాద్ చుట్టూ రంగారెడ్డిజిల్లాను స్థాపించి, చెన్నారెడ్డి తన మామపేరు చిరస్థాయి చేసుకుంటే, హైదరాబాద్ పాతనగరాన్ని మరొకజిల్లా చేసి, మరొక కార్పొరేషన్ పెడతామని అంజయ్య అన్నారు. కుంటిమీద కొడితే గుర్రాలిపలు, మతకల్లోలాలకూ వీటికి సంబంధంలేదు. మూలానికి పోకుండా పైపై చికిత్సతో సమస్య పరిష్కారం కాదు. అంజయ్య ఈవిషయాన్ని గ్రహిస్తారని, సమస్య పరిష్కరిస్తారని అనుకునేవారు భ్రమపడుతున్నట్లే. ★

జిల్లావార్తలు

(6 వ పేజీ తరువాయి)

ఊరికి చదునైనరోడ్డువుంది. అల్లూరునుంచి ఒకబస్సునడిపితే మాబాధలు తీరుతాయి అంటారు సర్పంచ్.

జువ్వలదిన్నె ఎక్కువగా మత్స్యకారులగ్రామం. వారికి బస్సుసౌకర్యం ఏర్పడితే చేపలుమార్కెట్‌కి తీసుక రావడం సులభమౌతుంది. నాలుగురూకలు సంపాదించేవనరు ఏర్పడతుంది. కావున సభ్యులు శ్రీ గిద్దలూరు సుందరరామయ్య గట్టిగా కృషిచేస్తే బస్సువేయించడం కష్టం కాబోదు.

మామిడిపూడి సైకిల్

ఇందుకూరుపేట తాలూకా మామిడిపూడికి ఆమధ్యనలుగురు రౌడీలు నాలుగు సైకిళ్ళలోవచ్చి గొడవచేసి వెళ్ళారట. ఆ పోవడంలో ఒకసైకిలు అక్కడేవదలి పెట్టి వెళ్ళారట. ఆసైకిల్ తనదగ్గరున్నదని, అదేదో దొంగసైకిల్ మారి వున్నదని, సొంతదార్లు గుర్తులుచెప్పి తీసుకెళ్ళవచ్చునని మామిడిపూడి సర్పంచ్ శ్రీ ఎం. వి. కృష్ణారెడ్డి తెలియజేశారు.

అల్లూరు కరపత్రం

అల్లూరునుంచి ఒక కరపత్రం, అర్జీ అందాయి. పంచాయతీ ఎగ్జిక్యూటివాఫీసరు అక్రమంగా గుడిసెలు గిడిసెలు వేసేస్తున్నాడని, పంచాయతీ గుమాస్తా చక్కెరకార్డుల దగ్గరనుంచి, జననమరణ రిజిష్టర్ లదాకా అక్రమాలు చేస్తున్నాడన్నది ఆరెండింటి సారాంశం. నిజానిజాలు అధికారులే తేల్చాలి.

కావలి జూలై 4

"చరిత్రలో జూలై 4 ప్రాముఖ్యత గూర్చి 4 తేదీన కావలిలో విప్లవరచయితల సంఘం నె. జి. శాఖ ఒక సభ ఏర్పాటు చేసింది. ఆ సభలో శ్రీ కె. వి. రమణారెడ్డి మూడువిప్లవసంఘటనలతో జూలై 4 చారిత్రక ప్రాముఖ్యాన్ని, వివరించారు. ఒకటి- ప్రపంచ చరిత్రలోనే తొలిసారిగా రాజరికానికి వ్యతిరేకంగా ఫ్రాన్స్‌లో విప్లవం జరిగింది; ఆ 'గ్రేట్ రెవల్యూషన్' జూలై 4 తేదీ. రెండు- ఈనాడు సామ్రాజ్యవాదదేశంలో మారినా అనాడు అమెరికన్ రెవల్యూషన్ నియంతృత్వాన్ని మట్టుబెట్టి ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టింది. ఆ అమెరికావిప్లవంకూడా జూలై 4తేదీ. మూడు- ఆంధ్రదేశంలో 1946 ప్రాంతాలలో తలెత్తిన తెలంగాణా రైతాంగపోరాటానికి బీజంపడింది ఒక గ్రామసంఘానికి నాయకుడైన దొడ్డి కుమరయ్య మరణం. అదీ జూలై 4 న జరిగిందని శ్రీ రమణారెడ్డి చెప్పారు. ★

ప్రియమైనవారికి
ప్రియమైన కానుక
భారత్ టి. వి.
కనులకు విందు
భారత్ టి. వి.
సర్వీసు మా ప్రత్యేకత
కంపెనీ ఇంజనీర్లచే
సర్వీసింగ్ చేయబడును.
ప్రకాష్ ఎలక్ట్రానిక్స్
మురళీకృష్ణ భవన్ దగ్గర
ట్రంకురోడ్డు, నెల్లూరు-1

నెల్లూరు మునిసిపాలిటి తక్కువవ్యవధి

టెండరు నోటీసు

నెల్లూరు పురపాలక సంఘముయొక్క కౌన్సిల్ హాలుకు పర్నిచరు మరియు ఛేర్మెను గారి రూముకు ఫర్నిచరు సమకూర్పుటకు టెండర్లు 1-8-81 స్వీకరించబడును. షెడ్యూలు పైకము చెల్లించుటకు గడువు 30-7-81 మరియు డిపాజిట్లు చెల్లించుటకు గడువు తేది 31-7-81.

ఇతర వివరములు ఆఫీసు పనిచేయు వేళలలో తెలుసుకొనవచ్చును.

ఈ. రామచంద్రారెడ్డి
కమీషనరు మరియు ప్రత్యేకాధికారి,
నెల్లూరు మున్సిపాలిటి.

స్మృత్యంజలి

పూజ్యులు మా తండ్రి
పత్రి సుబ్బారావుగారు
రిటైర్డ్ ఏ. సి. టి. వో.
పరమపదించి ఒక సంవత్సరం గడచింది. 30-7-81 తేది గురువారం రాయాజి వీధి మా గృహంలో
ప్రథమవర్ధంతి
జరుగును. వారి పవిత్రాత్మకు మా శ్రద్ధాంజలి ఘటిస్తున్నాము.

పత్రి సుధాకరరావు
,, జగన్నాథరావు
,, గోపాలరావు
కుమారులు

కృష్ణా డిస్ట్రిక్టు మోటారుయాక్సిడెంట్సు క్లెయిం ట్రిబ్యునల్ కృష్ణా డిస్ట్రిక్టు కోర్టు మచిలీపట్నంలో
M V O P 37 of 81
కొమ్మూరి చక్రపాణిలావణ్య
-పిటీషనర్

1. వేంపుం శ్రీనివాసులు 2 భాషా అనే సాహెబ్‌జాన్ 1 లారీ ఓనరు. 2 లారీ డ్రైవరు యింటి నెం. 3/528 శ్రీపురం నెల్లూరు.
-రెస్పాండెంట్లు

యీ నెంబరు పిటిషనరు M. V. R Act Section 110A ప్రకారం రూ. 8050.00 లకు క్లెయించేస్తూ దాఖలు చేసిన పిటీషన్ మీద 1.2 రెస్పాండెంట్లకు నోటీసుల నిమిత్తం 14-8-81 తేదికి వాయిదావేసినారుగనుక వాయిదాలో జా పగలు 11 గంటలకు పై కోర్టువారియెదుట హాజరై అభ్యంతరం చెప్పుకొనవలెను. లేనియెడల యేకపక్షతీర్పు జరుగును.

—పాలపర్తి సీతారామారావు.
పిటీషనరు తరపు అడ్వకేటు.

రాఘవ సినీ కాంప్లెక్స్

(10, 11 పేజీల తరువాయి)

వందనాలు

టికెట్ల అమ్మకందగ్గరనుంచి, చిత్ర ప్రదర్శనకు శుభంపలికేదాకా అనుక్షణం ప్రేక్షకుల సౌకర్యాన్ని దృష్టిలోపెట్టుకొని, రాఘవ సినీ కాంప్లెక్స్ ప్రత్యేకతను నిలబెట్టుకోవడానికి కృషిచేశాం.

ఈ మా కృషికి ఎన్నో అవరోధాలు, ఆటంకాలు; ఎన్నెన్నో దుష్ప్రచారాలు. వాటన్నిటినీ గుండెధైర్యంతో ఎదుర్కొని, అపూర్వమైనమీ అభిమానానికి అర్హులుగా పాత్రులం కాగలిగాము.

ఈ ఏడాదికాలంలో వేలాదిమంది ప్రేక్షకులు మా కాంప్లెక్స్ సందర్శించి వుంటారు. వారందరి సంతోషానికి మేము చేయగల్గి దివేశాం. మాకృషి ఎంతవరకు సఫలమైంది, ప్రేక్షకులను ఎంతమేరకు సంతృప్తి పరచగల్గామో చెప్పగల్గింది, చెప్పవలసింది మీరే; మా కృషికి న్యాయనిర్ణేతలు మీరు; మీ వాక్యం మాకు ఆప్తవాక్యం; మీ సూచన మాకు శిరోధార్యం; మీఆశీర్వచనం మాకు వసోబలం; మీ ఆదరణ మాకు అత్యంతావశ్యకం. ఇవి అతిశయోక్తి పలుకులుకావు, సినిమాహాళ్ళ మనుగడకు పరిశ్రమ ఎంత ముఖ్యమో, ప్రేక్షకులూ అంతే అవసరం. ప్రేక్షకులు లేనిదే పరిశ్రమలేదు; పరిశ్రమ లేనిదే ప్రదర్శనాలయాలు లేవు. ఇదొక వలయం. ఈ వలయంలో అవిభాజ్యాంశాలు మాది. అందువల్లనే మా దృష్టిలో ప్రేక్షకులే గౌరవనీయ అతిథులు.

మేమీనాడు ఈ వార్షికోత్సవం జరుపుకొంటున్నామన్నా, ఈ ఏడాదిపాటు సినిమాహాళ్ళు నిర్వహించగల్గామన్నా, నిర్వహణలో మాకెదురైన ఎదురుదెబ్బలను తట్టుకొని నిలబడగల్గామన్నా ....ఇప్పుడే మేమేమిచేసినా, ఏమి చేయదలచినా, నెల్లూరు పురప్రజలు, ప్రముఖులు మాకిచ్చిన సహకారమే అందుకు కారణం. ఈ సహకారంలేనిదే, మేమింత మాత్రం చేయగల్గేవారం కాదు; చేయలేము కూడా; అందువల్లనే నెల్లూరీయులందరికీ ఈ వార్షికోత్సవ శుభవేళ చేతులెత్తి నమస్కరిస్తున్నాము. మా హృదయపూర్వక అభివందనాలు.

ఈ బృహత్ప్రయత్నంలో, మా సిబ్బందిపాత్ర మరువలేనిది; మరువరానిది. మేనేజర్‌నుంచి, స్వీపర్ వరకు, బుకింగ్ క్లర్క్‌నుంచి గేటుకీపర్ దాకా ప్రతిఒక్కరూ మా కుటుంబంలో సభ్యుల వలె మెలగటం, ఈ హాళ్ళు తమ స్వంతవిగా భావించి, వాటి అభివృద్ధికి కృషి చేయబట్టి మేమీనాడు నిశ్చింతగా నిలబడగల్గాము; నిబ్బరంగా ముందుకు సాగిపోగలుగుతున్నాము. నిర్విరామ శ్రమ వెంతో వెలకట్టలేనిది వారి శ్రమకు కొలబద్ద జీతభత్యాలు కావు. ఈ సంతోష సమయంలో వారందరికీకూడా మా కృతజ్ఞతలు.

ఇదీ మాసంగతి. ఇప్పటి వరకు మమ్మాదరించిన ప్రేక్షకులు, పౌరులు, పరిశ్రమ పెద్దలు .... అందరూ ఇకముంది కూడా ఇదే మాకండదండ్రాలని ఆశిస్తున్నాము. ఈ వార్షికోత్సవ శుభవేళ మా హార్దికాభివందన వందనాలు.

-యాజమాన్యం ★

కళావాణి

నిన పునత రాఘవ కాంప్లెక్స్‌ది.

థియేటర్ మెయింటెనెన్స్‌లో మనకు 'మెరిట్' బహుమతిలిచ్చేవారు లేరు కాని, వుంటే మాత్రం కొన్నాళ్ళదాకా దూరందాకా మనల్ని కొట్టే దెబ్బ లేకుండా పోయేది వుండేది. పట్టి గొప్పలు చెప్పుకోవడం కాదిది. గట్టిగా బల్లగుద్ది చెప్పదగిన వాస్తవం. టిక్కెట్లిచ్చే కౌంటర్ దగ్గరనుంచి, హాలులో పరికరాలదాకా మనల్ని మించే వారేరీ, ఈచుట్టుప్రక్కల? ఏర్ కండిషన్ విషయమే తీసుకోండి. ఏ.సి.అని, డీలక్స్ అని రంగు రంగుల లైట్లతో ప్రకటించుకున్న ఏ థియేటర్‌లో నైనా, లోపలకు పోతే వేడిగాలి, హాళ్ళల్లన్నీ ముద్దముద్ద, ఎప్పుడెప్పుడు బయటపడదామా అన్న ఆతృత. ఈ పరిస్థితిలో ఇక సినిమా చూసి, వినోదించే దారెక్కడ? కాని, కాంప్లెక్స్‌లోని కృష్ణ,కావేరి, కళ్యాణులను చూశారంటే, పచ్చటి పైర్లను, మచ్చలైన రైతన్నలను తన చల్లటి ఒడిలో మురిపెంగా పొదువుకొనే 'కృష్ణవేణమ్మ' మాదిరి, ప్రతి ప్రేక్షకుడూ పరవశించిపోయే చల్లటివాతావరణం; శుభం పలికేవరకు సీట్‌లో నుంచి లేవనీయని మధుర భూమి.

ఇక సాంకేతిక పరమైన విషయాల... టారా? అది మద్రాసుగాని, దాని తాత లాంటి నగరంకాని, నెల్లూరుకు పరిరావడం సగర్వంగా చెప్పుకోవచ్చు. తెరమీద బొమ్మ ఎంత స్పష్టంగా కన్పిస్తుందో, తెరవెనుక సంగీతంకూడా అంతే తియ్యగా విన్పించే, ఆధునాతన, అతి నూతన సాంకేతిక పరికరాలున్న సినిమా థియేటర్లివి. 'పరిలేరు నీకెవ్వరు' అన్న సినిమా గీతం దీనికోసమే పుట్టిందేమో. దేనికోసం పాడిందైనా.

అయితే ఇక్కడొక్క మాట చెప్పుకోవాలి. ఇప్పటిదాకా వివరించిన విజయాలతో సంతృప్తిపడే అల్పసంతోషాలు కాదు కాంప్లెక్స్ యజమానులు. కాలానుగుణంగా ఎప్పటికెయ్యది అవసరమో, అద్భుతంగా ఆయాకార్యాలు వన్నింటినీ నెరవేర్చి, సర్వాంగ సుందర కళామందిరాలను మరింత శోభాయమానం చేయడం వీరి లక్ష్యం. మార్పు లోక సహజం. ఈరోజు కొత్త అయింది, రేపు పాతబడి, కోతకావచ్చు. ఇప్పటి కొత్తదనంలో, కొన్ని తరువాత మరొకటి ప్రవేశం చేయవచ్చు. అందువల్ల మారే కాలంతో, మారే అవసరాలతో, మారే ఆధునాతనత్వంతో పోటీపడి ఎప్పటికప్పుడు కొత్తగానే, వింతగానే ఈ క్షేత్రాన్ని రూపొందించడానికి, రంగం సిద్ధంచేసి సిద్ధంగా వున్నారు.

వారి సంకల్పం నిర్విఘ్నంగా కొనసాగాలని, దైవబలం తోడుగా ముందుకు సాగాలని, నిరంతర కాలప్రవాహంలో రాఘవ సినీకాంప్లెక్స్ ఎప్పుడూ ముందు నిలవాలని ఆశించడం ప్రతి నెల్లూరీయుని కర్తవ్యం.

-సినీజీవి

'న్యూ మోడల్'
ప్రెస్టీజ్
ప్రెషర్‌కుక్కర్లు

Prestige



SALES & SERVICE
దాబు ఎలక్ట్రానిక్స్
కాపువీధి - నెల్లూరు
ఫోన్: 78 & 1212.

నోటీసు

కోవూరు వాస్తవ్యులు స్వర్గీయ దేవి లాంసింగ్ కుమారుడున్నూ, నా కనిష్ట సోదరుడు అయిన మదనగోపాల్‌సింగ్ యూ గ వా డు. మతిస్థిమితములేనివాడు. వానికి యెవరైనా అప్పుగాని లేక ఇతర విధ్యోపేరంపైనగాని ద్రేలిమద్ర యిచ్చేయుకొన్నయెడల చెల్లించవని ఇందుమూలముగా యావన్మందికి తెలియపరచడ మైనది.

గార్డియన్, అన్న
డి. రాజారాంసింగ్
కోవూరు, నెల్లూరు జిల్లా.

కర్నూలు ప్రిన్సిపల్ సబ్‌జడ్జి కోర్టులో
ఓ. ఎస్. 23/67 ఇ. పి. 85/78
యూన్ ఉమామహేశ్వరమ్మ
-అర్జీదారు (డి. హో)

Vs

1. గంగిరెడ్డిగారి రామచంద్రారెడ్డి (మైనర్) (Hi: LRS) 2. గంగిరెడ్డిగారి వెంకటరామిరెడ్డి, 3. గంగిరెడ్డి వంజమ్మ
-రెస్పాండెంట్స్ (జెడిల)

పై నెంబరు దావాలో డిక్రీదారుకిగాను పై అమంర్జి పెద్యూల దాఖలా లేట్ గంగిరెడ్డిగారి రామచంద్రారెడ్డి తాలూకు 2 3 రెస్పాండెంట్ల స్వాధీనంలో వుండే స్థిరాస్తిని జప్తిచేయించి యాలంవకు కోర్టు వారు తెప్పించుచున్నారు. యాలం తేదీ నే 30-7-1981 దివ వున్నది. యాలం కొనదలచినవారు వచ్చి పాటలు చేయవచ్చును.

—షెడ్యూలు—

కర్నూలు డి. నందికొట్కూరు తా. నందికొట్కూరు సబ్ డివిజన్ లో చేరిన కర్నూలుగ్రామ పొలంలో లేట్ గంగిరెడ్డిగారి రామచంద్రారెడ్డి తాలూకు స్థిరాస్తి 2 3 రెస్పాండెంట్ల స్వాధీనంలోవున్నటువంటి ఆస్తి వివరం.

1) సర్వేనెం 166 యు 26.37 ల్లు పైకి యు 3 65 ల్లు 3 504 హె లేవసేరు పెద్ద ఒక పట్టు తూర్పుదరి వంపు.

తూర్పు: గంగిరెడ్డిగారి పుల్లారెడ్డి భూమి, పడమర: గడ్డము బాలమ్మ వగైరాల భూము, ఉత్తరం: నగిరె సిద్దప్ప వగైరాల భూమి, దక్షిణం: గంగిరెడ్డి శ్రీనివాసరెడ్డి వగైరా భూమి.

మార్కెట్ వ్యాల్యు

అమీనా వ్యాల్యు: రూ 34 000
డి. హో. ల వ్యాల్యు: రూ 15,000

—ఎం. డి. వై. రామమూర్తి.
పిటిషనరు తరపు అడ్వకేటు

ప్రెస్టీజి కుక్కర్లు
పెస్టాన్ పేపురికార్డర్లు
సుమిత్ మిక్సర్లు
మీను మిక్సి మిక్సర్లు
(రెండు స్పీడు జార్సు)
ఉషా ఫ్యానుస్సు
స్టీలు బీరువాలు
మావద్ద లభించును.
శ్రీదేవి ఏజెన్సీస్
6, రాయాజివీధి-నెల్లూరు

ఇల్లు అమ్మబడును

నెల్లూరు ఒ పుర, మూలపేట మూహలక్ష్మమ్మగుడివీధిలోని డో. నెం 116 117 గల మిద్దెఇల్లు అమ్మబడును. సుమారు 30 అంకణముల స్థలములో క్రింద మిద్దె 16-1/4 అం. పైమిద్దె 6-3/4 అం.
- వివరములకు -

టి. రాఘవాచారి,
143 ఎడ్లవారివీధి నెల్లూరు1

నెల్లూరు అడిషనల్ డి॥ ము॥ కోర్టులో
యూస్. ఏ. నెం. 6/80
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నెల్లూరు
—వాది

Vs.

Arava Muthu-నగైరా-ప్రతివాదులు
6వ ప్రతివాదికి నోటీసు
6. లక్ష్మిశెట్టి మస్తానమ్మ
W/o నారాయణ వెంగళరావునగర్
పొదలకూరు రోడ్డు, నెల్లూరు
—ప్రతివాదురు.

ఇందుమూలముగ మీకు తెలియచేయున దేమనగా పై నెంబరు వాదికి రావలసిన బాకీ మొత్తము రూ. 143-3 పైసలు రాబట్టుకునే నిమిత్తమై మీమీద దావా చేసి యున్నారు. సదరు దావానోటీసు నిమిత్తమై 12.8.81 తేదికి వాయిదా వేయబడి వున్నది సదరు 12.8.81 తేదిన మీరు పైకోర్టులో ఉదయం 10 గంటలకు హాజరై అక్షేపణలు ఉన్నయెడల స్వయముగాని, వకీలుద్వారాగాని తెలుపుకొనవచ్చును లేని యెడల సదరుకేసు మీ పరోక్షముగా తీర్మానించబడును.

—ఎం. గోపాలాచారి,
వాది అడ్వకేటు.

నెల్లూరు సబార్డినేటు జడ్జివారి కోర్టులో
E P No. 20/80 O S No.55/75
చిన్ని పీరయ్య -పిటిషనరు

Vs

1 వాకాంత్మయ్య వగైరాలు
-రెస్పాండెంట్లు

యీ డిక్రీదాకీగాను రెస్పాండెంట్లుకు నెల్లూరు పత్తేకాణాపేట, వగిలివారివీధి కోవి వార్డు నెం. 23 డోరు నెం. 280 మరియు 140 ఎ.4కు గల 200 అంకణముల స్థలం, యిందులో కట్టియుండు 7 అంకణముల పెంకుటిల్లు 5 అంకణముల పూరియిల్లున్ను, పై కోర్టువారి ఎదుట తే 3-8-81 దీ పగలు 11 గంటలకు యాలంవేయబడును

డి॥ హో॥ విలువ। రూ. 25,000/-లు
అమీనా విలువ। రూ. 70,000/-లు

—కె. వి. సుబ్బారావు.
పిటిషనరు అడ్వకేటు.

శివారెడ్డి పద్యాలు

ఆర్.ఎల్.రెడ్డి పుట్టినపండుగ

పుట్టిన పండుగ పేరిట
గట్టిగట్టి పంక్తులకు, కవులకు ఏటా
పట్టువస్త్రాలు, రోజము
ముట్టజెప్పెదవు అదొక మూర్ఖటవీరా।

వయసుపెరిగెకొద్ది, వార్ధక్య మావరించేకొలది పీతా చేపదిరుగు
తుంది వయలుచేస్తువుంది జాత్యత్వమ్ము
అంతకంతనిణము ఆరెల్ రెడ్డి!

ఆదరించకుంటె అతిథిసత్కారమ్ము
చెయ్యకుంటె ప్రొద్దుపొమ్మెట్ల
నిద్రపట్టెట్ల పీరు, యోధాయ్యమ్ము
అంటువ్యాధి తగులుకుంటెపోదు।

మంచివార్నిగూర్చి మాటొనివరి పై
కట్టక్రింద తెక్కగట్టు యువత,
కావ పెడత, నూరుకొరాలపాటివు
మనెను. తిరుగుతేము మనమూటిపిటె।

డాక్టరు యశోధర రెడ్డి

ఉత్తర హరివంశము లో
కొత్తదనము దగ్గుమొగ్గు లంజెపుట్టి
చిత్తె బోయిన యశోదర!
అత్తరి పీడైనవాటి అమృతమునావీ।

గుజ్జము

భాష గ్రాంధికమ్ము. భావాలు లోకొత్త
రాలు మల్లెపూవరాలు కవిత

కుంతపోతశ్రీ కందుకెట్టికలేనె
గుర్రమెారికల్ల జుర్రజాస్తి।

రాజధానిలో రక్తపాతం

ముఖ్యమంత్రిగారి ముంగిట్లో, రాష్ట్ర
కాత వరికలాట్లా తొరిగింగి
పట్టపగలు ప్రజలపాలాం కెమురొత్తె
రక్తపాతమైంది రాజధాని।

కిల్లు॥ నము - తుంది నెగ్గట్టులేస్తుంది
బొంతవమ్ము చిక్కులొరతంలు।
మరతుపాకీగూడ మనకెందుకవి చూస్తు
పూరకుంది ఏదొవుంది రాష్ట్రం।

ఏం శివారెడి పద్యాలు

అమ్మపూర్తయింది హాజర్లొవున్నాయి
పుస్తకాల, నాదె బోస్టుఖర్చు.
ద్రండు॥ కావలంటె వంపిస్తవి పి. ఏ. గ,
మంచి బాన్సు పోతె మళ్ళిరాదు:

ప్రవరుకొరకు పరూరిని వద్దకాక,
రాజకీయాల, పెళ్ళికర్తవ రంత
రావణుత్తెవ దైలాగుభావుకులకు
మెనదుకోవిందు రుచిజాస్తె వదులకోరు।

పెరాటుభాది

ఏటికొచ్చినాక ఏ ద్రూము పరియుస్తె
తప్పుగాదు గాంధి ఒప్పలోక
పోదు మోటుభాది మొయులేక సస్తుండ
మందు॥ కవిని మదిపోతున్న। ★

కమ్యూనిజం శత్రువులు (2 పేజి కొరవ)

మైన ప్రవృత్తి ఎల్ల ప్రవేశించింది।

శొషరిస్తులంటే ప్రవంచాన ఒకప్పుడు ఎగతాళిచేసేవారు కమ్యూనిస్టులు. ఇప్పుడు వారే నడుమా:విస్తున్నారు గదా! అంతర్జాతీయ సంస్థ ఆఫ్రికాలో 'మహార్షి' వంటి క్రిస్టీవ్ పరిపాలన నేరు ప్రపంచ కళ్యాణానికై పూనికతోవున్నాడని పేరుపొందిన పశ్చిమజర్మనీ నాయకుడు బ్రాంట్ సడ్:డి. స్వీడెన్-నార్వే డెన్మార్కులలో ఆదర్శప్రాయమైన ప్రజాస్వామ్య సోషలిస్టు రాజ్యాల ఏడక. ఇవన్నీ వారికి గర్వకారణం కావా?

అంతేకంటే గర్వకారణాలు కొగల కార్యాలు కమ్యూనిస్టుల వలన సంభవం కాగలవు దానికి ఒకటే షరతు - వారు ఆయాజాతీయ ప్రవంతులలో గౌరవప్రదంగా కలిసిపోవలెను వీరా, కమ్యూనిస్టులు కదూ।-అనకుండా, తమ ఉద్యమాలకు పన్నెపెత్తేవారుగా వీరిని ప్రజలు గుర్తిచేట్ల చేసుకోవలెను దీనికి సాధన అవసరం ఇంకొక తెన్ అవసరం

తెన్ పేరే వున్నదిగాని, ఆమహావీయుని స్పిరిట్ కాగడాపెట్టి వెతికినా కవిపించదు కమ్యూనిస్టులను దుయ్యబట్టడానికి ఉపిసంగా వ్రాయడంలేదు. వారు తమ తమ స్వల్పమైన పరిధులలో పేచీబువరి, సంకుచితమైపోయి, ఉన్నమే కలంకితమయ్యే స్థితి రాకూడదని హెచ్చరించడానికే వ్రాస్తున్నాము

ఈరోజున కమ్యూనిజానికి శత్రువులు కమ్యూనిస్టులనబడేవారే. వెంటనే తమలో తాము యుద్ధాలు ఆపుకుని, సౌజన్యాన్ని అలవర్చుకుని, సహనభావంతో ఇతర జాతీయ శక్తులతో కలిసి కృషిచేయడం సరదు అంతర్జాతీయంగా కూడా ఒక మాత్ర, పరిశుద్ధమైన, సంస్కారయుక్త

మైన సమీక్ష అవసరం. చూద్దాం, ఏం చేస్తారో।

○ ○ ○

ఐర్లాండు ప్రోటానికి, అందరూ క్రిస్టియనులైనా ప్రొటెస్టెంట్ - కాథలిక్ తగదాలేగదా ఐర్లాండు-ఇంగ్లాండు సంబంధాలను విషపూరితం చేసింది. బ్రిటిష్ పెత్తనంపోయి, ఐర్లాండులో ఎక్కువ భాగం స్వతంత్రమైనా, మరొకభాగంలో ఎక్కువగా వున్న ప్రొటెస్టెంటులు బ్రిటిష్ అధికార్యాన్ని సహిస్తారుగాని, పాటి కాథలిక్కులతో సహవాసం సవ్యంగా చేయలేకున్నారు. ఇప్పుడు జైల్లో మరొక కాథలిక్ దీక్షా వీరుడు నిరాహారంగా వుండి మరణించిన వార్త వచ్చింది. బహుశా, బ్రిటిష్ ప్రభుత్వం మొండివట్టుదనంవీడి, బందీలను రాజకీయఖైదీలుగా పరిగణించి ఇతరత్రా కూడా రాజీపడుతుంది. ★

పంచాంగం

వాయుసహిత వృష్టి

జూలై 26 తేది మొదలు 31 తేదిలోగా వాయుసహితవృష్టి యుండగలదు.

పుష్యమికార్తె

ఆగస్టు 3 తేది ఉదయం 8-21 గం. వరకు పుష్యమికార్తె యుండును.

చాతుర్గ్రహకూటం

జూలై 30, 31, ఆగస్టు 1 తేదీలలో కటకలగ్నరాశిన రవి, చంద్ర బుధ రాహు చాతుర్గ్రహకూటం ఇది జలప్రవాహం

జూలై తిథులు

26 ఆది నవమి రా. 10-08 గం. వ.
28 ఆది దశమి రా. 7-38 గం. వ.
27 సోమ ఏకాదశి సా 6-10 గం. వ
28 మంగళ ద్వాదశి సా 2-50 గం వ.
29 బుధ త్రయోదశి మ. 12.41 గం.వ.
30 గురు చతుర్దశి ఉ 10-48 గం వ.
31 శుక్ర అమావాస్య ఉ 9. 2 గం వ.

—విస్సుగడ్డ వెంకటేశ్వరశాస్త్రి ★

For Sale

KELVINATOR REFRIGERATOR
(BIG)

Brand new looking & excellent condition with new Stabilizer, 4,500/-
No Bargain.

CONTACT PH: 1639

బాడుగకు షాప్‌రూమ్

ఆత్మకూరు బస్టాండ్ రైల్వేబ్రిడ్జి వద్ద వున్న సింహపురి షాపింగ్ కాంప్లెక్స్ వందరి రూమ్ నంబర్ 10 బాడుగకు ఇవ్వబడును.

వివరములకు:
శ్రీ లక్ష్మీ హాల్‌డింగ్స్
సింహపురి షాపింగ్ కాంప్లెక్స్

నెల్లూరు ప్ర॥ డి॥ ము॥ కోర్టులో
E. P. No. 235/1980
O. S. No. 87/1979
Between
మంగళగిరి వెంకయ్య -డి. హో /వాది
మరియు
శేటు ఓబయ్య-అడ్డిమెంటు డెటారు/
ప్రతివాది

ఇందుమూలముగా అడ్డిమెంటు డెటారుకు తెలియజేయుడమేమనగా పైనె ఇం ఇ. పి. లో డిక్రీమొత్తము వసూలుకుగాను డిక్రీహోల్డరు పిటిషను దాఖలుచేసుకొన్నందున నోటీసు నిమిత్తము తేది 12-8-81కి వాయిదావడి యున్నది. ఆరోజు 11 గం.లకు పైకోర్టుకు హాజరై అక్షేపణలున్న యెడల తెలుపుకోవలసినది

-టి వి సుబ్బారావు
వాది/డిక్రీహోల్డరు అడ్వకేటు

ప్రకటన

నెల్లూరు జిల్లా, కోవూరు తాలూకా, అల్లూరు గ్రామ కాపురస్తులు ప్రస్తుతం బెంగుళూరు గ్రామకాపురస్తులు 1) పర్వత రెడ్డి రాధాకృష్ణారెడ్డిగారి భార్య సరోజనమ్మ 2) రాధాకృష్ణారెడ్డిగారి కుమారుడు విరంజనరెడ్డిగారలు నెల్లూరుజిల్లా కోవూరు తాలూకా బొడ్డువారిపాళెం గ్రామం కోలం రెడ్డి రామిరెడ్డిగారి భార్య సుశీలమ్మ పేరుతో తేది7-1-78వ పైవారిలో 1వ వారున్నూ, 9-.-78వ రెండవ వారున్నూ జనరల్ పవర్ ఆఫ్ అటార్నీలు వ్రాసి యిచ్చి వుండి 28-4-80 వ లాయరు నోటీసు ద్వారా సదరు పత్రములను రద్దు చేసినారు యీ విషయం యావన్మందికి ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది

పై వారల తాలూకు నెల్లూరు జిల్లా కావలి తాలూకాలోని ఆస్తులను గురించి సదరు సుశీలమ్మ 28-4-80 దరిమిల్లా ఎలాంటి అన్యాక్రాంతములు గాని ఇతర చర్యలు గాని జరిపియున్న యెడల ఆట్టి చర్యలకు పై కనుపరచిన పి. సరోజనమ్మ పి. విరంజనరెడ్డిగార్లను ఎంత మాత్రము బద్ధులు కారు.

—యం. యోశ్వరప్రసాద్,
అడ్వకేటు - కావలి.

తక్కువ బడ్జెట్ చిత్రాలపై డిస్ట్రిబ్యూటర్ల మక్కువ!

* కొలను బ్రహ్మానందరావు *

ఈమధ్యకాలంలో విడుదలైన 'తల్లిదీవెన' అనే చిత్రాన్ని గోవ విజయరత్నం దర్శకత్వంలో బ్లాక్ అండ్ వైట్‌లో నిర్మించాడు. ఈ చిత్రం విడుదలై చాలాకాలం అయింది. నూతన నిర్మాత, నూతన దర్శకుడు నూతన నటీనటులంతో చిత్రాన్ని నిర్మిస్తే డిస్ట్రిబ్యూటర్లు దొరకరు. ఒకవేళ దొరికినా ఎలాగైనా మేం ఈ చిత్రాన్ని ఏరియాలవారీగా అమ్మగలిగారు చిత్రం 200 శాతాలు ప్రదర్శించబడిందంటే ఆ చిత్రంపై ప్రేక్షకులు ఆసక్తి చూపించారనే అనాలి.



ఇటీవల నెల్లూరులో నెప్టా నిర్వహించిన పోటీలలో భరతనాట్యంలో ప్రథమ బహుమతి పొందిన తిరువతి కుమారి క్రాంతికి రామన సినీ కాంప్లెక్స్ షీల్డును అందజేస్తున్న సినీతార సుమతి, ప్రక్కన నెప్టా సుందరరామిరెడ్డి.

ఈ విజయోత్సాహాన్ని పురస్కరించుకొని, నిర్మాత జూలై 18 తేదీ మధ్యాహ్నం త్యాగరాయనగర్‌లోని మూవీసేర్ థైత్‌లో చిత్రాన్ని పాత్రికేయులకు ప్రదర్శించారు. అనంతరం అదే రాత్రి 7 గంటలకు హోటల్ మధురాలో కాగడా కర్మ అభ్యుదయ ద్వితీయదినోత్సవ వేడుకలు జరిగాయి.

ఈ ద్వితీయదినోత్సవం సాధారణంగా జరిగే శతదినోత్సవ సంరంభంలాలేదు. నిర్మాత, డిస్ట్రిబ్యూటర్లు ఎగ్జిబిటర్లు, పాంప్లెట్ రచయితలు, వీటిముందు ఉపన్యాసాలులేవు. క్రొత్తపంథాలో జరిగింది.

కాగడాకర్మ అధ్యక్షస్థానంనుంచి ప్రసంగిస్తూ ఈనాడు బడ్జెట్ చిత్రాలే రిస్క్‌లేనివని, అందునా బ్లాక్ అండ్ వైట్ చిత్రాలు మరీ మంచిదనీ డిస్ట్రిబ్యూటర్లుకూడా గ్రహించారు ఇటీవల ఒక ప్రముఖ డిస్ట్రిబ్యూటరుతో మాట్లాడుతూ

ప్రశ్నలు-
జవాబులు
శీర్షిక
త్వరలో ప్రారంభిస్తున్నాము.
పాఠకులు తమ ప్రశ్నలను
కొలను బ్రహ్మానందరావు
20, దొరస్వామిగ్రావణి వీధి,
మద్రాసు-28
చిరునామాకు పంపాలి. ప్రశ్నలు
సినిమాకు సంబంధించి వుండాలి

ఇలాంటి చిత్రాలను డిస్ట్రిబ్యూట్ చేయటానికి నేను వంద్దమన్నాడు పెద్ద కారణంతో నిర్మించబడే చిత్రాలవల్ల చాలా నష్టపోతున్నామని అయన అన్నారు. ఇలాంటి చిత్రాలను నిర్మించినప్పుడు చిత్రం విడుదలకు ముందు నటీనటులను పరిచయంచేస్తే, నిర్మాతకు నటీనటులకు కూడా మేలుకలుగుతుంది" అన్నారు.

ఈ చిత్రానికి కథ మాటలు, పాటలు, స్క్రీన్‌ప్లే దర్శకత్వం వహించిన గోవ విజయరత్నం ప్రసంగిస్తూ 'కర్మగారు చెప్పినట్లుగా చిత్రాన్ని విడుదలకుముందే చూపించి నటీనటులనుకూడా పరిచయం చేస్తేబాగానేఉండేది కాని, చిత్ర నిర్మాణంలో ఆలస్యంజరిగింది. విడుదల చేయడంలో ఎన్నోయిబ్బందులనెదుర్కొన్నాం. ఆపరిస్థితుల్లో వీలుకాలేదు. ఈనాడు ఈ ఉత్సవాన్ని జరుపుకోవడం ఆనందంగా ఉంది. వన్ను రి ఎల్ తాతారావు ఈ డాక్టర్ బాబూరావుగారికి పరిచయంచేశారు. ఆయనకు కథచెప్పగా, వెన్నే డైరెక్టుచేయమన్నారు ఈ ఆవకాశంఎందుకొచ్చిందో, కాదనడందేనికని అంగీకరించాను ఈ సందర్భంలో డాక్టర్‌గారికి కృతజ్ఞతలు

—కొరవ 17 వ పేజీలో

కులవ్యవస్థ చెక్కుచెదరకూడదు-
సామాజిక జీవితానికి వేదాలు ప్రమాణం-
సనాతన ధర్మం, సంప్రదాయాలేకాదు,
మూఢవిశ్వాసాలను కూడా అంగీకరించాలి!

'సప్తపది' మీద ఇప్పటికే చాలా చర్చ జరిగింది; దాన్నింకా పొడిగించడం ఈ ఉద్దేశంకాదు కాని, 'సప్తపది'లో దర్శకుడు విశ్వనాథ్ ప్రతిపాదించిన కొన్ని మౌలిక విషయాలనుగూర్చి మాత్రం కొంత పరామర్శించడం అవసరం.

అవారవ్యవహారాలు మనుషుల క్రమమైన మార్గంలో ఉంచడానికేగాని, కలం చేదుతో మనుషుల్ని విడగొట్టడానికి కాదని 'శంకరాభరణం'లో శంకరశాస్త్రీచేత పల్కించారట ఆ మాటలు 'సప్తపది' చిత్రానికి ఉత్తేజం అని దర్శకుడంటాడు. ఇక్కడ ఆచార వ్యవహారాలంటే సంప్రదాయబద్ధమైన కట్టుబాట్లు అని ప్రత్యేకం చెప్పవనవసరంలేదు.

వైదిక ధర్మ సంప్రదాయం విశిష్ట మైందని ధర్మకుడు నిరూపిస్తాడు. వర్ణ వ్యవస్థ 'సామాజిక ప్రగతి'కి అవసరమని కూడా దర్శకుడు భావం. కులవ్యవస్థకూడా తరతరాలుగా వుండాలనే కలాంమత్య

ఇదీ సప్తపది!

సామరస్యం, సహనం పెంపొందించడం దర్శకుడు వాచ్యంగానే చెప్తాడు.

ఈచిత్రంలో ఒక హరిజన యువకుడికి బ్రాహ్మణ యువతికి పెళ్ళిజరగడం ఇది కులవ్యవస్థను చేస్తూ జరిగిన కాదు. కలాంమత్య 'సామరస్య జరిగిన వివాహం, వైదిక ధర్మ

—కొరవ 18 వ పేజీలో

చెలుకు రైతుల సమావేశము

చెరకురైతుల సమావేశము నెల్లూరు పర్మిసెంట్ ఫండ్ ఆఫీసులో (కలక్టర్ ఆఫీసు ఎదురుగా) తే 8.8.81 దిన మధ్యాహ్నం 2 గంటలకు జరుగును. కావున చెరకువేసిన రైతులు అన్ని తాలూకాలవారు గ్రామానికి ఇద్దరు తక్కువలేకుండా రావలసినదిగా కోరడమైనది.

ఇట్లు
ఆహ్వాన రైతు కమిటి

బోగోలు గ్రామపంచాయితి

టెండరు నోటీసు

ఆర్. ఓ. సి నెం. 40/81 తే 17-7-1981

నెల్లూరు జిల్లా కావలి తాలూకా బోగోలు గ్రామపంచాయితీ 1981-82 సంవత్సరమునకు యీ క్రింది షెడ్యూలు దాకలా ఆయిటములు సప్లయిచేయుటకు తే 4-8-1981 సాయంత్రము 4 గంటలకు గ్రామపంచాయితీలో సర్పంచ్ మరియు కార్యనిర్వాహణాధికారి (యిఓపార్టి) చేగాని వీరి అనుమతి పొందిన వారిచేగాని సీలువేసిన టెండర్లు తీసుకోబడును అదే రోజు సాయంత్రం 4 30 గంటలకు హాజరైన టెండరుదారుల సమక్షములో సీల్ టెండరు తెరువబడును ధరావత్తు చెల్లించి టెండరుతో జతపరచవలెను. అతిర విషయము కార్యాలయము వనిచేయు సమయములో తెలుసుకొనవచ్చును

వ నెం.	సప్లయి చేయవలసిన అయిటం యొక్క వివరము	చెల్లించవలసిన ధరావత్తు
1.	1981-82 సంవత్సరమునకు 40 వాట్స్ క్లియర్ బల్బులు (250 వి) మరియు 4 అడుగుల 40 వాట్స్ ట్యూబ్‌లైట్లు. 1/18 కావరు వైరు (ఫినోలెక్స్) ధరప్రకారంగా సప్లయిచేయుటకు	రూ 190.00
2	పంచాయితి కార్యాలయమునకు 48 అంగుళాల సీలింగు ఫ్యాను సప్లయి చేయుట	రూ. 35.00
3	1981-82 సంవత్సరమునకు పంచాయితి చెత్తబండికి రెండు ఎద్దులు మరియు యిద్దరు మనుషులతో పీడుంలోని చెత్తను, మట్టికుప్పలను ప్రతిరోజూ తోలుటకు నెలకి కాంట్రాక్టుగాను సప్లయిచేయుటకు	రూ 25.00

గమనిక- జి ఇ సి ఫిలిప్స్ మైసూరు, క్రాంప్టన్ మరియు హెవీ ఇండస్టీ కంపెనీల అథరైజ్డ్ డీలర్లు మాత్రమే ప్రతి అయిటమునకు రేట్లు వివరించవలెను

సి. రవీంద్రబాబు,
సర్పంచ్ మరియు కార్యనిర్వాహణాధికారి (యిఓపార్టి)
బోగోలు గ్రామపంచాయితి

నిమ్మచెట్లకు, పొగాకుకు
అనుకూలమైన మెట్టపొలము అమ్మబడును.
పొదలకూరు తాలూకా, తోడేరుగ్రామంలోవున్న సుమారు 60 ఎకరాల వెంటనే అమ్మబడును.
— వివరాలకు —
నాగులపాటి రామమోహనరెడ్డి,
చెన్నారెడ్డి సుబ్బారెడ్డి.
కలివెలపాళెం, ఇందుకూరుపేటతాలూకా.

YUSUFF DRESSES
యూసఫ్ డ్రెస్సెస్
19, జలగం వెంగళరావు బిల్డింగ్స్,
ట్రంక్‌రోడ్ – నెల్లూరు.
ఫోన్ : 1886.

మావద్ద అన్నిరకములైన రెడిమేడ్ దుస్తులు, గౌన్లు, మాక్సీలు మినీ ఫ్రాక్స్, ప్యాంట్‌లాన్, బాడా సూట్స్, లంగాలు, బనియన్లు, స్కూల్ యూనిఫారములు సరికొత్త రకములు, అధునాతన డిజైనులలో పసిది వయస్సులలోని వారికి అందుబాటులో లభించును.
హోల్‌సేల్ ధరలకుకూడా మావద్ద లభించును.
కిడ్స్ లుంగీలు, మైలేడీ బ్రాసియర్సు నాయుడు హాలు బ్రాసరీలు, ఫ్లక్స్ ఒ-ఫాయ్ బ్రాసరీలు మా ప్రత్యేకత-
దయచేసి ఒకసారి విచ్చేయ ప్రార్థన.



గూడూరు లయన్సు క్లబ్
ప్రెసిడెంటుగా ఎన్నికయిన
శ్రీ బండి రాధాకృష్ణారెడ్డి

టెండరు నోటీసు

[illegible] ఎన్నికయిన [illegible] 20 [illegible] 53 [illegible] 1981 [illegible] పంచాయితీ [illegible]

వేలూరు సుబ్బారెడ్డి
[illegible] గ్రామపంచాయితీ

నెల్లూరు జిల్లా జడ్జి కోర్టులో
O. P. 97/81
[illegible]
Vs.
[illegible]
[illegible] 29.7.81 [illegible]

—[illegible]
—[illegible] నారాయణ ప్రసాద్,
[illegible]

ప్రకటన

నెల్లూరుజిల్లా కావలి తాలూకా [illegible] కావలి [illegible] శ్రీనివాసులు, మురళీకృష్ణ అను ఇద్దరు [illegible] శ్రీ వి. [illegible]

పి. అనసూయ.
కావలి.

కంటిమాస్టరు

కావలెను

నెల్లూరులో ఈ త్వరలో ప్రారంభం కానున్న నాన్ వెజిటేరియన్ రెస్టారెంటులో పనిచేయుటకు అనుభవమున్న వంట మాస్టరు కావలెను పెద్దహోటళ్ళలో పని చేసియున్నవారికి ప్రాధాన్యత యివ్వబడును.

— వివరములకు —
Box-No. 312
జమీన్‌రైతు - నెల్లూరు

కృతజ్ఞత

శ్రీ ఆనం వివేకానందరెడ్డి తరఫు మాటపేట 26-వార్డు పోటీనుంచి విరమించుకున్నాను. ఇప్పటి వరకు సహాయ సహకారములు అందించిన మిత్రులకు కృతజ్ఞతలు తెలుపుకొంటున్నాను.

M. SHANKARPRASAD
(యం. శంకర్‌ప్రసాద్)

గమనిక

మావద్ద ఏలక్షనుకు కావలసిన [illegible] పౌరి, కాపురాయి పౌరి, జనతా సెం సిమెంటు పెయింటు పౌరి, [illegible] మొదలగునవి సరసమైన ధరలకు విక్రయించబడును.

పొమ్మెన సుబ్రహ్మణ్యం అండ్ సన్సు
సంతపేట - నెల్లూరు
ఫోను : 335

అనంతపురం డి. ము. కోర్టులో
E. P 406/80 O. S. 423/77
స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా -డి.హో.
వేలూరు ఆదినారాయణ మరియు ఒకరు
-జడ్జిమెంటు డెటారు

[illegible] 21.8.81 [illegible] 11 గం. [illegible]
— షెడ్యూలు —
అనంతపురం ఆర్. డి. మ రి యు [illegible] In this 3/5th Share [illegible] 6.01 [illegible] 2.027 [illegible]

—పి. కోటనన్నశాస్త్రి
డిక్రీ హోల్డరు పరం న్యాయవాది.

మునిసిపల్ ఛేర్మెన్

(4వ పేజీ కొరవ)

గాఫీ ఇన్‌చార్జి ఛేర్మన్‌గా సు. కు. వెంగ ల్రాజుశెట్టి మాత్రం వున్నారు.

మళ్ళీ 1945 మార్చి 17 నేదీన ఆర్. ఎస్. రెడ్డిగారు ఛేర్మనై 1947 జనవరి 13 దాకా వున్నారు. తర్వాత 1947 అక్టోబరు 15 నేదీన తిరిగి ఎ. సి. ఛే తి కి మునిసిపాలిటీ పెత్తనం వచ్చింది. అప్పట్నుంచి దాదాపు వదమూడేళ్ళ పాటు ఆయన ఏకచ్ఛత్రాధిపత్యంగా పాలించి, 1960 జనవరి 25 నేదీన విరమించుకున్నారు. ఆ మర్నాడే షేక్ మహబూబ్ ఖాన్ ఛేర్మనై 1962 డిసెంబరు 8 నేది దాకా వున్నారు. తర్వాత ఒకనెల ఎ. వి. విద్యారెడ్డి ఇన్‌చార్జిగా వున్నారు.

1963 జనవరి 30 నేదిన పేటూరు లక్ష్మణగుప్త ఛేర్మనై, 64 సెప్టెంబరు 30 నేదిదాకా వున్నారు. తర్వాత 1967 సెప్టెంబరు 30 నేది దాకా స్పెషలాఫీసరు పాలన. 1967 లో జరిగిన ఎన్నికలలో ఆనం వెంకటరెడ్డి ఛేర్మనై, అక్టోబరు 1 నేదిన బాధ్యతలుకొని, 1972 సెప్టెంబరు 30 దాకా వున్నారు. అప్పటినుంచి స్పెషలాఫీసరు పాలనలో వుంది.

ఇకపోతే వార్డుల విభజన, కౌన్సిలర్ల సంఖ్యనుగూర్చి రెండు మాటలు.

నెల్లూరు మునిసిపాలిటీ పేరుకు 1866 లోనే ఏర్పడినా, అది నిజమైన మునిసిపాలిటీ రూపాన్ని సంతరించుకున్నది 1885 లోనే. ఆ సంవత్సరం మొట్టమొదటిసారిగా మునిసిపాలిటీకి పన్నెండు మందికి తక్కువ కాకుండా కౌన్సిలర్లుండాలని; వారి పదవీకాలం మూడేళ్ళని పర్యుద్యోగం నిర్దేశించింది. తర్వాత 1920 లో మునిసిపాలిటీ చట్టంలో పెద్దమార్పు వచ్చింది. దాని ప్రకారం మునిసిపాలిటీలోని జనాభానుబట్టి కౌన్సిలర్ల నిర్ణయమవుతుంది. మొత్తంమీద ఆ సంఖ్య 16 కు తగ్గకుండా, 36 కు మించకుండావుండాలి; అందులో ప్రజలచే ఎన్నుకోబడినవారు ముక్కాలు వంతుకు తక్కువ కాకుండా వుండాలి.

తర్వాత 1930 లో మునిసిపాలిటీ చట్టాన్ని మరొకసారి సవరించి, మునిసిపల్ కౌన్సిలర్లనునామినేట్ చేసే పద్ధతికి స్వస్తిచెప్పి, అందర్నీ ప్రజలే ఎన్నుకొనే పద్ధతిని ప్రవేశపెట్టారు. అంతేగాకుండా, అప్పటిదాకా మహిళలు ఎన్నికల్లో పోటీ చెయ్యకూడదన్న నిషేధాన్ని తొలగించడం కూడా జరిగింది. పైగా స్త్రీలకు రిజర్వేషనుకూడా ప్రవేశపెట్టారు; ముస్లిములు, క్రైస్తవులు, షెడ్యూల్డుకులాలు, యూరోపియన్లు ఆంగ్లో యిండియన్లకుకూడా రిజర్వేషన్లు ఏర్పర్చారు.

1930 నాటి ఈ సవరణ ననుసరించి, నెల్లూరుటౌను 22 వార్డులుగా విభజింపారు; కౌన్సిల్ స్థానాలు 28 చేశారు. [illegible] రిజర్వుడుస్థానాలయ్యాయన్నమాట. అవి ముస్లిములకు మూడు, ఆదిఆంధ్రులకు ఒకటి, క్రైస్తవులకు ఒకటి స్త్రీలకు ఒకటి.

తర్వాత 1947.48 లో కౌన్సిలర్ల సంఖ్య 33 కు పెరిగింది; ఆ వ్వుడు మహిళలకు, షెడ్యూల్డు కులాలవారికి చెరి రెండేసి స్థానాలు; ముస్లిములకు నాలుగు స్థానాలు, క్రైస్తవులకు ఒక్కస్థానం రిజర్వ్ చేశారు.

1950 లో రాజ్యాంగం వచ్చి జనరల్ నియోజక ప్రవేశపెట్టడంతో, రిజర్వేషన్లు మాత్రం షెడ్యూల్డుకులాలకే వుండే పద్ధతిపోయి, 1952 లో జరిగిన మునిసిపల్ ఎన్నికల్లో పోటులందరూ ఒకటయ్యారు. అప్పట్లో వార్డులసంఖ్య 28 కి పెంచి కౌన్సిలర్ల సంఖ్య 32 కు తగ్గించారు. రిజర్వేషన్లు షెడ్యూల్డు కులాలకు రెండు, మహిళలకు రెండు; మిగతా రిజర్వేషన్లు రద్దయిపోయాయి.

తర్వాత నెల్లూరు మునిసిపాలిటీ చరిత్రలో చెప్పుకోదగిన పెద్దమార్పు-1961 మార్చిలో స్పెషల్‌గ్రేడ్ మునిసిపాలిటీగా గుర్తింపబడడం. తిరిగి 1965 లో కౌన్సిలర్ల సంఖ్యలో మార్పు వచ్చింది. నెల్లూరుటౌను 29 వార్డులుగా విభజింపారు; కౌన్సిల్ స్థానాలను 36 కు పెంచారు మహిళలకు రెండు షెడ్యూల్డు తెగలకు మూడు, షెడ్యూల్డు కులాలకు రెండుస్థానాలు ప్రత్యేకించారు. వీటితోపాటు ఇద్దరు ఎక్స్ అఫిషియో కౌన్సిలర్లు మగ్గుస అట్లర్ మెంబ వుండేవారు.

ఇదీ మన మునిసిపాలిటీ మారేళ్ళ చరిత్ర స్పెషలాఫీసర్లు, ఎక్స్‌అఫిషియో ప్రెసిడెంట్లనుకూడా లెక్కలోకితీసుకొంటే 1874 నుంచి ఈనాటివరకు మన మునిసిపాలిటీని 52 మంది ఛేర్మన్లు పాలించారు; రేపు జరిగే ఎన్నికల్లో 53 వ ఛేర్మన్ ఎన్నిక కాబోతారు.

—గోపాలకృష్ణ

సప్తపది

(16 వ పేజీ కొరవ)

పారంగతులైన పెద్దలు 'సత్సంప్రదాయానుసారం'గా ప్రోత్సహించిన వివాహం.

అంటే, ధర్మ ము ని అభిప్రాయం- అంతర్వర్ణ వివాహాలకు కులాల పునాదులు పెళ్ళగించ నవసరంలేదు. కులవ్యవస్థ చెక్కుచెదరకుండావుంటూనే, కులాంతర్య సహనం పెంపొందించాలి. సమాజంలో చతుర్వర్ణాలూ యథాస్థితిగా వుండాలి. ఐతే శూద్రులను బ్రాహ్మణులు చులకనగా చూడగూడదు. బ్రాహ్మణులను శూద్రులు ద్వేషభావంతో చూడగూడదు అందుకు ప్రమాణాలు మనవేదాలు, పురాణాలు, మనుధర్మశాస్త్రం, భగవద్గీత, ఆదిశంకరుని శంకరవిజయం. అవి అంగీకరిస్తున్నాయి గనుకనే, కులాంతర వివాహానికి అభ్యంతరం వుండకూడదు విశ్వనాథ దృష్టిలో. పైగా ఎవరెవరి కర్మఫలాన్నిబట్టి వర్ణాలేర్పడ్తాయని; వాటినెవరూ కాదనలేరని; అది తా 'దైవఘటన' అని; వాటిని యథాతథంగా స్వీకరించి అనుసరించడమే మానవధర్మం అని ధర్మనుడు బోధిస్తాడు.

బ్రాహ్మణయువతికి హరిజన యువకునితో వివాహం జరిపించడం ఒక ముందడుగే. కాని అది అభ్యుదయ భావంతోకాదు కులాతీత దృక్పథంతో కాదు, సామాజిక అవగాహనతో అసలే కాదు. [illegible] దృష్టితో నైనాకాదు హిందూధర్మశాస్త్రం ఒప్పుకొంటూంది గనుక, జరిపించవచ్చునని విశ్వనాథ అభిప్రాయం. పైగా హరిజనుణ్ణి హరిజనుడుగా తీసుకోలేదు. 'బ్రాహ్మణుడైన హరిజనుడు'గా తీసుకొంటారు. ఆచార వ్యవహారాలలో బ్రాహ్మణులతో సరిసమానంగావున్న హరిజనుడైతే నే, కులాంతర వివాహానికి అర్హుడని ధర్మనుడి భావం.

నర్తన్యవనస్తను, నవాతన సంప్రదాయ [illegible]

లను, వేదం ప్రామాణికాను పైకెత్తన్ను [illegible] పెట్టడంతో పాటు [illegible] అంగీకరించడం ద్వారా విశ్వనాథ్ [illegible] పెట్టుకు [illegible] గుడ్డివమ్మకాన్ని [illegible] హిందూసంప్రదాయం '[illegible]' యావదానికి ప్రదూత్సస్తారు.

తెలుగు సాహిత్యంలో విశ్వనాథ [illegible] వారాలు [illegible] విశ్వనాథ్ [illegible] ఆ భావాలనే ప్రతిఫలిస్తున్నాయి. ఇద్దరూ ఒకే వ్యవస్థను ప్రతిబింబిస్తున్నారు. అదే ప్రజలు [illegible]

పాశ్చాత్యంగా విశ్వనాథ్ [illegible] 'సప్తపది' [illegible] ఆయన చూపిన [illegible] చాలాగొప్పని [illegible] కావడం దురదృష్టం. చాలా ప్రమాదకరమైన సంప్రదాయం [illegible] మనకు [illegible] ఆయన వదిలిన ప్రయత్నం 'సప్తపది' ఎంత గొప్పచిత్రమో, అంత ప్రమాదకరమైన చిత్రం.

-గోపి

కమిటీలు

(5 వ పేజీ కొరవ)

కావలి సమితి స్టాండింగ్ కమిటీ ఎన్నికలు 18 నేది జరగవలసింది, కోరం కొరవై వాయిదా పడ్డాయి.

మొత్తం సభ్యులు 68 మందికాగా [illegible] కోజనిసభకు ఆ య్య పరెడ్డి వర్గానికి చెందిన వద్దెనిమిదిమంది మాత్రం హాజరు అయ్యారట. యానాదిరెడ్డి వర్గానికి చెందిన వారందరూ ఎన్నికలబహిష్కార్ చేశారం. సభ్యుల్లో సగంమంది హాజరుకావాలి. సమావేశానికి కోరంవుండడానికి. కాని ఇక్కడ సగంమంది కాదుగదా, మూడవవంతు కూడా హాజరుకాలేదు. ఇక ఎన్నిక జరిపే అవకాశం ఎక్కడుంది? అందుల్ల ఎన్నికలు వాయిదావేయక తప్పిందికాదు.

యానాదిరెడ్డి వర్గానికి ఆధిక్యత వున్నా గైరుహాజరు కావడమెందుకు? కోరం లేకుండా చెయ్యడమెందుకు? అన్న దర్శకం వుంది. కొందరంటారు మునిసిపల్ ఎన్నికలు వస్తున్నాయిగదా? వాటిపై తన బలాన్ని చూపడానికి యానాదిరెడ్డి ఈ పన్నాగం పన్నాడని; అయ్యపరెడ్డి బలం ఎంతమాత్రమో ముందుగా ఈ ఎన్నికల్లోనే బట్టబయలు చేస్తే, అది మునిసిపల్ ఎన్నికలలో ఫలితం చూపవచ్చునే ఎత్తుగడతో ఎన్నికలను బాయ్‌కాట్ చెయించారని అంటారు. ఐతే ఎవ్వరైనా యదార్ధ పరిస్థితి ఇంకొకసారి పరిశీలిస్తే మైనా ఎన్నికలు జరపడానికి వేయాల్సిన కదా అంటే, యానాదిరెడ్డి అంత అర్థరహితంగా వ్యవహరిస్తాడని మేము అనుకోము; మునిసిపల్ ఎన్నికలతర్వాత ఆ వేడి వుంటుందని అనుకోలేము.

శ్రీ. సా. వీరన్నాచారి
విశ్వబ్రాహ్మణ విద్యానిధి

16, 17 [illegible] నెల్లూరు-3 [illegible] విద్యార్థి [illegible] కోరు కాలేజీలో చదువుతున్న నెల్లూరు జిల్లాలోని పేద విశ్వబ్రాహ్మణ విద్యార్థులు తమ ఫోటోతో పాటు పేరెన్నికది నుంచి దరఖాస్తుఫారములు తెప్పించుకొని పూర్తి చేసి ది 31.8.81 లోపల పై అడ్రసుకు చేర్పగోరుచున్నాము.

పుత్తేటి సుబ్రహ్మణ్యాచారి
కార్యదర్శి

మంత్రివర్గంలో ఖాళీలు

(4వ పేజీ కొనసాగింపు)

శేఖరరెడ్డి మంత్రిగా వున్నారు గనుక, ఓబులరెడ్డికి పరిషత్ యిస్తానని హామీ యివ్వగా, అతను రోజా జై పట్టా తవన్ చుట్టూ ప్రదక్షిణం చేశారు. తిన్న కోపమం అంటే అంజయ్యకు వరదా అని ఓబులరెడ్డి చివరి నిమిషంలో గ్రహించి. అలిగి. ఆగ్రహావది ఓటి గ కు కూడా రాలేదు. కాని పరిషత్తులో తన మనుషు లను ఎంపిక చేస్తున్నారనే అంజయ్యవిధానం రాలామందికి అలక్ష్యంగా తెలిసివచ్చింది. లేకుంటే ఎదురుతిరిగి నెగ్గిన అన్నరు లారపై. విజయనగరం పరిషత్తు గెలిచి వందుకు శ్రమ శీ కీ ఆ శివుకోమవంది చూద్దాం! అలాగే కె. ఇ. కృష్ణమూర్తిని తమపై రుద్దాలనుకొని ఎన్నికలలో పాల్గొనని విజయభాస్కరరెడ్డి, మద్దూరి మల్లారెడ్డిని కర్నూలులో ఎం చే స్తా రీ అంజయ్య.

శేషావతారం చనిపోయిన సందర్భంగా సంతాపం పాటించవలసివచ్చేలోయి, గుంటూరులో పరిషత్తు ఎన్నిక పెండులు చేయడమేగాక, రీ హా వ శీ బాలావందాకార్చిన తిత్సవాలకు అధ్యక్ష్యం వహించిన చేత్రోలు హ ను మ య్య ను అంజయ్య ఎంపిక చేయగలడు?

○ ○ ○

ఇవన్నీ ఎలావున్నా పరవాలేదు. కాని పాజిత్తు రాజధానిలోనే అం జ య్య కు కష్టాలు వచ్చాయి. ఏటా అనవాయితీగా మతకలహాలు పాత హైదరాబాద్ లో జరుగుతున్నవి. చెన్నారెడ్డి అధికారంలోకి రాగానే రమీజాబీ గొడవతో వాతావరణం అయింది. అంజయ్యకు 9 మాసాలపాలన అవంతరం యిటువంటి బెదర ఎదురైంది. ఇలాంటివాటికి అంజయ్య తట్టుకోలేరు. పైగా తన పదవి కొనసాగాలని తంటాలు పడుతుండగా, కొట్లాటలు జరగడం అవకుపనం అని ఆయన సన్నిహితులు భావిస్తున్నారు. ఢిల్లీ పెళ్ళి పరో వర్యాయం అంతా మనవాళ్ళే గెలిచారని అమ్మకు చెప్పే దించబోతుండగా యీ కొట్లాట ఒకటి అడ్డొచ్చింది. పదవులు పోయేది వీటివలనే అని ఆయనభయం, అనుమానం. అందుకే చిర్రుబుర్రులాడారు. అం ద రు ముఖ్యమంత్రులవలె అంజయ్యకూడా ఏం జరిగినా తనను దించడానికే కుట్ర అంటున్నారు. కర్ఫ్యూ విధించుండే మొజాత్రప్ప మరేటి కవ పడవివారికి ఎన్ని కలవరింతలో చూడండి!

○ ○ ○

అంజయ్య ఎ న్ని క ల హడావుడిలో వు న్న వా రి కి జాబ్బుముడిపేశు డ లో నిమగ్నమైవుండగా, యీలోపు వివిధ నక్సలైట్ ముఠాలు విశ్వవిద్యాలయ విద్యార్థులలో పనిచేస్తున్నవి. అనేకవిధాల అందోళనలు చేపట్టడానికి వారు పూనుకున్నారు. రాజధానిలో గో డ లన్నీ చెరరాతలు. చాపంక్రింద నీరులా తయారౌతున్నది. హరిజనులంతా అగ్నికణాలై వచ్చారనే విప్లవం విజయవంత మౌతుందని వివాదాలు జరిగాయి. యూనివర్శిటీలలో, కాలేజీలలో వారు చొచ్చుకుపోయారు. పోలీసుశాఖను మార్చివేస్తున్న అంజయ్యకు యీ విషయంలోని ఘోతు పాటుని అంతుపట్టాయోలేదో తెలియదు.

○ ○ ○

రా ష్ట్ర ప తి సంజీవరెడ్డి యీసారి హైదరాబాద్ లో ఏ ఉపన్యాసాలు యివ్వలేదు ఎవరినీ కూడ లేదు. తన బంధువులు సన్నిహితులకు మాత్రం దర్శనమిచ్చారు. లోగడ వచ్చినప్పుడు విలేఖరులను పిలిచి తనకష్టాలు చె ప్పు కు న్నా రు గ దా. ఈలోగా లం డ న్ వెళ్ళమని ప్రధాని గోరిందన్నారు. ఇన్నడు ఆ రాష్ట్ర లేదంటున్నారు. ఇ ర ం గా సహించరానిదిగా వుందని సంజీవరెడ్డి సన్నిహితులు చెబుతున్నారు. రాష్ట్రపతి పదవీకాలం ముగి యక పూర్వమే ఆయన రాజీనామాచేసి, క్రియాశీలకరాజకీయాలలోకి ప్రవేశిస్తే ఆశ్చర్యం లేదంటున్నారు.

○ ○ ○

రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్ష పదవికోసం సంవత్సరంగా ఎదురుచూస్తున్న ఏకైక మాజీమంత్రి కె బి నరసప్ప యిప్పుడు తనకు అద్దు లేదనుకుంటున్నారు. సంత్రిగా ప్రతికినవారు త్వరగా అలవాట్లు మార్చుకోలేరు గనుక ఆయన పెద్దఇల్లు వదలలేక కాచుక కూర్చున్నారు. అ ధ్య క్ష ప ద వి ఆరవ నెల అని యిప్పటికే రుజువు అయింది. అయినా ఎన్నికల సమయంలో ఆ పదవికి కొంత ప్రాబల్యం, ఠీవీ వుంటుందిగదా. నరసప్ప ఈ సంవత్సరం లోగా కాంగ్రెస్ అధ్యక్షుడుగా అ జీ త్ కు వారసుడౌతాడా? బొను అని రాజధానివర్గాలంటున్నవి. నరసప్పలు నాసవెట్టి ఆశ తీవుల్ని కుళ్ళ వచ్చేం చేస్తున్న కాంగ్రెస్ రాజకీయంలో కొరా కె విలువలేదుగదా.

★

బడ్జెట్ చిత్రాలు

(16వ పేజీ కొనసాగింపు)

తెలియజేసుకుంటున్నాను వారు త మ రెండవచిత్రం దర్శకత్వాన్నికూడా నాకు అప్పగించారు ఈ యూనిట్ అంతా అతిత్రా ఐకి పనిచేస్తుంది. ఈవేడుకలకు ముఖ్య అతిధిగా పింజల సుబ్బారావుగారిని ఆహ్వానించడంలో నా స్వార్థం కొంతవుంది నేను 16 సంవత్సరాలక్రితం మద్రాసులోదిగగానే తొలిసారిగా వారిగుమ్మ మేఎక్కాను అతర్వాత ఎన్నెన్నో కంపెనీల్లోపనిచేశాను తొలిసారిఎక్కినగుమ్మాన్ని మరువకూడదుగదా! అందుకే వారిని ఆహ్వానించాం" అన్నారు. ఇంకా పి. డి. ప్రసాద్, హర్యాతుల్.లక్ష్మికళ దేవీరోహిణి తుళ్ళరావు తదితరులు ప్రసంగించారు.

ముత్తురామన్ కుమారుడు మురళి పరిచయం

తమిళ చిత్రరంగంలో ఆర్. ముత్తురామన్ సుప్రసిద్ధనటుడు గత ఇరవై సంవత్సరాలుగా ఆయన సినిమారంగంలో పటుతుగా వెలుగొందుతూనేవున్నారు. ఆయన కుమారుడు బి. ఎ. చదువుకుంటూ తొలిసారిగా తమిళచిత్రం "ఆరైగళ్ ఐదు" పరిస్థైలోను తెలుగు "సీతాకోక చిలక" లోను కథానాయకుడుగా నటించాడు. తమిళ చిత్రం జులై 17 తేదిన విడుదలసందర్భంగా 16 తే- సా యం కా లం న్యూవుడ్‌ల్యాండ్స్ హోటల్లో తె లు గు తమిళ, ఇంగ్లీషు పత్రికా ప్రతినిధులను సమావేశపరచి తన కుమారుడు మురళిని పాత్రికేయులకు పరిచయంచేశాడు. ఆ చిన్నసభకు ఎ. వి. ఎం. శరవణన్ అధ్యక్షతవహించారు

ఎ. వి. ఎం. శరవణన్ తండ్రి ఎ. వి. మెయ్యప్పన్ చెట్టియార్ ముత్తురామన్‌ను తొలిసారిగా తమిళ చిత్రరంగానికి పరిచయం చేశారు. ఆ సెంటిమెంట్‌తో తన కుమారుడ్ని ఆయన కుమారుడు పరిచయం చేస్తే బాగుంటుందని ముత్తురామన్ భావించి వట్టుగా చెప్పాడు.

తొలుత పెరిస్వామ్ ఆనందన్ పాత్రికేయులకు స్వాగతంచెప్తూ ముత్తురామన్ గుణగణాలను పాత్రికేయులలో ఆయన కున్న సత్సంబంధాలను తెలియజేశారు. ఆ సాంప్రదాయం పరికరమే ఈనాడు తన కుమారునికూడా ముందుగా పాత్రికేయులకు పరిచయంచేస్తున్నారని అన్నారు

ము త్తు రా మ న్ మాట్లాడుతూ " ఈ ప్రపంచంలో మరి రెండు చిన్న ప్రపంచాలున్నాయి అని సినిమాప్రపంచం.పత్రికా ప్రపంచం! ఎన్నోపరిశ్రమలున్నా దేనికి, ఒక 'ప్రపంచం' అనం. కాని సినిమా ప్రపంచం, పత్రికాప్రపంచంఅంటుంటాం. ఈ రెండింటికీ ఒక ప్రత్యేకత ఉన్నది కాబట్టే ఈ పేరు వచ్చిందేమో నని పిస్తుంది. ఈ రెండింటికీ అవినాభావ సంబంధంకూడావుంది. నేను మా అబ్బాయిని సినిమాల్లో చేర్పించాలని అనుకోలేదు. వాడు డిగ్రీ తీసుకున్న తర్వాత, వాని భవిష్యత్తును వాడే నిర్ణయించుకుంటాడనే అనుకున్నాను! కాని నేను యింట్లోలేని సమయంలో మా ప్రక్కింటి స్నేహితుడు డైరెక్టర్ భారతీరాజాకు మావాడిని పరిచయం చేయటం, ఆయన సెలక్ట్ చేయటం జరిగింది. నేను యింటికి వచ్చిన తర్వాత విషయం తెలిసింది. వాడు తీసుకున్న నిర్ణయాన్ని నేను కాదనటం దేనికి? పైగా భారతీరాజా ఇళయరాజాలాంటి ప్రఖ్యాత కళాకారులచే పరిచయం కాండటం మంచి దనికూడా అనిపించింది. అయితే వారిని ఒక్క విషయంమాత్రం అడిగాను. వాని చదువుకు అంతరాయం లేకుండా చూడమని, అలాగే ఆ చిత్రం పూర్తయింది వారు బి. ఎ. రెండవ సంవత్సరం పరీక్షకూడా రాశాడు. ఇంకొక సంవత్సరంతో చదువు పూర్తి అవుతుంది. అప్పటికి సినిమానాయకుడుగా కొనసాగటమా! వేరేవృత్తి చేపట్టడమా అనేవిషయాన్ని వాడేనిర్ణయించుకుంటాడు' అన్నారు.

శ ర వ ణ న్ పెద్దఉపన్యాసం యివ్వకుండా మురళిని పరిచయంచేసి ఆశీర్వదించారు

అనంతరం తె_గు, తమిళ పాత్రికేయులు ముత్తురామన్ మంచితనాన్ని గురించి మాట్లాడుతూ మురళికి మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. ★

ప్రకటన

నెల్లూరు ఆచారివీధి 6 వార్డు నెం. 18 లో ఇంటి నెం. 193 (క్రొత్త నెం. 339) గల ఇంటి హక్కుదారు, యజమాని, మా క్లయింటు అయిన శ్రీ మల్లవరపు సుబ్రహ్మణ్యంగారు సదరు నెం. ఇంటిని అమ్ముటకు, (18/339 నెల్లూరు వాస్తవ్యులు శ్రీ యం. చంద్రమోహన్‌గారితో ఎటువంటి ఒ ప్పం ద ము చేసికొనలేదు. 3.7.81 తేది జమీన్‌రైతు ప్రతిలో సదరు శ్రీ చంద్రమోహన్ వేయించిన యందు మూలకమైన ప్రకటనయందలి అంశములు వాస్తవదూరములను దురుద్దేశముతో చేయబడినవి అయివున్నవి. ఈ విషయములో శ్రీ మల్లికార్జునశర్మ, అడ్వకేటు, నెల్లూరు ద్వారా మా క్లయింటుకు ఇచ్చిన 16.6.81 దావా నోటీసు నందలి అంశములు నిజం కావని తెలుపుతూ 28.6.81 తేదీన మా ద్వారా యిప్పించిన జవాబు అందినప్పటికి సదరు విషయములను కప్పిపుచ్చి శ్రీ చంద్రమోహన్ తమంతటతాను చేసిన ప్రకటన దురుద్దేశపూర్వకమని, సదరు ఆస్తి విషయములో మా క్లయింటుకు సర్వాధికారములు న్యాయసమ్మతముగా కలవని ఇందుమూలముగా అందరికి తెలియజేయుట మైనది.

హైదరాబాదు - దిగవల్లి వెంకటరత్నం
15.7.81   అడ్వకేటు.

నెల్లూరు అడిషనల్ డి. ము. కోర్టులో
ఐ ఎ 271/81 ఓ ఎస్ 1788/80
స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా, నెల్లూరు
-వాది

Vs

1) బొల్లోజు వెంకురామయ్య వగైరా.
-ప్రతివాదులు

ఆర్_1 నోటీసు

ఆర్_1) గగ్గిశ్వరాజా (ప్రెసిడెంట్ సర్వీసర్) S/o, రామస్వామి ప్లాటునెంబరు బి.316, వెంగళరావునగర్, పొదలకూరు రోడ్డు, నెల్లూరు.

పై కోర్టులో పైనెంబరుగల వాది మిమ్ము లను దావాలో 4.వ ప్రతివాదిగా చేర్చుమని కోరుతూ పిటిషను దాఖలుచేసి యున్నారు. సదరు పిటిషను మీకు నోటీసు నిమిత్తమై తే 17-8-1981 దిన వాయిదా వేయబడి వున్నది. కావున తెలుపడమైనది.

—యం. గోపాలాచారి
వాది అడ్వకేటు

నెల్లూరు అడిషనల్ డి. ము. కోర్టులో
ఓ. ఎస్. నెం. 1664/80
స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా,
నెల్లూరు టౌన్.   -వాది

Vs

1 పిదూరు కోటారెడ్డి, వగైరా.
-ప్రతివాదులు

1 వ ప్రతివాదికి నోటీసు

1) పిదూరు కోటారెడ్డి, S/o ఆదిశేషారెడ్డి, నరసాపురం గ్రామం.

ఇందుమూలముగ మీకుతెలియచేయడమేమనగా పై నె బరు వాదికి రావలసిన బాకీ మొత్తము రూ 3,853-78 పైసలు రాబట్టుకొనే నిమిత్తమై మీ మీద దావా చేసియున్నారు. సదరు దా వా నో టీ సు నిమిత్తమై 12.8.81 తేదికి వా యి దా వేయబడివున్నది. సదరు 12.8.81 తేదిన మీరు పై కోర్టులో ఉదయం 10 గంటలకు హాజరై ఆక్షేపణలు వున్నయెడల స్వయముగగాని, వకీలుద్వారాగాని తెలుపుకొన వచ్చును. లేనియెడల సదరు కేసు మీ పరోక్షముగ తీర్మానించబడును.

—యం. గోపాలాచారి
వాది అడ్వకేటు

నెల్లూరు అడిషనల్ డి॥ ము॥ కోర్టులో
O. S. No 62/81
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
నెల్లూరు టౌన్   -వాది

Vs.

1) Kola Krishnaiah-వగైరా
-ప్రతివాదులు

1వ ప్రతివాదికి నోటీసు

1) కోలా కృష్ణయ్య S/o. ఓబయ్య
ఆమంచర్ల కాలని ఆమంచర్ల గ్రామం
నెల్లూరు తాలూకా, జిల్లా.
-ప్రతివాదులు

ఇందుమూలముగా మీకు తె లి య జేయుడమేమనగా పై నె బరు వాదికిరావలసిన బాకీ మొత్తము రూ. 5 501.80 పైసలు రాబట్టుకొనే నిమిత్తమై మీ మీద దావా చేసియున్నారు. సదరు దావానోటీసు నిమిత్తమై 4.8.81 తేదికి వాయిదా వేయబడి వున్నది. సదరు 4.8.81 తేదీన మీరు పై కోర్టులో ఉదయం 10 గంటలకు హాజరై ఆక్షేపణలు ఉన్నయెడల స్వయముగగాని, వకీలు ద్వారా గా ని తెలుపుకొనవచ్చును. లేనియెడల సదరు కేసు మీ పరోక్షముగ తీర్మానించబడును

-యం. గోపాలాచారి
వాది అడ్వకేటు

WANTED

A Graduate with teaching qualification to work as Manager-cum-tu'tor. Preference will be given to a Post Graduate Apply immediatly to J. Prasad M. A., Principal P. T. College, Big Bazaar, Nellore   Phone: 2567

In the Court of the
Prl. Dist Munsif Adoni
E. P 133/80 in O: S. 318/76

Bellari Sunar Allabaksh (Died) by L: Rs B S. Fathimabi and others
-Decree Holders

Shaik Bee and others, Adoni
-Judgement Debtors

Sale of the schedule property of the Judgement debtor will be sold in court auction by this Hon'ble Court on 10-8-81 at 11-00 a. m. under the conditions of the proclamation of sale. Those who wants to participate in bid may come and participate.

SCHEDULE

Land situated in Mandigiri within the Adoni Municipal limits in the registration district of Kurnool and the Sub registration Dist. of Adoni as per details below. Kind Circar punji S. No. 25F Extent A. C,8-18 Taram 9-3-0 Hectors. 3.309

D. Hr. Value	2400-00
Amin Value	6000-00

Property Subject to martgage

G. Narasimhulu
Advocate

గూడూరు సబ్ జడ్జి కోర్టులో
O, S. 41/78 E, P. 25/80
గిద్దలూరు బలరామిరెడ్డి   .వాది.
1) కనుమూరు బాలకృష్ణారెడ్డి
2) కనుమూరు జయమ్మ -ప్రతివాదులు

యీ నెంబరున ఈ క్రింది షెడ్యూలు దాఖలా స్థిరాస్తి 3.8.81 తేది యీ డిక్రీ బాకీ రాబట్టుకొనుటకై పై కోర్టులో వేలం వేయబడును పాడదలంచినవారు పాడుకొనవచ్చును.

- షెడ్యూలు -

1. గూడూరు తాలూకా, గూడూరు సబ్ రి జి. లో చేరిన గూడూరు గ్రామములో ప్రతివాదులకు హక్కు అమలిన గల మునిసిపల్ వార్డు నెం. 13 గల కాశీస్థళం సుమారు 40 అంకణములు హద్దులు:- తూ॥ గంగమ్మగుడి వీధి ద॥ పి కన్నయ్య ప్రతివాదులు పి కన్నయ్యకు విక్రయించబడియుండు యిల్లు కాశీస్థళం ప॥ పేట కాలేషా ప్రతివాదులు విక్రయించిన కాశీస్థళం ఉ॥ వై. జె. ప్రభాకరరెడ్డి కాశీస్థళం.

వాది విలువ రూ 10000/-
అమీనా విలువ రూ 10000/-


2 గూడూరు గ్రామంలో ప్రతివాదులకు హక్కు అమలినముగల కోట మెట్ట పట్టా నెం. 536 సర్వే నెం 963 లో యె 7.20 సెంట్లు పూర్తియున్నూ, డిటో పట్టా సర్వే నెం. 965, యె 2.60 సెం. కల్ల యె. 9.89 సెంట్లు మెట్ట భూమి. యిందులో యుండు నిమ్మచెట్లతో సహా.

వాది విలువ రూ. 13500.00
అమీనా విలువ రూ 60000.00

- వి వి సుబ్బారెడ్డి,
వాది తరఫున అడ్వకేటు.



సమర్థుడు
సజ్జన మిత్రుడు
సద్గుణ సంపన్నుడు
నిస్వార్థ సేవాజీవి



వేణుంబాక సుధాకరరెడ్డి

నెల్లూరు మునిసిపాలిటీ **16** వార్డుకు పోటీ చేస్తున్నాడు.

త్రాసు గుర్తుపై మీ ఓటు ముద్ర వేసి ఆ యువకుని గెలిపించండి!

సుధాకరరెడ్డికి వేసే ప్రతి ఓటు-
స్వార్థ రాజకీయాలపై చేసే తిరుగుబాటు!

యువకులను ఎన్నుకొందాం-ప్రగతిపథంలో పురోగమిద్దాం!



యువకులలో
పేరెన్నికగన్న
ప్రతిభావంతుడు



ఆనం వివేకానందరెడ్డి

నెల్లూరు మునిసిపాలిటీ **10** వార్డుకు పోటీచేస్తున్నాడు



త్రాసు గుర్తుపై

మన ఓటు ముద్రవేసి ఆ యువకుని
గెల్పించుకుందాం.

వివేకానంద రెడ్డి
విజయం-
యువనాయకత్వానికి
జయపతాక!

Edited, Printed & Published by N. Sree Ramamurthy at The Zamin Ryot Press, Thipparajuvari Street, Nellore-1 (A. P.)